




నేటి దినపత్రిక

# సూర్య


www.suryaa.com

శుక్రవారం 29-8-2025 పేజీలు : 24


## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


### నేడు విశాఖకు
# ముఖ్యమంత్రి రాక



**విశాఖపట్నం, ఆగస్టు 28, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక రోజు పర్యటన నిమిత్తం శుక్రవారం విశాఖకు వస్తున్నారు. శుక్రవారం ఉదయం 11.15 గంటలకు కోస్టల్ బ్యాటరీకి ముఖ్యమంత్రి చేరుకుంటారు. అక్కడినుంచి నోవాటెల్, రాడిషన్ బ్లూ రిసార్ట్ లలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. నోవాటెల్ హెూటళ్లో జరిగే ఫుడ్ మానుఫ్యాక్చరింగ్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి భాగస్వామ్యం అవుతారు. అలాగే రాడిషన్ బ్లూ రిసార్ట్ వద్ద జరిగే గ్రిఫిన్ ఫౌండర్ నెట్ వర్కింగ్ కార్యక్రమానికి చంద్రబాబు హాజరవుతున్నారు. . దీనికి సంబంధించి పక్క ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.




### వినాయకుడు పేరుతో
# దోపిడీ

- ఎక్కడికక్కడ అక్రమంగా చవితి పందిళ్ళ ఏర్పాటు
- నిబంధనలకు తూట్లు పొడుస్తున్న నిర్వాహకులు
- దోపిడీకి గురవుతున్న భక్తులు
- పోలీసుల ఆదేశాలు బేఖాతర్
- విచ్చలవిడిగా డీజేలు
- టీడీపీ రాష్ట్రాధ్యక్షుడు పల్లా ఆగ్రహం

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**



వినాయక పందిళ్లు దోపిడీకి అడ్డాగా మారుతున్నాయి. నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. ఏ అధికారిని కూడా ఖాతరు చేయకుండా తమ పనులు చక్కబెట్టుకుంటున్నారు.

(తరువాయి 2వ పేజీలో)



### ఎమ్మెల్యేల తీరుపై పవన్
# అసంతృప్తి

- పిఠాపురం, పి గన్నవరం ఎమ్మెల్యేలకు క్లీన్ చిట్?
- ఎమ్మెల్యేలు.. అధినేత.. గీత దాటలేదన్న ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్
- స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకున్నదే జనసేన
- సమావేశంలో ఐదు తీర్మానాలకు ఆమోదం


విశాఖపట్నం, ఆగస్టు 28, రీజనల్ బ్యూరో: జనసేన ఎమ్మెల్యేలు తీరుపై ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అసంతృప్తితో ఉన్నారా? ఎమ్మెల్యేలతో సహా మరి కొంత మంది ముఖ్యులకు పవన్ కళ్యాణ్ తలంటారా? గురువారం విశాఖలో జనసేన పార్టీ నిర్వహించిన తొలి రోజు సమావేశంలో చక్కర్లు కొట్టిన అంశాలు ఇవే!జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశాఖలో మూడు రోజుల పాటు విశాఖలో నిర్వహించనున్న పార్టీ సమావేశాలను గురువారం ప్రారంభించారు. తొలిరోజు పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, ముఖ్య

(తరువాయి 2వ పేజీలో)

# బార్లకు నో ఇంట్రెస్ట్

- వైన్‌షాపులకు పర్మిట్ రూమ్‌లు, బెల్టుషాపులతో తగ్గిన బార్ల ఆదాయం
- దీంతో బార్లపై ఆసక్తి చూపని వ్యాపారులు
- 26నాటికి వచ్చిన దరఖాస్తులు 173
- దీంతో 29వ తేదీ వరకు గడువు పొడిగింపు
- 30న ఉదయం లాటరీ నిర్వహణ

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**



నిన్న మొన్నటి వరకు మద్యం వ్యాపారానికి పోటీ పడే వ్యాపారులు.. ఇపుడు దూరం పారిపోతున్నారు. కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన బార్ పాలసీ వైపు కన్నెత్తి చూడడానికి భయపడిపోతున్నారు. లైసెన్స్ ఫీజులు పెంచి.. కమీషన్లు తగ్గించి.. విచిత్ర పన్నులు విధించి.. వ్యాపారులను పీల్చి పిప్పి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో జిల్లాలో బార్ల ఏర్పాటుకు వ్యాపారులు ముందుకు రావడం లేదు. ఫలితంగా కొత్త బార్ల ఏర్పాటుకు

(తరువాయి 2వ పేజీలో)

# మధురవాడలో దారుణం





సోషల్ మాస్టర్ మోహన్

శ్రీతనుష్ పాఠశాలలో అమానుషం,

7వ పేజీలో



# ఎమ్మెల్యేల తీరుపై పవన్ అసంతృప్తి?

మొదటిపేజీ తరువాయి

కార్యకర్తలతో సమావేశమయ్యారు. గురువారం మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు పవన్ కళ్యాణ్ ఈ సమావేశాల్లో పాల్గొన్నారు. అలాగే ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంతో పాటు పార్టీ ముఖ్య నాయకులతో ఆయన సమావేశం వివిధ అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో తొలుత ఎమ్మెల్యేలతో పవన్ కళ్యాణ్ భేటీ అయ్యారు. ఒక్కో ఎమ్మెల్యేను తన వద్దకు పిలిపించుకొని, ఆయా ఎమ్మెల్యేల పనితీరుపై తెప్పించుకున్న రిపోర్టులను ఆయా ఎమ్మెల్యేల ముందు ఉంచారు. జనసేనలో ఉన్న 21 మంది ఎమ్మెల్యేలలో ఇద్దరు ఎమ్మెల్యేలకు క్లీన్ చీట్ లభించింది అన్న వార్తలు సమావేశం అవుతుండగానే బయటకు పొక్కాయి. క్లీన్ చిట్ వచ్చిన వారిలో పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్, పి గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఉన్నట్లు తెలుస్తోంది. మిగిలిన ఎమ్మెల్యేలలో చాలామంది ఆయన ఆశయాలకు తగ్గట్టుగా పనిచేయడం లేదని, ఆయన గీసిన గీత దాటారని తెలుస్తోంది. పవన్ కళ్యాణ్ తో భేటీ అనంతరం బయటికి వచ్చిన ఎమ్మెల్యేలు దీనవదనాలతో కనిపించడం ఈ ప్రచారానికి బలం చేకూర్చింది.సమావేశ అనంతరం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మీడియాకు బ్రీఫింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేలంతా పవన్ కళ్యాణ్ గీసిన గీత దాటలేదని స్పష్టం చేశారు. ఆయన ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగానే ఎమ్మెల్యేలంతా పనిచేస్తున్నారని చెప్పుకొచ్చారు. పార్టీ ఆవిర్భావం నుంచి పవన్ కళ్యాణ్ తాను నమ్మిన సిద్ధాంతాలను కొనసాగిస్తున్నారని ఆయన వివరించారు. 2024లో పార్టీ గెలుపు తమకు ఎంతగానో బలాన్ని ఇచ్చిందని పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు అని విజయకుమార్ చెప్పారు. కూటమిలో విభేదాలు లేవని, 15 ఏళ్ల పాటు ఓటమి యధావిధిగా కొనసాగేలా అడుగులు ముందుకు వేస్తున్నామని పవన్ కళ్యాణ్ ఈ సమావేశంలో వివరించినట్లు ఎమ్మెల్యే విజయ్ కుమార్ చెప్పారు. రాష్ట్ర బాగోగులు, దేశ భవిష్యత్తు కోసం జనసేన పార్టీ పనిచేస్తుందన్నది పవన్ కళ్యాణ్ నినాదమని అన్నారు.గత ప్రభుత్వం తమ నాయకుడిని అనేక ఇబ్బందులకు గురిచేసిందని, కనీసం జనవాణి కార్యక్రమాన్ని కూడా నిర్వహించుకునేందుకు అనుమతి ఇవ్వలేదని పవన్ కళ్యాణ్ ఈ సమావేశంలో గుర్తు చేశారని ఆయన చెప్పారు. యువతే తమ బలమని పవన్ కళ్యాణ్ ఈ సమావేశంలో చెప్పినట్లు విజయకుమార్ తెలిపారు.పలు తీర్మానాలకు ఆమోదంఈ సమావేశంలో ఐదు తీర్మానాలను ఆమోదించారు. పార్టీ లెజిస్లేటివ్ సమావేశంలో ఎమ్మెల్యే లోకం మాధవి సోషల్ మీడియాలో మహిళలను కించపరిచే విధంగా ప్రసారం చేస్తున్నారని దీనిని ఖండించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. దీనిని సమావేశం ఆమోదించింది.అదే విధంగా మంత్రి నాదెండ్ల మనోహర్ యువతకు ఉపాధి కల్పించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతూ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని కూడా ఈ సందర్భంగా ఆమోదించారు.అలాగే మహిళల భద్రతకు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు నిరంతరం ప్రజలతో మమేకం కావాలని తీర్మానించారు.అదేవిధంగా ఎగ్జిక్యూటివ్ కమిటీలో రెండు తీర్మానాలను ప్రవేశపెట్టారు. జనసేన పార్టీ జీరో నుంచి ఒకటికి ఎదిగిందని, 100% స్ట్రైక్ రేట్ తో అద్భుత ఫలితాలను సాధించిందని ఇందుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ తీర్మానం ఆమోదించింది.అలాగే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలువరించడానికి పవన్ కళ్యాణ్ తీసుకున్న చర్యలే కారణం అని చెప్పారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఉండడానికి తమ పార్టీ చిత్తశుద్ధితో పనిచేస్తుందన్న తీర్మానాన్ని ఆమోదించారు.సుగాలి ప్రీతి విషయంలో పవన్ కళ్యాణ్ ఎంతో శ్రమించి ఆమె న్యాయం జరిగేలా చేశారని వైసీపీ ప్రభుత్వం ఆ కేసును ఏమాత్రం ముందుకు తీసుకు వెళ్లలేదని విజయ్ కుమార్ ఈ సందర్భంగా తెలియజేశారు. రాబోయే రోజుల్లో తమ పార్టీ కూటమి ధర్మాన్ని పాటిస్తూ, మూడు పార్టీలను ఏకతాటిపై నడిపించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు.ఇది ఇలా ఉండగా పవన్ కళ్యాణ్ పార్టీ క్యాడర్ తో మాట్లాడుతున్నప్పుడు ఒక కార్యకర్త లేచి పవన్ కళ్యాణ్ నియోజకవర్గాలలో పర్యటించినప్పుడు ఒకరోజు ఒక కార్యకర్త ఇంట్లో నిద్ర చేయాలని కోరాడు. దీనిపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ ఇందుకు తగిన సాధ్యసాధ్యాలని పరిశీలిస్తామని చెప్పారు.

# వినాయకుడు పేరుతో దోపిడీ

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే విశాఖ నగరంలో పలుచోట్ల లక్షలాదిగా వినాయక పందిల్లు వెలిసాయి.వీటిలో కొన్ని అనుమతులతో ఏర్పాటు చేయగా మరికొన్ని పందిళ్ళు ఎటువంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేయడం జరిగింది.ఇందులో ఎక్కువగా రోడ్ల పైన ఏర్పాటుచేసిన వినాయక చవితి పందిళ్లు ఎక్కువగా ఉన్నాయి.అటు ప్రసాదానికి కానీ లేదా వినాయకుని చూడటానికి ఎంట్రీ ఫీజు కానీ ఉండకూడదని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేసినప్పటికీ కూడా నిర్వాహకులు వాటిని పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.నగరంలో పెద్దగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్ద ఈ తరహా దోపిడీ జరుగుతుంది.ఇటీవల బీచ్ లో అయోధ్య రామ మందిర్ నమూనా ఆలయం పేరుతో నిర్వహకులు భారీ అక్రమాలకు పాల్పడిన విషయం తెలిసింది.

చివరకు పోలీసుల రంగ ప్రవేశంతో నమూనా ఆలయాన్ని మూసివేయడం జరిగింది.ఇప్పుడు వినాయక చవితి వచ్చింది మళ్ళీ దేవుడి పేరుతో నిర్వహకులు దోపిడీకి తెర లేపారు.భక్తుల నుంచి అందిన కాడ దోచుకుంటున్నారు.నగరంలో నిర్వహించే వినాయక చవితి మండపాలకు అధికారుల నుంచి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని అధికారులు తెలియజేసినప్పటికీ కూడా కొందరు అనుమతులు తీసుకోకుండా మండపాల ఏర్పాటు చేయడం జరిగినట్లు తెలుస్తుంది. పలు సెంటర్లలో ఏర్పాటు చేసే మండపాల వల్ల ట్రాఫిక్, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ నిర్వాహకులు అవేవి పట్టించుకోవడం లేదు. డీజేలు, బాణసంచా, లౌడ్ స్పీకర్లు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించరాదనే ఆదేశాలు ఇప్పటికే ఉన్నాయి. బాణాసంచా కాలిస్తే కేసులు పెడతామని కూడా హెచ్చరించారు. నిమజ్జనాలు సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. వినాయకచవితి ఉత్సవాలకు పోలీసు అధికారుల సూచనలను విధిగా పాటించాల్సి ఉండగా ఎవరు కూడా పట్టించుకోవడం లేదు.

ఆధ్యాత్మిక చింతనతో చవితి వేడుకలు నిర్వహించుకోవాలని మరోపక్క అధికారులు సూచించారు. వినాయక చవితి వేడుకల కోసం పోలీసులు ఇప్పటికే కొన్ని కీలక ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం ఈ నిబంధనలను పోలీసులు రూపొందించారు. బహిరంగ ప్రదేశాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయాలనుకునే నిర్వాహకులు తప్పనిసరిగా పోలీసుల నుంచి ముందస్తుగా అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. కానీ కొందరు అటువంటి అనుమతులు తీసుకోకుండా వినాయక మండపాలు ఏర్పాటు చేసినట్లు తెలుస్తుంది.మండపాల కోసం రోడ్లను క్లోజ్ చేయకూడదు. కనీసం బైక్ వెళ్లేందుకు దారి ఇవ్వాలి. ప్రజల రాకపోకలకు, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు కలిగించకూడదు. రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లను ఉపయోగించకూడదు. అలాగే, డీజేలకు అనుమతి లేదు. మండపాల వద్ద కేవలం రెండు బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలి. అంతేకాకుండా మండపాల వద్ద అవాంఛనీయ ఘటనలు జరగకుండా నివారించడానికి నిర్వాహకులు కనీసం ముగ్గురు వాలంటీర్లను నియమించాలి. వీరు విగ్రహం, దాని పరిసరాలను పర్యవేక్షిస్తుండాలి.

అగ్నిప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలి. అలాగే భక్తుల రద్దీ అధికంగా ఉన్న మండపాల వద్ద ప్రత్యేకంగా పార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని, ఎవరైనా మండపాల వద్ద అనుమానాస్పద వ్యక్తులను గుర్తిస్తే తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని పోలీస్ శాఖ తెలియజేసింది. వినాయక మండపాల నిర్వహకులకు సమగ్రమైన ఆదేశాలు జారీ చేసింది.ప్రజల రాకపోకలకు, వాహనాలకు ఇబ్బంది కలిగించేలా రోడ్లు, ఫుట్‌పాత్‌లు లేదా రహదారుల పైన మండపాలు ఏర్పాటు చేయకూడదు. మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం ఆడటం, లక్కీ డ్రాలు నిర్వహించడం లేదా మతపరమైన ఉద్రిక్తతలకు దారితీసే ప్రసంగాలు, పాటలు ప్రసారం చేయడం వంటివి పూర్తిగా నిషేధించబడ్డాయి.అయినప్పటికీ కొన్నిచోట్ల నిబంధనలకు విరుద్ధంగా నిర్వాహకులు వ్యవహరిస్తున్న తీరుపై విమర్శలు వచ్చి పడుతున్నాయి.వినాయక చవితి సందర్భంగా మళ్లీ దేవుడి పేరుతో దోపిడీ అయితే మొదలయ్యింది.

మొన్న అయోధ్య.. నేడు వినాయక చవితి పండగ ముసుగులో దోపిడీ కొనసాగుతుంది.వేలల్లో ఖర్చు చేయడం.. లక్షల్లో గుంజేయడం నిర్వాహకులు చేస్తున్న వ్యవహారంపై సర్వత్ర విమర్శలు వచ్చి పడుతున్నాయి. దేవుడు పేరుతో వ్యాపారం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు.నగరంలో సగానికి పైగా ఇదే దందా సాగుతుంది.పోలీసులు అనుమతి ఇస్తారు. నిర్వహకులు బేఖాతర్ చేయడం షరా మాములే అనే విధంగా పరిస్థితులు ఏర్పడ్డాయి.

# బార్లకు నో ఇంట్రెస్ట్

మొదటిపేజీ తరువాయి

అరకొరగానే దరఖాస్తులు వచ్చాయి. జీవీఎంసీ పరిధిలో 131 బార్లను కేటాయించారు. ఇందులో జనరల్ కేటగిరీకి 121, గీత కార్మికులకు 10 బార్లుగా నిర్ణయించారు. వీటికి ఈ నెల 18న నోటిఫికేషన్ విడుదల చేసి దరఖాస్తులను ఆహ్వానించారు. మంగళవారంతో గడువు ముగిసినప్పటికీ.. ఇప్పటి వరకు 173 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. దీంతో దరఖాస్తు గడువును ఈ నెల 29వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ప్రభుత్వం పొడిగించింది. 30వ తేదీన ఉదయం 8 గంటలకు లాటరీ నిర్వహించనున్నారు.

**బార్లతో నష్టమే..**

కూటమి ప్రభుత్వం వచ్చిన ప్రభుత్వ మద్యం దుకాణాలను ముసివేసి ప్రైవేటుకు అప్పగించింది. ప్రైవేటు వైన్‌షాపులు అధిక సంఖ్యలో ఏర్పాటు కావడంతో అప్పటి వరకు లాభాల్లో నడిచిన బార్లు నష్టాలోకి వెళ్లిపోయాయి. సందు, సందుల్లోను బెల్టు షాపులు పుట్టుకొచ్చేశాయి. దీంతో బార్లు ఖాళీ అయిపోయాయి. చీప్ లిక్కర్ వైన్‌షాపుల్లో దొరికేయడంతో బార్లకు వెళ్లే వారి సంఖ్య పడిపోయింది. ఫలితంగా ఎపుడూ చూడని విధంగా బార్ల ముందు డిస్కౌంట్లు, ఆఫర్ల బోర్డులు దర్శనమిచ్చాయి. ధరలు తగ్గించామంటూ బ్యానర్లు కట్టుకున్నారు. తాజాగా వైన్‌షాపుల వద్ద పర్మిట్ రూమ్‌లకు కూడా ప్రభుత్వం అనుమతిచ్చేసింది. దీంతో బార్లకు వెళ్లే వారి సంఖ్య ఇంకా పడిపోయింది. పైగా వైన్‌షాపులకు, బార్లకు ఒకే తరహా కమీషన్ ఇవ్వడంతో పాటు ఎమ్మెల్యేలకు 10, 15 శాతం వాటాలు, పోలీస్, ఎక్సైజ్ అధికారులు నెలవారి మామూళ్లు ఇచ్చుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో బార్ వ్యాపారంతో నష్టాలు చవిచూడాల్సి వస్తుందని వ్యాపారులు దీనిపై ఆసక్తి చూపించడం లేదు.

**బతిమలాడుతున్న సీఐలు**

వారం రోజులైన ఒక్క దరఖాస్తు రాకవడంతో ప్రభుత్వం ఎక్సైజ్ అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు సమాచారం. బార్లకు భారీగా దరఖాస్తులు వచ్చేలా చేయాలని మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ప్రస్తుత బార్ నిర్వాహకులను ఒప్పించే బాధ్యతలను ఎక్సైజ్ సీఐలకు అప్పగించినట్లు తెలుస్తోంది. దీంతో వీరు బార్ నిర్వాహకులతో పాటు గతంలో వైన్‌షాప్‌లకు దరఖాస్తులు చేసిన వారిని ఫోన్‌లో సంప్రదిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. బార్‌లకు దరఖాస్తులు చేయాలని, మంచి ఆదాయం వస్తుందని వారిని ఒప్పించే ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే గాజువాకకు చెందిన నలుగురు బార్ల నిర్వాహకులు మాత్రం ఈసారి వ్యాపారాన్ని మూసివేస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులకు తేల్చి చెప్పినట్లు సమాచారం. బార్ స్థానంలో లాడ్జిలు, హెూటళ్ల వ్యాపారం చేసుకుంటామని స్పష్టం చేయడంతో అధికారులు విస్తుపోతున్నారు. ఒక్క బార్‌కు ఒక్క దరఖాస్తు రానిపక్షంలో ఒక్కో దానికి నాలుగేసి దరఖాస్తులు వచ్చేలా చేయడం అధికారులకు తలనొప్పిగా మారింది. అయితే సోమ, మంగళవారం రోజుల్లో దరఖాస్తులు వస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడైనా ఒకటి, రెండు దరఖాస్తులు వచ్చే పక్షంలో అక్కడ లాటరీ నిలిచిపోకుండా అక్కడ నాలుగు దరఖాస్తులు వచ్చేలా డమ్మీ దరఖాస్తులు చేయించేందుకు బిగ్‌షాట్లతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

**బేంబేలెత్తిపోతున్న బార్ యజమానులు**

జీవీఎంసీ పరిధిలో 121 బార్లకు నోటిఫికేషన్ విడుదలై వారం రోజులైంది. ఇంకా కేవలం రెండు రోజులు మాత్రమే గడువుంది. కొత్త బార్ల కోసం భారీగా దరఖాస్తులు వచ్చేస్తాయని ప్రభుత్వం, ఎక్సైజ్ అధికారులు భావించారు. ఒక్కో బార్‌కు పదుల సంఖ్యలో దరఖాస్తులు వస్తాయని ఆశపడ్డారు. కానీ అనూహ్యంగా ఇప్పటి వరకు ఒక్కటి కూడా రాలేదు. దరఖాస్తుదారుల నుంచి కూడా భారీగా ఆదాయాన్ని ఆర్జించాలని భావించిన ప్రభుత్వం దరఖాస్తుకు ధరవత్తు సొమ్ము నాన్ రిఫండబుల్‌గా రూ.5 లక్షలు, అప్లికేషన్ ఫీజు రూ.10 వేలు వసూలు చేస్తోంది. ఒక్కో బార్‌కు కనీసం 4 దరఖాస్తులు రావాలని మెలిక పెట్టింది. లేనిపక్షంలో ఆ బార్‌కు లాటరీ నిర్వహించకూడదని ఆదేశించింది. దీని ప్రకారం తప్పనిసరిగా ఒక్కో బార్‌కు నలుగురు దరఖాస్తు చేయాల్సిందే. దీని ప్రకారం జిల్లాలో 121 బార్లకు కనీసం 4 దరఖాస్తుల చొప్పున లెక్కేసినా ప్రభుత్వానికి కచ్చితంగా రూ.24.68 కోట్లు ఆదాయం సమకూరుతుంది. ఇదిలా ఉంటే ఇప్పటి వరకు ఒక్క దరఖాస్తు కూడా రావడంతో గమనార్హం. దరఖాస్తుల సమర్పణకు ఇంకా సోమ, మంగళవారం మాత్రమే సమయముంది. దీంతో దరఖాస్తులు వచ్చేలా వ్యాపారులతో మాట్లాడాలని ప్రభుత్వం అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు తెలుస్తోంది.




## జూనియర్ కాలేజీని సందర్శించిన రాష్ట్ర మహిళా కమిషన్ డాక్టర్ రాయిపాటి శైలజ



**పరవాడ, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ పరవాడలో విద్యార్థిని పై జరిగిన అనుచిత ప్రవర్తన జరిగిన తీరుపై విచారించేందుకు రాష్ట్ర కమిషన్ చైర్మన్ డాక్టర్ రాయపాటి శైలజ గురువారం గవర్నమెంట్ జూనియర్ కాలేజి ని సందర్శించి. సదరు బాధిత విద్యార్థినిని స్వయంగా కలిసి మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో నిర్వహించిన సదస్సులో మహిళా కమిషన్ చైర్ పర్సన్ శైలజ మాట్లాడుతూ, విధ్యార్థినీ లు ఇలాంటి సంఘటనలు కాలేజీ లలో లేదా తమ పరిసర ప్రాంతాలలో లేదా వేరక్కడయిన ఎదురైనప్పుడు ధైర్యముగా వుండాలనీ, చట్టాలపై అవగాహన ఉన్నట్లయితే ఎలా ఎదుర్కోవాలో తెలుస్తుందని, కావున ప్రతి ఒక్కరూ చట్టాలపై పూర్తి అవగాహన కల్పించుకోవాలని సూచించారు.మహిళా శిశు సక్షేమశాఖ ద్వారా అందించే సేవలు గురించి, ఆడపిల్లలు మరియు మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ద్వారా కల్పించబడే అవగాహన సదస్సులు గురించి క్లుప్తంగా వివరించారు. మరియు భేటీ బచావో భేటీ పడవో ప్రాముఖ్యత గురించి, మరియు బాల్య వివాహాల నిర్మూలన తద్వారా వచ్చేఫలితాలు గురించి అవగాహన కల్పించారు. మరియు మహిళలకు కానీ ఆడవాళ్లకు కానీ భద్రత విషయంలో ఏ రకమైన ఇబ్బంది కలిగిన వారికి వారి ఇబ్బందిని బట్టి ఏ ఏ డిపార్ట్మెంట్స్ ఎలాంటి సర్వీసెస్ ఇస్తున్నాయి అనే విషయాల మీద అవగాహన కల్పించారు. మరియు ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా కమిషన్ మెంబర్ గడ్డం ఉమా మాట్లాడుతూ ఆడపిల్లలు చాలా ధైర్యంగా ఉండాలని వారికి జరిగిన ఇబ్బందులు కానీ ఆ వాంఛిత సన్నివేశాలను కానీ ధైర్యంగా ఎదుర్కోవాలని సమస్యని ప్రతిఘటించాలని వారిలో ధైర్యాన్ని నింపి అవగాహన కల్పించారు.

# ఘనంగా పైల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు



**పరవాడ, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో వై.సి.పి రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి పార్లిమెంట్ సహాయ పరిశీలికులు శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు గురువారం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, నియోజకవర్గంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, మాజీ ఉప ముఖ్యమంత్రి, పీఏసీ సభ్యులు బూడి ముత్యాల నాయుడు, మాజీ ఎమ్మెల్యేలు అన్నంరెడ్డి అదీప్ రాజ్, కరణం ధర్మశ్రీ, తైనాల విజయకుమార్, అరకు పార్లమెంట్ పరిశీలుకులు బొడ్డెడ ప్రసాద్ పాల్గొని మొదట కేక్ కట్ చేసి, శాలువాలతో సత్కరించి, గజమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రులు ముత్యాల నాయుడు,గుడివాడ అమర్నాథ్ లు మాట్లాడుతూ పైల శ్రీనివాసరావు పదిమందికి తోడుగా నిలిచే వ్యక్తిత్వం కలవారని, ప్రజల సమస్యలను అర్థం చేసుకుని పరిష్కరించడానికి ఎప్పుడూ ముందుంటారు. ఆయనలో ఉన్న పట్టుదల, సేవా తపనతోనే పార్టీకి, ప్రజలకు మరింత మేలు జరుగుతోంది. భవిష్యత్తులో ఆయన రాజకీయంగా మరిన్ని ఉన్నత స్థానాలు చేపట్టి ప్రజాసేవలో నిలవాలని కోరుకుంటున్నామని అన్నారు. ఆయనకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలు కలగాలని మనసారా కోరుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో వుడా మాజీ చైర్మన్ రవిరాజ్, పరవాడ జడ్పీటీసీ పి.ఎస్ రాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైలపూడి భగవాన్ జై రాం, సబ్బవరం ఎంపీపీ బొకం రాము నాయుడు సూర్యకుమారి, యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్, పెందుర్తి జడ్పీటీసీ ఇప్పిలి కనకరాజు, జాతీయ బి.సి సంఘం అధ్యక్షులు కోటన రాము, ద్రోణంరాజు శ్రీ వాత్సవ్, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కా రాము నాయుడు,సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, వైసిపి ముఖ్య నాయకులు, పైల అభిమానులు, బొంకులదిబ్బ యూత్ సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూకాలమ్మ ఆలయంలో ఘనంగా వినాయక చవితి పూజలు



**అనకాపల్లి ప్రతినిధి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెం లో వెలిసిన నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో బాలలయంలో ఉన్న అమ్మవారికి భద్రపద మాసం చవితి బుధవారం సందర్భముగా ఆలయ మండపంలో వినాయక చవితి పూజలు ఘనంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో.ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగ శ్రీను (గొల్ల బాబు), ఆలయ సహాయ కమిషనర్ కేఎల్ సుధారాణిఆలయ ధర్మకర్తలు దేవస్థానం సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల ప్రోత్సాహానికి కూటమి ముందడుగు

## సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు స్పీకర్ ధన్యవాదాలు



**నర్సీపట్నం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** ఏపీ క్రీడాకారులకు కూటమి ప్రభుత్వం తీపికబురు అందించిందని గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వం రూ.4.90 కోట్ల క్రీడా ప్రోత్సాహకాలను బకాయిలుగా పెట్టిందని, ఆ నిధులను కూటమి ప్రభుత్వం ఇప్పుడు విడుదల చేసి క్రీడాకారులకు అండగా నిలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. గత ప్రభుత్వం "ఆడుదాం ఆంధ్ర" అంటూ, చివరికి నిధులను కాజేసిందని విమర్శించారు.

క్రీడల పట్ల, క్రీడాకారుల పట్ల కూటమి ప్రభుత్వం చూపుతున్న చిత్తశుద్ధి ప్రశంసనీయమని స్పీకర్ అన్నారు. 43మంది అంతర్జాతీయ క్రీడాకారులు లబ్ధి పొందేలా రూ.4.9 కోట్లు విడుదల చేయడం ద్వారా క్రీడాకారులను మరింత ప్రోత్సహించే ప్రభుత్వముగా కూటమి నిలిచిందని తెలిపారు.

ఈ సందర్భంలో క్రీడా ప్రోత్సాహకాలు విడుదల చేసిన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి, క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చిన్న గొల్లలపాలెంలో చాకలిచెరువు కబ్జా



**సబ్బవరం, ఆగస్టు 28, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామం మేజర్ పంచాయతీ చిన్న గొల్లల పాలెం లో హైవే రోడ్డును ఆనుకుని ఉన్న చాకలి చెరువు కబ్జాకి గురైంది. 14-4-2023 గ్రామ సభలో అప్పటి ప్రభుత్వంలో చెరువు గట్టు మీదుగా రోడ్డును వేయుటకు ఇరిగేషన్ డిపార్ట్మెంట్ పర్మిషన్ ఇచ్చింది. ఆ దారిలో ఒక్క ట్రాక్టర్ వెళ్లడానికి మాత్రమే పర్మిషన్ ఇచ్చింది .కానీ పల్ల కృష్ణ అనే వ్యక్తి" 40" అడుగుల రోడ్డును చెరువుగట్టు మీదుగా నిర్మించడం జరిగింది. ఎన్ హెచ్ 16 సర్వీస్ రోడ్డు నుండి చిన్నగొల్లలపాలెం చెరువుగట్టు మీదగా చిన్న గొల్లల పాలెం. వరకు రోడ్డును నిర్మించారు. ఈ విషయం పైన సబ్బవరం తాహశిల్దార్ కు కొంతమంది వ్యక్తులు ఫిర్యాదు చేయగా తాహశిల్దారు వెంటనే స్పందించి ఆర్ ఐ, వీఆర్వో, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారిని పంపగా జెసిబి తో వారు రోడ్డున త్రవ్వగా గ్రామ ప్రజలు వచ్చి వారిని అడ్డుకున్నారు. వారు ఏమి చేయలేక తిరిగి వెళ్లిపోయారు. చెరువు భాగంలో పల్ల కృష్ణ అను వ్యక్తి సోలార్ టవర్స్ ను వేయడం జరిగింది. సబ్బవరం తాహశిల్దారు ఆ టవర్ ను తీసివేయమని పల్ల కృష్ణకు చెప్పడం జరిగింది. ఆ వ్యక్తి సోలార్ టవర్లను వెంటనే తీసివేయడం జరిగింది.. చాకలి చెరువును కబ్జా చేసిన వారిపై వెంటనే చర్య తీసుకోవాలని కోరడం జరిగింది..




## స్వామిత్వ సర్వే పనులు పారదర్శకంగా నిర్వహించాలి



**నెల్లిమర్ల, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** పారదర్శకంగా స్వామిత్వ సర్వే పనులను నిర్వహించాలని డివిజనల్ పంచాయతీ అధికారి శిరీష రాణి అన్నారు. మండలంలోని సీతారామునిపేట గ్రామంలో గురువారం నిర్వహించిన స్వామిత్వ సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ సర్వే ప్రజలకు తమ ఆస్తులపై స్పష్టమైన హక్కులను అందిస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా సర్వేను మ్యాపలతో పరిశీలించి సర్వే సక్రమంగా క్రమ పద్ధతిలో నిర్వహించడానిలి సూచనలు చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ శంకర్ జగన్నాథ్, పంచాయతీ కార్యదర్శి బంగారు రాజు, సచిలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రోగులకు ఇబ్బంది పెడితే సహించం

### అదనంగా వసూలు చేస్తే చర్యలు తప్పవు

### ఎన్.టి.ఆర్.వైద్య సేవ సమీక్షలో జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్



**విజయనగరం, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** ఎన్.టి.ఆర్ వైద్య సేవలో వైద్యం పొందుతున్న రోగులకు ఇబ్బంది కలిగిస్తే సహించేది లేదని, సంబంధిత ఆసుపత్రి పై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. రోగి అడ్మిషన్ కాలం లో చెల్లించిన మొత్తాన్ని ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యే రోజునే తిరిగి చెల్లించాలని సూచించారు. అదనంగా వసూలు చేసినట్లు రుజువైతే ఆసుపత్రుల గుర్తింపును రద్దు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం నెట్వర్క్ ఆసుపత్రుల యాజమాన్యాల తో ఎన్. టి.ఆర్ వైద్య సేవ సేవల పై సమీక్షించారు.

సాంకేతిక పరమైన సమస్యలు ఉంటే ఆసుపత్రుల వారే బాధ్యత తీసుకోవాలని, రోగుల పై నెట్టకూడదని అన్నారు. ఏయే ఆసుపత్రుల పై ఫిర్యాదులు అందింది పరిశీలించారు. అత్యధికంగా తిరుమల మెడికోవర్ పై 28, మిమ్స్ పై 12, సాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పై 9 ఫిర్యాదులు అందినందున ఈ ఆసుపత్రుల పై అందిన ఫిర్యాదులను కేసు వారీగా విచారణ చేసి నివేదిక ను అందించాలని డి.ఎం.హెచ్.ఓ కు ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఎం.హెచ్.ఓ డా.జీవన రాణి, డి.సి.హెచ్.ఎస్ డా. పద్మ శ్రీ రాణి, ఎన్. టి.ఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయ కర్త డా.సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక వైద్య శిబిరాలు తప్పనిసరి

### – జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిని అచ్యుత కుమారి



**పూసపాటిరేగ, ఆగస్టు 29, మేజర్ న్యూస్ :** కాలానుగుణ వ్యాధులు అరికట్టేందుకు మత్స్యకార గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు తప్పనిసరి చేయాలని వైద్యాధికారి అధికార సిబ్బందిని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిని అచ్యుతకుమారి ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాలానుగుణ వ్యాధులు రాకుండా ప్రత్యేక వైద్య శిబిరాలను ఏర్పాటు చేసే కార్యక్రమంలో భాగంగా గురువారం తిప్పలవలస, కోనాడ, బొడ్డు గురయ్య పేట, మత్సవాన్ని పాలెం గ్రామాల్లో వైద్య శిబిరాలను జిల్లా వ్యాధి నిరోధక తేకాల అధికారిని అచ్యుత కుమారి ఆకస్మికంగా గురువారం సందర్శించారు.

సందర్శించిన గ్రామాల్లో పారిశుధ్యంతోపాటు, కాలానుకొన్న వ్యాధులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అచ్యుత కుమారి మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది గ్రామాల్లో ఉంటూ సీజనల్ వ్యాధులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. వైరల్ జ్వరాలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, వ్యాధులు సంభవిస్తే ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రత్యేక అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. అనంతరం పూసపాటిరేగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అత్యవసర మందులు అదేవిధంగా వైద్య పరికరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని ప్రమీల దేవితో పాటు వైద్య సిబ్బంది కూడా పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదాలపై

# ఆటో డ్రైవర్లకు అవగాహన



**తెర్లాం, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆటో డ్రైవర్లకు ఎస్ఐ సాగర్ బాబు తెలిపారు. గురువారం స్థానిక పోలీసు కార్యాలయంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో వాహనాలు నడిపేవారు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని వాటినీ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కెపాసిటీ ప్రకారంగానే ప్రయాణీకులను ఆటోరిక్షాలు తీసుకువెళ్లాలని అధిక ప్రయాణికులతో కానీ ఓవర్ స్పీడ్ తో గాని అదే విధంగా సెల్ఫోన్ మాట్లాడే డ్రైవింగ్ చేస్తే వారిపైన తీవ్రమైన చర్యలు తప్పవని మరోసారి హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాలు అదుపుతప్పుతున్నాయని వాటిని నివారించేందుకు ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి అన్నారు. మితిమీరి వాహనం నడిపిన అధిగలోడులతో ప్రయాణించిన డ్రైవర్ లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపిన వారిపైన చట్టపరమైన చర్యలు తప్పవని సూచించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఏఎస్ఐ భాస్కరరావు హెచ్సి నాగేశ్వరరావు పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

# అధినేత మాట యువతకు బంగారు బాట

### – మెగా డీఎస్సీ ఒక సంచలనం – ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు



**భోగాపురం, ఆగస్టు 28: మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ఏదైతే ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే సత్తా ఉన్న పార్టీ తెదేపా అని మరోసారి రుజువు చూపడంపై ప్రతిపక్షాలు కళ్ళు తెరవాలని ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. గురువారం పోలిపల్లిలో పారదర్శకంగా నిర్వహించిన మెగా డీఎస్సీపై కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ విలేకరులతో మాట్లాడారు. యువతకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించామన్నారు.

ప్రతి ఏటా మెగా డీఎస్సీ నిర్వహించి యువ ఉపాధ్యాయులతో విద్యారంగాన్ని దేశంలోనే తొలి స్థానంలో నిలబెడతామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్, దివ్యాంగ అభ్యర్థులకు వయస్సు మినహాయింపు ఇచ్చి వారికీ అండగా నిలబడ్డామని తెలిపారు. యువత బాగుపడటం ఇష్టంలేని జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీని ఆపడానికి 24 కేసులు వేయించాడని వాటికి తట్టుకుని "మెగా డీఎస్సీ" ప్రక్రియను పూర్తి చేసిన ఘనత లోకేష్ గారికి దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 14 ఏళ్ల హెూదాలో దాదాపు 13 డీఎస్సీలు జరిపి 1,80,208 పోస్టులు భర్తీ చేసి చరిత్ర సృష్టించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ గేదెల రాజారావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి పోతల రాజప్పన్న, పార్లమెంట్ రెడ్డిక సాధికార సమితి కన్వీనర్ నీలాపు అప్పలరామిరెడ్డి, పార్లమెంటు నాగవంశం సాధికార సమితి కన్వీనర్ ముని పైడియ్య, నెల్లిమర్ల తెలుగు యువత అధ్యక్షులు నల్లం శ్రీనివాసరావు, టిడిపి నాయకులు కాళ్ళ రాజశేఖర్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

# వాడవాడలా గణనాథునికి ప్రత్యేక పూజలు



**కొత్తవలస, ఆగస్టు 27, మేజర్ న్యూస్ :** మండలంలోని వాడ వాడలా ఆదిదేవుడు గణనాథుని ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. విఘ్నాలు తొలగించే గణనాథుని ఏర్పాటు చేసేందుకు వాడవాడలా కమిటీ నిర్వాహకులు ముందుకు వచ్చారు. అతి భారీ వర్షాల నుంచి వరుణుడు కూడా మంగళవారం సాయంత్రం నుంచి తెరిపివ్వడంతో గ్రామాల్లో గణనాథనోత్సవాలకు శ్రీకారం చుట్టారు. పలు గ్రామాల్లో భారీ విగ్రహాలను కూడా ఏర్పాటు చేసి భక్తులచే తొలి పూజలను నిర్వహించారు. తుమ్మికపల్లి గేటు దగ్గర దశావతార వినాయకులను భారీ సెట్టింగులతో ఏర్పాటు చేశారు ఈ దశావతార వినాయక విగ్రహాలను చూసినందుకు పలు గ్రామాల నుంచి భక్తులు వచ్చి గణనాథుని దర్శించుచుకొని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరిస్తున్నారు.వినాయక మండపాలను ఏర్పాటు చేసుకునేందుకు ప్రభుత్వం కూడా విద్యుత్ సరఫరాకు ఉచితంగా అనుమతులు ఇవ్వడంతో పలు గణనాథున మండపాలు విద్యుత్ కాంతులతో దగదగా మెరిసిపోతున్నాయి.

# మెగా డీఎస్సీ పై మాట నిలబెట్టుకున్న సిఎం చంద్రబాబు

**- తలగాన నరసింహులు**



**పలాస, ఆగష్టు 28, మేజర్‌న్యూస్:** కూటమి సర్కార్ యువతకు ఇచ్చిన హామీ ప్రకారం 16,347 ఉపాధ్యాయ పోస్టులతో మెగా డీఎస్సీ పారదర్శంగా నిర్వహించి ఇచ్చిన మాట నిలబెట్టుకుందని టిడిపి పలాస నియోజకవర్గ అధికార ప్రతినిధి తలగాన నరసింహులు అన్నారు.గురువారం ఆయన పలాసలో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెగా డీఎస్సీ నిర్వహిస్తామని తొలి సంతకం ఫైల్ పై పెట్టారని,ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ,ఎస్టి,బిసి,ఈడబ్ల్యు ఎస్,దివ్యాంగ అభ్యర్థులకు ఇచ్చిన వయసు మినహాయింపు ద్వారా వెనుకబడిన వర్గాలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత చంద్రబాబు సర్కార్ కే దక్కుతుందన్నారు.విద్యా రంగాన్ని దేశంలోనే ముందంజలో నిలిపేందుకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో సంస్కరణలు అమలు చేయడం జరిగిందని తలగాన నరసింహులు తెలిపారు.గత వైసీపీ ప్రభుత్వంలో 22 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి,ఐదేళ్ల పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించకుండా నిరుద్యోగులకు మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఎన్నికలకు ముందు చివర్లో 6,100 పోస్టులకే నోటిఫికేషన్ ఇచ్చి,టెట్ - డీఎస్సీ కలిపి విద్యార్థులను గందరగోళానికి గురిచేసారని ఆయన విమర్శించారు.విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడం కూటమి సర్కార్ సంకల్పం అని, ఉపాధ్యాయులకు గౌరవం, యువతకు అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఇక ప్రతి ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని మంత్రి నారా లోకేష్ చెప్పడం దేశ చరిత్రలోనే ఆంధ్ర ప్రదేశ్ ని విద్యారంగంలో సముచిత స్థానంలో నిలబెడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.పలాసలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష అభ్యర్థన మేరకు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చొరవ చూపడం ప్రశంసనీయమని,అందుకు తగ్గ భూసేకరణ ప్రక్రియ కొనసాగుతుందని,వచ్చే ఏడాది కేంద్రీయ విద్యాలయం కార్యాచరణలోకి వస్తుందన్న ఆశాభావాన్ని తలగాన నరసింహమూర్తి వ్యక్తం చేశారు.





## ఆక్రమణ అడ్డుకోండి మహాప్రభో...

**- జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన బండి వీధివాసి..**

**- కుల సంఘాల పేరిట తన స్థలం దోచేశారు.**

**- ప్రస్తుతం కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు..**



**నరసన్నపేట, ఆగస్టు 28, మేజర్ న్యూస్:** నరసన్నపేట బండి వీధి తెలగ వీధి ప్రాంతంలోని తన 13 సెంట్ల స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని అడ్డుకొని న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్ కు సోమవారం ఫిర్యాదు చేసిన పొట్నూరు వెంకట రాధాకృష్ణ. స్పందించిన జిల్లా కలెక్టర్ పరిశీలించమని నరసన్నపేట రెవెన్యూ



అధికారులు ఆదేశించారని, 26వ తేదీ మంగళవారం నాడు రెవెన్యూ అధికారులు వచ్చి చూసి వెళ్లారని, అయినా అక్రమ నిర్మాణాలు ఆగడం లేదని, గురువారం సాయంత్రం కూడా రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశానని అయినా అక్రమ నిర్మాణాలు అడ్డుకోవడంలో చర్యలు చేపట్టడం లేదని ఆయన వాపోయారు. వివిధ కులాసంఘాల పేరుతో తన స్థలాన్ని రాజకీయ నాయకులు, అధికారులు ఆక్రమణలకు పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. వృద్ధాప్యంతో బాధపడటం వల్ల తాను అధికారుల చుట్టూ తిరగలేకపోతున్నానని, తనపై దయవుంచి ఆక్రమణదారులపై చర్యలు చేపట్టాలని ఆయన అధికారులకు వేడుకున్నారు. జిల్లా కలెక్టర్ తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పలుమార్లు నరసన్నపేట గ్రామపంచాయతీ అధికారులకు, తహసిల్దార్ కార్యాలయానికి ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంతో తన స్థలం అన్యాక్రాంతమవుతుందని ఆయన అన్నారు. విసిగి వేసారి శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ద్వారా తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందని ఆశతో సోమవారం జిల్లా కలెక్టరేట్లో నిర్వహిస్తున్న గ్రీవన్సెస్ సెల్ లో కంప్లైంట్ నెంబర్: SKLM202508252158 ద్వారా ఫిర్యాదు చేసినట్లు ఆయన వివరించారు.

## "సీఎం సహాయ నిధి" పేదలకోసమే

**ఎమ్మెల్యే గొండు.శంకర్**



**శ్రీకాకుళం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** సీఎం సహాయ నిధి, పేదలకోసమేనని, శాసనసభ్యులు గొండు.శంకర్ అన్నారు. నియోజకవర్గానికి చెందిన ఎనిమిది నిరుపేద కుటుంబాలకు విశాఖ ఏ కాలనీ కార్యాలయంలో వీధుల శ్రీనివాస్ 1,02,143, ముంజేటి మహేష్ 62,470, జాగిలంకి హరి శంకర్ వరప్రసాద్ 62,557, గండి సీతారత్నం 35,800, ఉంగటి వీరప్పుడు 23,500, బమ్మిడి రాములమ్మ 55,7 786,ముదసలి రాంబాబు 30,000, యర్ర రమణమ్మ 20,524 సీఎం సహాయ నిధిని చెక్కులను, శాసనసభ్యులు గొండు.శంకర్ అందజేసి మాట్లాడుతూ పేదల సంక్షేమమే మా కూటమి ప్రభుత్వ జేయమని, అత్యవసర వైద్య చికిత్స అవసరమై, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు, నిరుపేదలకు సాయం అందించటంలో బావినీత లోకేష్ బాబు, ప్రత్యేక ద్రుష్టి సారిస్తున్నారని, రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలు సీఎంఆర్ఎఫ్‌తో, ఆరోగ్యవంతులయ్యారని, ఆరోగ్యశ్రీ పరిధిలో లేని చికిత్సలు, ఆర్థిక స్థోమత లేని పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటానని, ప్రజా సేవే, నా జీవిత గమ్యమన్నారు. ఎనిమిది కుటుంబాలకు 3,92,780 వేల రూపాయలను అందించారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, నగర, మండల, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఒకటవ తరగతి ప్రవేశానికి
## లాటరీ ద్వారా సీట్ల కేటాయింపు

**ఎస్ ఎస్ ఏ ఏపీసి డా. శశి భూషణ్**



**శ్రీకాకుళం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** విద్యా హక్కు చట్టం - 2009 ప్రకారం 2025%-%26 విద్యా సంవత్సరానికి గాను ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న పిల్లలు (అనాధలు, హెచ్ఐవి బాధితులు, విభిన్న ప్రతిభావంతులు), ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఓసి వర్గాలకు చెందిన పిల్లలకు రాష్ట్రవ్యాప్తంగా వారి నివాస సమీపంలోని IB/CBSE/ICSE/స్టేట్ సిలబస్ అనుసరిస్తున్న అన్ని ప్రైవేటు అన్-ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో ప్రవేశం కోసం లాటరీ ద్వారా సీట్లు కేటాయించడం జరిగిందని సమగ్ర శిక్ష అదనపు పథక సమన్వయకర్త డాక్టర్ ఎస్ శశిభూషణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థుల జాబితాను సంబంధిత పాఠశాలల్లో, పాఠశాల వెబ్‌సైట్లలో పరిశీలించవచ్చున్నారు. ఎంపికైన విద్యార్థులు తప్పనిసరిగా ఈనెల 31వ తేదీ లోగా కేటాయించిన పాఠశాలలో జాయిన్ అవ్వాలని సూచించారు. ఇతర వివరాల కోసం సంబంధిత మండల విద్యాశాఖాధికారిని లేదా జిల్లా నోడల్ అధికారి (RTE) ఫోన్ నెంబర్ 9440484672 ను సంప్రదించవచ్చని, టోల్‌ఫ్రీ నెంబర్ 1800 425 8599 కూడా అందుబాటులో వుందని వివరించారు.

## సైబర్ మోసాలు, నారీ శక్తిపై అవగాహన



**మెలియాపుట్టి, ఆగస్ట్ 28, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ సైబర్ మోసాలు, నారీ శక్తిపై అవగాహన కలిగి ఉండాలని పాతపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ రామారావు అన్నారు. గురువారం మెలియాపుట్టి జాడిపల్లి గ్రామంలో సంకల్పం కార్యక్రమములో భాగముగా సైబర్ మోసాలు, నారి శక్తి , గంజాయి,మత్తు పదార్థాల పై పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ... నారీ శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళల భద్రత, మహిళల పై జరుగుతున్న అఘాత్యాలు, మహిళ చట్టాలపై, శక్తి యాప్ పై మహిళలపై జరుగుతున్న దాడులు, అకృత్యాలను నిరోధించేందుకు పోలీసులు కృషి చేస్తున్నారన్నారు.

## అర్జీల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**- అధికారులను ఆదేశించిన మంత్రి అచ్చెన్నాయుడు**

**- అర్హులైన ఏ ఒక్కరికీ పింఛన్ రద్దుకాదు**



**కోటబొమ్మాళి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. గురువారం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వకరించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వినతి పత్రాలను అందజేశారు. వినతలను పరిశీలించిన మంత్రి సంబంధిత అధికారులతో ఫోన్ మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వం నుంచి నూతన పింఛన్లు మంజూరు చేయాలని అర్జీదారులు కోరారు. అదేవిధంగా వికలాంగ పింఛన్లు పుణఃపరిశీలన పేరుతో విచారణ చేపట్టి తొలగిస్తున్నారని మంత్రి వర్యుల దృష్టికి పలువురు తీసుకు వచ్చారు. అర్హులైన ఏ ఒక్కరికీ రద్దుకాదని వివరించారు. అర్హత ఉన్న వారికి అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, నాలుగు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డబుల్ డెక్కర్ బస్సుల ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం , ఆగస్టు 28మేజర్ న్యూస్ : విశాఖ నగరంలో హాప్ ఆఫ్- హాప్ ఆన్ డబుల్ డెక్కర్ ఎలక్ట్రికల్ బస్సులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం ఆర్కే బీచ్ వద్ద ప్రారంభించనున్నందున సంబంధిత ఏర్పాట్లను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ గురువారం ఆర్కే బీచ్ వద్ద పరిశీలించి , అవసరమగు ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు . ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు కార్యక్రమాలపై శుక్రవారం విశాఖ నగరానికి విచ్చేయనున్నారని, ఆర్కే బీచ్ కాళీమాత దేవాలయం సమీపంలో విశాఖ నగరంలో ప్రధమంగా ప్రవేశపెడుతున్న హాప్ ఆఫ్- హాప్ ఆన్ డబుల్ డెక్కర్ ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించనున్నారన్నారు. ఈ ప్రారంభోత్సవానికి అవసరమగు కార్యక్రమాలను కమిషనర్ పరిశీలిస్తూ స్టాళ్లను, టికెట్ కౌంటర్, పోడియం, పగోడా ,మైక్ సిస్టమ్, బ్యాక్ డ్రాప్ , ఫ్లాగ్ , క్యాప్స్, టి షర్ట్స్ లు, అలాగే బస్సు డ్రైవర్ ,గైడ్ లకు యూనిఫామ్ మొదలైనవి ఏర్పాటు చేయాలని జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ పి వి వి సత్యనారాయణ రాజుకు, డిస్ట్రిక్ట్ టూరిజం అంటే కల్చర్ ఆఫీసర్ మాధవి కు, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ అప్పలరాజుకు ఆదేశిస్తూ, వెంటనే ఏర్పాట్లు చేపట్టాలని ఏర్పాటులో ఎక్కడ ఎటువంటి లోపాలు లేకుండా జాగ్రత్తలు చేప ట్టాలని కమిషనర్ వారికి ఆదేశించారు. అనం తరం డబల్ డెక్కర్ బస్సులో ఇవ్వనున్న టిక్కెట్లను , టికెట్లకు సంబంధించి పి ఓ ఎస్ (పాయింట్ ఆఫ్ సేల్ )మిషన్ ను పరిశీలించారు . నగరంలో శుక్రవారం ముఖ్యమంత్రి పర్యటిస్తున్నందున బీచ్ రోడ్లపై , ఫుట్పాతులపై వ్యర్థాలు లేకుండా పారిశుధ్య పనులు చేపట్టి రోడ్లను, సమీప ప్రదేశాలను అందంగా తీర్చిదిద్దాలని జోనల్ కమిషనర్లు కె .శివప్రసాద్ మల్లయ్య నాయుడు లకు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహాయ వైద్యాధికారులు కృష్ణంరాజు, బి.ప్రసాద్ రావు, కార్యనిర్వాహక ఇంజనీర్ నర్సింగరావు, ఉప కార్య నిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# డిసాలినేషన్ ప్లాంట్ పనులు వేగవంతం చేయాలి



## జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**విశాఖపట్నం, ఆగస్టు 28 మేజర్ న్యూస్ :** 100 ఎం ఎల్ డి డిసాలినేషన్ ప్లాంట్ పనులు వేగవంతం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో విశాఖ పరిధిలోని అప్పికొండ ప్రాంతంలో నిర్మించనున్న 100 ఎం ఎల్ డి డిసాలినేషన్ ప్లాంట్ ఏర్పాటు ప్రక్రియపై జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పల్లమరాజు, తాగునీటి విభాగం పర్యవేక్షక ఇంజనీరు కెవిఎన్ రవి, పర్యవేక్షక ఇంజనీర్ ఏడుకొండలు ,ఇతర అధికారులు, ఆంధ్ర ప్రదేశ్ అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ అసెట్ మేనేజ్మెంట్ లిమిటెడ్,(APUIAML) ఇజ్రాయెల్ కు చెందిన టెక్నాలజీస్ లిమిటెడ్ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రాథమిక అంచనాల ప్రకారం ప్లాంట్ నిర్మాణానికి రూ. 1200 కోట్లు ఖర్చు అవుతుందని, ప్లాంట్ నిర్మాణ పనులు చేపట్టాలంటే ప్రస్తుతం ప్లాంట్ కొరకు మౌలిక వసతులు, సామాగ్రి నిల్వ సదుపాయాలు, అంతర్గత రహదారుల ఏర్పాటు మొదలైన వాటికోసం సుమారు 25 ఎకరాల భూమి అవసరం అవుతుందని దీనిని పబ్లిక్ - ప్రైవేట్ పార్ట్నర్షిప్ (పి. పి. పి )కింద ఏర్పాటుకు నిర్ణయించడమైనదని ,ప్రైవేట్ సంస్థలు ఆర్థిక పెట్టుబడి పెడతాయని జీవీఎంసీ భూమి కేటాయింపు, ప్రాజెక్టు అమలుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని కమిషనర్ తెలిపారు. ఇప్పటికే అనుభవం ఉన్న ఐ. డి .ఇ టెక్నాలజీస్ ముంబైలో 400 ఎం ఎల్ డి తమిళనాడులో 60 ఎం ఎల్ డి డిసాలినేషన్ ప్లాంట్లు అభివృద్ధి చేసిందని , అలాగే ఈ ప్రాజెక్టు చేపట్టేందుకు ఐ డి ఇ టెక్నాలజీస్ లిమిటెడ్ సాంకేతిక భాగస్వామిగా వ్యవహరిస్తుందని కమిషనర్ తెలిపారు.

# మెగా డీఎస్సీతో నిరుద్యోగులకు అండగా కూటమి ప్రభుత్వం

## వి ఎం ఆర్ డి ఏ చైర్మన్



విశాఖపట్నం, ఆగస్టు 28 మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకొని అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారని వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ శ్రీ ఎం వి ప్రణవ్ గోపాల్ గారు అన్నారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్ర బాబు నాయుడు మెగా డీఎస్సీ పై తొలి సంతకం పెట్టటమే కాకుండా మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించి, వారాల వ్యవధిలో ఫలితాలు ప్రకటించడం చారిత్రకం ఘట్టమని పేర్కొన్నారు. మెగా డీఎస్సీ పరీక్ష ద్వారా ఒకేసారి 16,347 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసారని, తద్వారా రాష్ట్ర చరిత్రలోనే అతిపెద్ద రిక్రూట్మెంట్ చేపట్టారని తెలిపారు. విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయడానికి, పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చడానికి ఇదొక మైలురాయి అని తెలిపారు. ఇది కేవలం ఉద్యోగాల భర్తీ మాత్రమే కాదని , వేలాది కుటుంబాల భవిష్యత్తు నిర్మాణమని అని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వం ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి మాట తప్పింది అని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం దిగి పోయే ముందు మోసపూరిత డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగులని మోసం చేసిందని తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి చంద్రబాబు రికార్డు స్థాయిలో ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించారు అని అన్నారు. జగన్ మోహన్ రెడ్డి విద్యావ్యవస్థను నాశనం చేస్తే విద్యా శాఖ మంత్రిగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అన్ని లోపాలను సరిదిద్దుతున్నారు అని చెప్పారు. ఉపాధ్యాయులను బ్రాందీ షాపులు వద్ద నిలబెట్టిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిది అని వ్యంగ్యంగా అన్నారు. నాడు నేడు అని చెప్పుతూ వైసిపి హయాంలో పాఠశాలలను చిందరవందర చేస్తే వాటిని గాడిలో పెట్టె ప్రయత్నం విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ చేపడుతున్నారని తెలిపారు.

# ప్రైవేటుకు గేట్లు బార్లా తెరిచిన స్టీల్ యాజమాన్యం



గాజువాక ఆగస్టు 28 మేజర్ న్యూస్ :విశాఖ స్టీల్ ప్లాంట్ 46 విభాగాలుగా విడగొట్టి ప్రైవేటుకు గేట్లు బార్లా తెరిచిన స్టీల్ యాజమాన్య వైఖరిని తక్షణం మార్చుకోవాలని స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ డిమాండ్ చేశారు. గురువారం కోలకత్తాలో అఖిలభారత స్టీల్ వర్కర్స్ ఫెడరేషన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జె అయోధ్యరామ్ మాట్లాడుతూ ఇప్పటికే స్టీల్ యాజమాన్యం ప్లాంట్ పూర్తిగా ప్రైవేటీకరిసామంటే ప్రజలు తిరగబడతారని కొత్త పద్ధతిలో ప్లాంట్ లో విభాగాలను ప్రైవేటు వారికి అప్పగించే విధంగా చర్యలు చేపట్టారని ఆయన వివరించారు. యాజమాన్యం అనాలోచిత చర్యలతో ప్లాంట్లో పూర్తిగా అస్తవ్యస్తంగా తయారయిందని ఆయన అన్నారు. పూర్తిస్థాయి ఉత్పత్తి చేయడానికి అవసర మైన ముడి పదార్థాలు అందుబాటులో లేని కారణంగా పూర్తిస్థాయి ఉత్పత్తికి అనునిత్యం ఉత్పత్తికి అంతరాయం కలుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల సౌకర్యాలను పణంగా పెడుతూ సకాలంలో జీతాలు చెల్లించకుం డా యాజమాన్యం కార్మికులను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులపై కక్ష సాధింపు చర్యగా ప్రైవేటు కాంట్రాక్టు లేబర్ లను ఉపాధికి దూరం చేస్తు న్నారని అది ప్రశ్నించిన లేక కార్మిక హక్కులపై ప్రశ్నించిన క్రమశిక్షణ పేరు తో కార్మికులకు, నాయకులకు షోకాజు నోటీసులు ఇస్తున్నారని ఆయన అన్నారు. దీనికి స్పందించిన అఖిలభారత సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్ మాట్లాడుతూ మీరు ఒంటరి కాదని దేశవ్యాప్తంగా ఉన్న స్టీల్ పరిశ్రమల కార్మిక వర్గం మీకు అండగా ఉంటుందని ఆయన అన్నారు.

# ఉపముఖ్యమంత్రికి ఘనస్వాగతం నేతలు



విశాఖపట్నం ఆగస్టు 28: మేజర్ న్యూస్ : సేనతో సేనాని బహిరంగ సభకు విశాఖ నగరానికి విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను మర్యాదపూర్వకంగా విశాఖపట్నం విమానాశ్రయంలో నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌తో గురువారం కలిసి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. విశాఖలో ఈ బహిరంగ సభ నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని ఉప ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలుపుతూ సంతోషం వ్యక్తం చేశారు.

# మేయర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ట్రైనీ ఐఏఎస్ అధికారి సాహిత్



**విశాఖపట్నం, ఆగస్టు 28 మేజర్ న్యూస్ :** మహా విశాఖ పట్నం నగర పాలక సంస్థ మేయర్ పీలా శ్రీనివాస రావును అల్లూరి సీతారామ రాజు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ కె. చిరంజీవి నాగ వెంకట సాహిత్ జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని మేయర్ ఛాంబర్ లో మర్యాద పూర్వకంగా గురువారం కలిశారు. ఈ సందర్భంగా 2024 బ్యాచ్ కి చెందిన ప్రొబేషనర్ అధికారి జీవీఎంసీ అభివృద్ధి కార్యక్రమాలపై ట్రైనీ ఐఏఎస్ అధికారిగా ఆగస్టు 18 వ తేదీ నుండి 23వ తేదీ వరకు నగరంలోని పలు ప్రాజెక్టులను అధ్యయనం చేశారు. ఈ సందర్భంగా ట్రైనీ ఐఏఎస్ నగర మేయర్ ను కలిసి విశాఖ నగర లో చేపడుతున్న పలు అభివృద్ధి ప్రాజెక్టు లైన ఇంజనీరింగ్ పట్టణ ప్రణాళిక విభాగం రెవెన్యూ యు సి డి మొదలైన విభాగాల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు సమీక్షించడంతోపాటు ప్రాజెక్టులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని మేయర్ కు వివరించారు. అనంతరం నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగర ప్రజలు ఎంతో సౌమ్యం కలిగిన వారిని ఇక్కడ పనిచేసే అధికారికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని అలాగే ఇంకా మురికివాడలు, పాత నగరం, జీవీఎంసీ కొత్తగా చేపడుతున్న ప్రాజెక్టులు మొదలైనవి కూడా పరిశీలించాలని మేయర్ ట్రైనీ కలెక్టర్ కు సూచించారు.

# పి.ఎస్.సి చైర్మన్ రౌతు నాగరాజుకు ఘన సన్మానం



**ఆనందపురం, ఆగస్టు 28 (మేజర్ న్యూస్) :** వేములవలస పి.ఎస్.సి చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన రౌతు నాగరాజుకు భీమిలి, ఆనందపురం, పద్మనాభం, తగరపువలస ( బి ఏ పి టి డబ్ల్యూ. జె డబ్ల్యూ. ఏ) ప్రెస్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ మన తోటి మిత్రుడు పి.ఎస్.సి చైర్మన్‌గా ఎన్నికవ్వడం అందరికీ గర్వకారణం. రాబోయే రోజుల్లో మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆశిస్తున్నాం అన్నారు. చైర్మన్ నాగరాజు మాట్లాడుతూ సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన నాకు ఈ గొప్ప అవకాశం కల్పించిన జనసేన పార్టీ వ్యవస్థాపకులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గారికి, భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్, ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సభ్యుడు పంచకర్ల సందీప్ గారికి, జిల్లా-మండల కమిటీ నాయకులకు, అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. అని తెలిపారు. అలాగే, రైతుల అభ్యున్నతి కోసం సహకార సంఘాన్ని బలోపేతం చేస్తూ గ్రామాల్లో రైతులకు మరిన్ని లాభాలు చేకూరేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విజయ్ కుమార్, దొంతల శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, రాము, ఈశ్వర్, రాము లక్ష్మణ్, అప్పలరాజు, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# దేవుడు సేవను వ్యాపారం చేయడం దుర్మార్గమైన చర్య



## రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాస రావు

గాజువాక ఆగస్టు28 మేజర్ న్యూస్ : భక్తి పేరుతో అతిపెద్ద విగ్రహాలు ఏర్పాటు చేసి దేవుడు సేవను వ్యాపారం చేసి ప్రయోజనం పొందాలని చూడడం గౌరవప్రదమైన చర్య కాదని గాజువాక శాసనసభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. గురువారం గాజువాక పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని కానీ క్యూలైన్ పేరుతో కలెక్షన్లు, పార్కింగ్ పేరుతో కలెక్షన్లు, షాపులు మరియు అన్నదానం పేరుతో కలెక్షన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. సెక్యులర్ భావాలున్న నేను హిందువుగా వినాయకుని దర్శించుకోవాలని ఆ కార్యక్రమానికి హాజరయ్యానని ఆ నిర్వాహకులతో మాకు గాని కూటమి పార్టీలకు గాని ఎటువంటి సంబంధం లేదని తెల్చి చెప్పారు. ఇప్పటికైనా నిర్వాహకులు అధికారులు ఇచ్చే నిబంధనలు పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, 87వ కార్పొరేటర్ బోండా జగన్, 75 వ డివిజన్ ఇన్చార్జి పులి వెంకటరమణారెడ్డి, జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మొల్లి పెంటిరాజు, బిజెపి నాయకులు, టిడిపి నాయకులు సాలపు రామారావు, గంట అబ్బాయి, 75 వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ ఉరుకూటి అప్పలరాజు, ఎండి ఆఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

# మధురవాడలో దారుణం



పిఎం పాలెం ఆగస్టు 28 మేజర్ న్యూస్ : విశాఖలో పాఠాలు బోధించినవలసిన విద్య గురువులు నేడు విద్యార్థులపై సైకోలుగా మారుతున్నారు. నగరంలో ఇలాంటి కోకోల్లుగా పెరిగాయి. తాజా మధురవాడలో ఒక ప్రైవేట్ పాఠశాలలో ఉపాధ్యాయుడి అమానుష చర్య కలకలం రేపింది. గురువారం శ్రీ తనుష్ పాఠశాలలో పనిచేస్తున్న సోషల్ మాస్టర్ మోహన్, 8వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థి ని కొట్టడంతో విద్యార్థి చేయి మూడు చోట్ల విరిగిపోయింది. తీవ్ర గాయాల పాలైన బాధిత విద్యార్థిని తల్లిదండ్రులు మెడికవర్ ఆసుపత్రికి తరలించగా, వైద్యులు శస్త్రచికిత్స చేయాల్సి ఉందని తెలిపారు. పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని తల్లి దండ్రులు ఆరోపించారు. ఈ సంఘటనపై ఆగ్రహించిన తల్లిదండ్రులు, కాలనీవాసులు పాఠశాల వద్ద ఆందోళన చేపట్టారు. ఈ ఘటన పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. విద్యార్థి భవిష్యత్తు పట్ల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తూ, దోషి ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ బాలకృష్ణ తెలిపారు.

# నియోజవర్గంలో మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రధానమైన ధ్యేయం

## రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా



గాజువాక ఆగస్టు 28. గ్రేటర్ విశాఖ గాజువాక జోన్ 66వ వార్డులో జీవీఎంసీ నిధులు సుమారు రెండు కోట్ల ఎనభై లక్షల తో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు విచ్చేసి శంకుస్థాపనలు చేశారు. అజీమాబాద్ సున్నీ జామా మసీదు వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన జరిగినది. శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ 66వ వార్డులో సీసీ రోడ్లు, సిసి డ్రైనేజీలు, సీసీ కల్వర్టులకు రెండు కోట్ల 85 లక్షలతో పర్కులు పెట్టడం జరిగిందని అలాగే గాజువాకలో అతి పురాతనమైన అజీమాబాద్ సున్నీ జామా మసీదు పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి తో మాట్లాడి ప్రత్యేకమైన నిధులు తీసుకొస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇవే కాకుండా 66 వార్డులో ఇంకేమైనా పనులు పెండింగ్లో ఉంటే అవి కూడా తప్పకుండా పరిష్కరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో 66 వార్డ్ కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్, గాజువాక నియోజకవర్గం సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, 66 వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ, వార్డు అధ్యక్షులు గోమాడ వాసు, వార్డు కార్యదర్శి ఎండి ముర్తజ, వార్డు మైనార్టీ నాయకులు అన్సర్ వల్లి, మోతి, చెరుకూరి నాగేశ్వరరావు, వార్డు కార్యదర్శి సాయి రాం, లక్ష్మణరావు, బుజ్జి, లతా, మున్వర్ అన్వర్, ఇమామ్ మౌలాలి మదిన వల్లి ఖాన్, జి సత్యనారాయణ, పవన్ కుమార్, రమణ, మిశ్రా,జీవీ ఎం సీ డిఈ, ఏఈ పాల్గొన్నారు. కూటమి నాయ కులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# పొడుగు పాలెంలో 447 స్మార్ట్ కార్డుల పంపిణీ



ఆనందపురం ఆగస్టు28 మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డు దారులకు బదులుగా నూతన స్మార్ట్ కార్డులను అందజేస్తోంది. ఈ క్రమంలో పొడుగు పాలెం గ్రామంలోని డిపో నంబర్-4లో 447 స్మార్ట్ కార్డులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం దుకాణదారుడు ఎర్ల పోలీసు రమణ ఆధ్వర్యంలో నిర్వహించగా, ఎంపీటీసీ బంటుబిల్లి అప్పలస్వామి చేతుల మీదుగా కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా అప్పలస్వామి మాట్లాడుతూ, "కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హులైన కుటుంబానికి చేరేలా అందరం కృషి చేయాలి" అని సూచించారు. కార్యక్రమంలో కర్రోతు సత్య నారాయణ, బంటుబిల్లి అప్పారావు, బంటుబిల్లి లక్ష్మణరావు, లండ వెంకట రమణ, చందక రమణ, బి. బాబ్జి రావు, బి. బంగారాజు పాల్గొన్నారు.

# అగ్ని బాధిత కుటుంబానికి ప్రభుత్వం సాయం

## చెక్కును అందజేసిన ఎమ్మెల్యే వెలగపూడి



ఆరిలోవ, ఆగస్టు 28, మేజర్ న్యూస్ : విశాఖ ఫిషింగ్ హార్బర్ వద్ద వెల్డింగ్ షాప్ లో జరిగిన గ్యాస్ సిలెండర్ పేలుడు జరిగిన అగ్ని ప్రమాదంలో విశాఖ తూర్పు 12 వవార్డు ఆరిలోవ రాజీవ నగర్ లోనివాసవాసముంటున్న తాండ్రంగి సన్యాసిరావు(40)మరణించారు. అతని భార్య, తాండ్రంగి సంతోషినకు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం10లక్షలు రూపాయలు చెక్ను శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, రూరల్ తహసీల్దార్ పాల్ కిరణ్ ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ బాబు మాట్లాడుతూ మరణించిన సన్యాసిరావు టీడీపీ సభ్యత్వం తీసుకున్నందున పార్టీ ద్వారా త్వరలోనే 5లక్షలు రూపాయలు అందజేశామని అన్నారు. వారి పిల్లలు చదువు కు సహాయం చేయమని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే ను కోరగా స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి సహాయం చేయుటకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు, వార్డు అధ్యక్షులు గాడి సత్యం, వార్డు ఇంచార్జి ఒమ్మి అప్పలరాజు, పార్లమెంట్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి పోలరావు, పార్లమెంట్ కమిటీ, జిల్లా కార్యదర్శి ఏడువాక సన్యాసి రావు, గోపల్లి రామకృష్ణ, రాపర్తి గణపతి, స్థానిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శిగా స్టాలిన్



గాజువాక , ఆగస్టు 28. ఒంగోలు నగరం లో ఈ నెల 23 నుంచి మూడు రోజుల పాటు జరిగిన సిపిఐ రాష్ట్ర 28 వ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శిగా ఏ.జె. స్టాలిన్ ఏక గ్రీవంగా ఎన్నిక కావడం పట్ల సిపిఐ జిల్లా సమితి సభ్యులు జి.ఆనంద్ హర్షం వ్యక్తం చేసారు. ఏ.జె.స్టాలిన్ జి.వి.ఎం సి సిపిఐ ఫ్లోర్ లీడర్ గా, 72 వ వార్డు కార్పొరేటర్ గా ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నారని అన్నారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ నేతగా ప్రజల పక్షాన నిరంతరం పోరు సాగిస్తున్నారని అన్నారు . స్టాలిన్ సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా స్టాలిన్ ను సీపీఐ నేత ఆనంద్ శాలువాతో ఘనంగా సత్కరించారు.

# విద్యుత్ అమరుల స్ఫూర్తితో పోరాడదాం-వామపక్షాల ప్రతిజ్ఞ



పిఎం పాలెం ఆగస్టు 28 మేజర్ న్యూస్ : ప్రజల పక్షాన ధైర్య సాహసాలతో పోరాడి అసువులు బాసిన అమరులు బాలస్వామి,విష్ణువర్ధన్ రెడ్డి, రామకృష్ణ ల 25 వ వర్ధంతి సందర్భంగా వామపక్ష పార్టీల పిలుపు మేరకు మధురవాడ జోనల్ కార్యాలయం దరి అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అమరుల చిత్రపటానికి సిపిఎం నాయకులు ఏ గురుమూర్తి రెడ్డి పువల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం నాయకులు డీ అప్పలరాజు మాట్లాడుతూ అప్పటి టీడీపీ ప్రభుత్వం పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంకుశ పాలనకు బలైన విష్ణువర్ధన్ రెడ్డి,బాలస్వామి, రామకృష్ణల త్యాగాలు వృధా కానివ్వమని అన్నారు. అప్పుడు ఏవైతే విద్యుత్ సంస్కరణలు, ప్రైవేటి కరణ విధానాలు అవలంబిస్తున్నారు అవే విధానాలు అమలు చేస్తున్నారని అన్నారు. సామాన్య ప్రజలను దోపిడీ చేసే కుట్రలు మానుకోవడం మంచిదని హితవు పలికారు. ఏ పోరాటం వలన అధికారానికి దూరమయ్యారో అటువంటి పోరాటం పునరావృతం కాకుండా చూసుకో వలసిన అవసరం ఇప్పుడు ఉందని తెలియ చేసారు. కూటమి పాలకులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మరిచి విద్యుత్ ప్రీ పేయిడ్ స్మార్ట్ మీటర్లు కు మార్చి, అదాని దోపిడికి ప్రజలను బలి చేయాలని చూస్తున్నారని తెలియ చేసారు. విద్యుత్ భారాలు ప్రజలపై వేయబోమని హామీ ఇచ్చిన పాలకులు గడిచిన 14 నెలలలో 15,486 కోట్లు భారాలు వేశారని అన్నారు. అంతే కాకుండా రానున్న రోజులలో మరో 12,707 కోట్లు భారాలు వేయడానికి ప్రభుత్వం ప్రతి పాదనలు సిద్ధం చేయిస్తుందని తెలియ చేసారు. ఇది ప్రజలను వంచించి మోసం చేయడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యుత్ స్మార్ట్ మీటర్లు, విద్యుత్ చార్జీల నుండి మనల్ని మనం కాపాడు కోవడం కోసం 25 సంవత్సరాల క్రితం జరిగిన పోరాటం పునరావృతం చేయవలసి ఉందని తెలియ చేసారు. ప్రజలు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించడమే కాదని, వాటిని అడ్డుకోవాలని కోరారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పీ రాజు కుమార్,బి భారతి,కే రాము,డీ కొండమ్మ, ఏ లక్ష్మణ,సిహెచ్ శేష బాబు,ఎస్ పైడితల్లి తదితరులు పాల్గొన్నారు.

# 13 వవార్డు రామాలయంలో అన్నదానం



ఆరిలోవ, ఆగస్టు28, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 13వ వార్డు లో గల సెక్టర్ 4 వెర్నిదుర్గా నగర్ రామాలయంలో సాయి బాబా యలాంకుల నరసింహ ప్రసాద్ భారతి దంపతుల ధనసహాయం తో అన్నదాన ప్రసాదాన్ని ఏర్పాటు చేసినట్లు సంఘం అధ్యక్షులు పి ఐ బాలరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన గౌరవ అధ్యక్షులు తూరకపూడి బాలస్వామి, అధ్యక్షులు పి ఐ బాలరాజు చేతుల మీదుగా ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ గురుమూర్తి, కార్యదర్శి పి. మహేష్ , సహాయ కోశాధికారి బండి జ్యోతి, మహిళా సహాయకులు బూసి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## "బస్సు సౌకర్యం కల్పించరూ"



**పాలకొండ, ఆగస్టు 28,మేజర్ న్యూస్ :** పాలకొండ డిపో పరిధిలో గల సీతంపేట మండలం పూతిక వలస మరియు శంభం ప్రాంతాలకు తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలని పాలకొండ డిపో మేనేజర్‌ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు గిరిజన సలహా మండలి సభ్యురాలు తేజోవతి కలిసి వినతి పత్రం ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం గిరిజన గ్రామాల్లో కూడా అమలు జరగాలంటే అత్యధికంగా గిరిజనులు నివసిస్తున్న ఈ రెండు ప్రాంతాలలో తప్పనిసరిగా బస్సు సౌకర్యం కల్పించాలి. సీతంపేట గిరిజన గ్రామాల పర్యటనలో ఈ సమస్యను నా దృష్టికి వచ్చింది. తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని విన్నవించడం జరిగింది. డిపో మేనేజర్ స్పందిస్తూ ఈ రెండు ప్రాంతాలకు అనగా పూతిక వలస మరియు శంభం తప్పకుండా బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు.




## ఆరోగ్య కేంద్రాల్లో స్వచ్ఛతపై దృష్టి : ఎన్.సి.డి పిఓ డాక్టర్ జగన్మోహన్



**సీతానగరం, ఆగస్టు28 మేజర్ న్యూస్ :** ఆరోగ్య కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుతూ రోగులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని ఎన్.సి.డి పిఓ,స్వచ్ఛఆంధ్ర నోడల్ అధికారి డాక్టర్ టి.జగన్ మోహనరావు సూచించారు. పెదంకలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. స్వచ్ఛఆంధ్రలో బాగంగా ఆసుపత్రిలో స్వచ్ఛతా ప్రమాణాలు పాటిస్తున్న తీరుపై పరిశీలించారు. ముందుగా అక్కడకు వైద్య పరీక్షల కొరకు వచ్చిన రోగులతో ఆయన మాట్లాడి ఆరోగ్య స్థితి పరిశీలించారు.జ్వర లక్షణాలతో వచ్చిన ఒక పాపకు ల్యాబ్ టెక్నీషియన్ చే నిర్ధారణ పరీక్షలు చేయించారు.ఓపి రికార్డు తనిఖీ చేశారు.కుక్క కాటుతో చికిత్స కోసం ఎవరైనా వస్తున్నారా,ఏఆర్.వి మరియు పాముకాటు చికిత్స కొరకు ఏఎస్.వి ఇంజక్షన్ల లభ్యతపై పరిశీలించారు.అనంతరం ఆసుపత్రి ఆవరణ పరిశీలించి,నిర్దేశించిన చెక్ లిస్ట్ ప్రకారం తనిఖీ చేశారు. బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ,కలర్ కోడ్ బిన్స్,స్టోరేజ్ గదులు, బిఎండబ్ల్యూ నిర్వహణ రికార్డు, పిహెచ్సీ గదులు,టాయిలెట్ల శుభ్రతా తీరు,నీటి లభ్యత,పరిశుభ్రతకు సంబంధించిన గోడ పత్రికల ప్రదర్శన,క్లీనింగ్ చెక్ లిస్ట్ రికార్డు నిర్వహణ,ఫిర్యాదుల పెట్టె, ఆసుపత్రి ప్రాంగణం తదితర అంశాల్లో నిశితంగా పరిశీలించి వివరాలు నమోదు చేశారు. పిహెచ్సీలో సిబ్బంది అన్ని వేళలా అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి పెద్దింటి. రమ్యసాయి,సూపర్వైజర్ గోపాలరావు,వైద్య సిబ్బంది ఉన్నారు.

## పెద్ద గెడ్డ జలాశయంలో వ్యక్తి గల్లంతు : గాలింపు చర్యలు చేపడుతున్న పోలీసులు







**పాచిపెంట, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** పెద్ద గెడ్డ జలాశయంలో 27వ తేదీ బుధవారం ఒక వ్యక్తి గల్లంతు అయిన సంఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాలు ప్రకారం పాచిపెంట మండలం , కోటికి పెంట పంచాయతీ కోడికాల వలస గ్రామానికి చెందిన జన్ని బాలరాజు (వయసు 37 సంవత్సరాలు) ఈయన వృత్తి రీత్య చేపల వేటకు పెద్దగడ్డ జలాశయానికి వెళుతూ ఉంటాడు. ఎప్పట్లాగే అదేవిధంగా బుధవారం 27వ తేదీన ఉదయం కూడా చేపలు వేటకు జలాశయం కి వెళ్ళగా అక్కడ చేపల వేట సమయంలో ప్రమాదవశాత్తు జలాశయంలో పడిపోవడం జరిగిందని ఆయా గ్రామానికి చెందిన పలువురు స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో స్థానిక ఎస్సై కే వెంకట సురేష్ ఆధ్వర్యంలో గజ ఈతగాలను తెప్పించి గాలింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే పోలీసుల వద్ద ఉన్న డ్రోన్ సహాయంతో కూడా జలాశయంలో వెతకడం జరిగిందని తెలిపారు. ఈ గాలింపు చర్యల్లో అగ్నిమాపక సిబ్బంది పాల్గొనడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతానికైతే గల్లంతైన వ్యక్తి ఆచూకీ లభించకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై కే వెంకట సురేష్ విలేకరులకు తెలియజేశారు.

## వాడవాడలా కొనసాగుతున్న బొజ్జ గణపయ్య ఉత్సవాలు



**సీతానగరం, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** మండలంలోని అన్ని గ్రామాల్లోనూ, వాడవాడల్లో, వీధివీధిలో, ప్రధానకూడల్లవద్ద, రామ మందిరాల్లోను వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం ప్రారంభమైన ఈఉత్సవాలు మూడురోజులు, ఐదు రోజులు, తొమ్మిదిరోజులు పాటు భక్తిశ్రద్ధలతో చేయడం సర్వత్రా కనిపిస్తుంది. అన్నిగ్రామాల్లో యువత ఆధ్వర్యంలో ఎక్కువగా బొజ్జ గణపయ్య ఉత్సవాలు జరగడం గమనారు. సాంస్కృతిక కార్యక్రమాలతో, డెక్ లతో, పటాస్ సామాగ్రితో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అనుపోవత్సవ కార్యక్రమం ఏర్పాటు చేస్తూ ఈ ఈ సందర్భంగా అన్నసంతర్పణ కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. హిందువులంతా తొలిపండుగగా వినాయక చవితిని భావిస్తారు. ఈపండగ తర్వాతే పండగన్ని వరుసగా వస్తాయని అర్చకులు, పూజారులు తెలిపారు. ఇదే ఇలా ఉండగా సీతానగరం మండల కేంద్రంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణంలోనూ, ప్రధాన రహదారిలో వెలమ వారి వీధులను, సుంకర వీధిలోను, కుమ్మరవీదిలో, మెట్టు వీధిలో, గూడెంవీదిలో, పెదబోగిలలో, అప్పయ్యపేట,బుడ్డిపేటలలో అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. పోటా పోటీగా విగ్రహాలను పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. విగ్రహాలు ఏర్పాటుచేసిన మండపాల వద్ద అలంకరణ అందరిని ఆకట్టుకుంటుంది.

పూజలు చేసే వినాయక విగ్రహాలతో పాటు ఆరుబయట ఏర్పాటు చేసిన విగ్రహాలు సైతం అందరిని ఆకట్టుకుంటున్నాయి. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళలో ప్రత్యేకపూజలు నిర్వహిస్తున్నారు. వినాయక చవితి ఉత్సవాలకు మండలంలోని అన్ని గ్రామాల్లోని కమిటీలు సింగిల్ విండో పద్ధతిద్వారా పోలీసుల అనుమతులు కూడా పొందినట్లు ఎస్సై రాజేష్ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గ్రామాల్లోని సచివాలయ మహిళా పోలీసులు, పోలీస్ సిబ్బందిపాటు పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. వినాయకుని అనుపోత్సవ సందర్భంగా ప్రత్యేక బందోబస్తును కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఉపాధి ఏపీవోగా ఈశ్వరమ్మ బాధ్యతలు స్వీకరణ

**ఎంపీడీవో జి.పైడితల్లిని కలిసిన ఏపీవో**

**ఉపాధి సమస్యలు పరిష్కారానికి చర్యలు**

**పాలకొండ నుంచి బదిలీపై వచ్చిన ఏపీవో ఈశ్వరమ్మ**



**గరుగుబిల్లి, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** మండల ఉపాధి హామీ పథకం ఏపిఓగా మామిడి ఈశ్వ రమ్మ గురువారం బాధ్యతలు స్వీకరించారు.ఇంతవరకు మండల ఉపాధి హామీ పథకం ఏపీవోగా పనిచేసిన మండల గౌరీనాథ్‌కు పాలకొండ మండల ఏపీఓగా జిల్లా డుమా అధికారులు బదిలీ చేశారు. ఈనేపథ్యంలో పాలకొండ ఏపీఓగా పనిచేస్తున్న మామిడి ఈశ్వరమ్మను గరుగుబిల్లి మండల ఏపీఓగా జిల్లా డుమా అధికారులు నియమించడం జరిగింది.మండలం ఉపాధి హామీ పథకం నూతన ఏపీఓగా బాధ్యతలు స్వీకరించిన ఈశ్వరమ్మ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడి తల్లిని ఎంపీడీవో కార్యాలయంలో కలిశారు.అనంతరం ఏపీవో ఈశ్వరమ్మ మాట్లాడుతూ మండలంలో ఉపాధి హామీ పథకంకు సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథ కంకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే తనకు తెలియజేస్తే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.

## డ్రాయింగ్ టీచర్‌ను అభినందించిన జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

**– కలెక్టర్ చిత్రపటాన్ని బహుమతిగా అందించిన శ్రీనివాసరావు**



**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 28 (మేజర్ న్యూస్) :** జిఎం వలస మండలం, రావాడ రాంభద్రపురం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో డ్రాయింగ్ టీచర్గా విధులు నిర్వహిస్తున్న రుగడ శ్రీనివాసరావును జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అభినందించారు. జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ చిత్రపటాన్ని స్వయంగా గీసి ఆయనకు అందించిన సందర్భంగా శ్రీనివాసరావును ప్రత్యేకంగా అభినందించారు. శ్రీనివాసరావు గతంలో పలు జిల్లా కలెక్టర్ల చిత్రపటాలను, దేశభక్తి వీరుల చిత్రపటాలను, స్వాతంత్ర ఉద్యమంలో అమరులైన ప్రముఖుల చిత్రపటాలను అత్యంత సుందరంగా వేసి పలువురును ఆకర్షించుకున్నారు. ఆయన విధులు నిర్వహిస్తున్న పాఠశాలల ప్రహరీ గోడల పైన, పాఠశాల లోపల తరగతుగదులోనూ పలు చిత్రపటాలను సుందరంగా వేసి విద్యార్థులనే కాకుండా ఉపాధ్యాయులను ప్రజలను ఆకర్షింప చేశారు. రూగడ శ్రీనివాసరావుకు పలు అవార్డులు కూడా వచ్చాయి. శ్రీనివాసరావు స్వగ్రామం గరుగుబిల్లి మండలం రావివలస గ్రామము. శ్రీనివాసరావు చిన్నప్పటి నుండి చిత్రలేఖనంపై ఆసక్తిని కనబరుచుకొని డ్రాయింగ్ టీచర్గా విధులు నిర్వహిస్తున్నారు.

# మండలస్థాయి నేత ఛీప్ పాలి ట్రిక్స్..!

**- రైతుల ఇక్కట్లతో యూరియా రాజకీయం - యూరియాతో తాయిలాలు ప్రకటిస్తున్న వైనం**
**- మరోపక్క ప్రైవేట్ ఎరువుల డీలర్ల ఇష్టారాజ్యం - అధికారుల అండతో బహిరంగంగా దందా**



**మెరకముడిదాం ఆగస్టు 28 మేజర్ న్యూస్ :** ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో ఎరువులు దొరక్క రైతులు రోడ్డెక్కుతుంటే, మండల నాయకుడొకరు అదే యూరియాను రైతులుకు ఎరగా చూపించి, రండి బాబూ రండి, ఆ సర్పంచ్ ను ఓడించండి. ఏమి కావాలో కోరుకోండి. నా వర్గంలో చేరండి. నచ్చినంత యూరియా పెట్టుకెళ్లండి అంటూ స్లోగన్లు ఇస్తున్నారు. అధిష్టానం వద్దకు మిమ్ములను తీసుకు వెళ్తాను అవసరం ఉన్నవీ, లేనివి ఏది కావలిస్తే అది చేయిస్తాను అంటూ ఒక పంచాయితీ ఓటర్లకు యూరియా తాయిలాలు ప్రకటించిన విషయం ఆ సొసైటీ పరిదిలో బయటకు పొక్కింది. ఇది తెలిసిన రైతులు ఆయన ధోరణిపై తీవ్రంగా మండిపడుతున్నారు. వర్గ రాజకీయాల కోసం రైతులను పణంగా పెడతారా? ఇవేం పాలి ట్రిక్స్ అంటూ విమర్శలు చేస్తున్నారు. ప్రజాభిమానంతో బలాన్ని పెంచుకోవాలిగాని, ఇటువంటి రాజకీయాలు చేయడమేంటని దుయ్యబడుతు న్నారు. బలవంతపు తాయిలాలతో ఎంతమందిని ఆకట్టుకోగలరని సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఈనేపథ్యంలోనే ఆ నాయకుని ప్రలోభాలను ఆ రైతులు తిరస్కరించారని విశ్వసనీయ సమాచారం. చిత్తశుద్ధి ఉంటే మాకు ఇస్తామంటున్న యూరియా ఆ సొసైటీ పరిదిలో ఉన్న ఏడు పంచాయితీల రైతులకు పంచి పెట్టండని సలహా ఇచ్చారని తెలిసింది. ఇదిలా ఉండగా వ్యవసాయ అధికారులు రైతులకు ఎరువుల అందించడం మానేసి, ప్రైవేటు ఫెర్టిలైజర్ షాపు యజమానుల తరపున వకాల్తా పుచ్చుకున్నట్టుగా వారి తరపున వీరే ప్రకటనలు ఇవ్వటం రైతులను తీవ్ర ఆగ్రహానికి గురిచేస్తోంది. తూతూ మంత్రపు తనిఖీలతో రైతులను మభ్యపెడుతున్న తీరుపై ధ్వజమెత్తుతున్నారు. ఖరీఫ్ సాగుకు సంబంధించి రైతులు ఒక పక్క ఆగచాట్లు పడుతుంటే, మరో పక్క వ్యవసాయ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని కన్నెర్ర చేస్తున్నారు. మంగళవారం గరుగుబిల్లిలో ఎరువులు కోసం జరిగిన తోపులాటే ఇందుకు నిదర్శనం. మొదట్లో పీఏసీఎస్ లకు పూర్తి స్థాయిలో ఎరువులు తెప్పించి, నాయకులను సంతృప్తి పరచిన వ్యవసాయ అధికారులు మండలంలోని 18 రైతుసేవా కేంద్రాల్లో రెండు, మూడు కేంద్రాలకు తప్ప మిగిలిన వాటికి శఠగోపం పెట్టేశారు. మొక్కుబడి తంతుగా ఎరువులు తెచ్చి మమ అని పించారు. ప్రైవేట్ డీలర్లకు మాత్రం నిత్యం ఎరువులు సరఫరా జరిగేలా చూడడంలో లోగుట్టు ఏమిటో వారికే తెలియాలి. రైతు సేవా కేంద్రాలకు రాని యూరియా ప్రైవేటు ఫెర్టిలైజర్స్ కు ఎలా వస్తోందో దానివెనుక కిటుకు ఏమిటో చెప్పాలని రైతాంగం వ్యాఖ్యానిస్తోంది. దొంగ చాటుగా ఒక్కో బస్తా దాదాపు 600,700 వరకూ దారిమళ్లించినట్టు రైతులు అనుమానిస్తున్నారు. దారి మళ్లించిన సమయంలో ఎవరికీ చెప్పబోమని మాట తీసుకున్న తర్వాతనే ఇస్తున్నట్లు చెబుతున్నారు. ఈ విషయం వ్యవసాయ అధికారులకు తెలిసినప్పటికీ షాపుల యజమానుల సేవలో తరిస్తున్నారని అన్నదాతలు ఆక్రోశిస్తున్నారు. ఈ క్రమంలో వ్యవసాయ అధికారుల తీరుపై బాధిత రైతులు విరుచుకుపడుతున్నారు. ఎరువుల కోసం వ్యవసాయ అధికారులను రైతులు సంప్రదిస్తే " ఇండెంట్ పెట్టాం, ఎరువులు వస్తాయి, వచ్చినపుడు సమాచారం పంపిస్తామని నిస్సిగ్గుగా రొటీన్ డైలాగ్ ను వల్లిస్తున్నారని రైతన్నలు దుమ్మెత్తి పోస్తున్నారు. వరి నాట్లు వేసిన నుండి ఇప్పటివరకూ అదే పాట పాడుతున్నారని చెబుతున్నారు. మరోవైపు, పేరుగొప్ప ప్రజా ప్రతినిధులు మాత్రం కొత్తగా ఎన్నికైన పీఏసీయస్ పాలకవర్గాల ద్వారా మొదట్లోనే సర్దేసుకుని స్టాకు వేసుకున్నారు. ఆ విధంగా నిల్వచేసిన యూరియాతోనో, ఏమో ఒక నాయకుడు ఇప్పుడు రాజకీయం చేస్తున్నాడన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండల స్థాయి నాయుకుడొకరు యూరియాతో "చీప్ పాలి ట్రిక్స్ నడుపుతుండటం గమనార్హం. ఆ పిఏసియస్ పరిధిలో ఉన్న ఒక పంచాయితీ సర్పంచ్ తనకు అవమానం జరిగిందని టిడిపి పార్టీకి ఇటీవల చాలెంజ్ విసిరిన విషయం పాఠకులకు తెలిసిందే. సర్పంచ్‌ను రాజకీయంగా దెబ్బకొట్టేందుకు, యూరియాను అడ్డుపెట్టుకుని ఎరువుల తాయిలాలు ప్రకటిస్తున్నట్టు గుస గుసలు వినిపిస్తున్నాయి. నా వర్గంలో చేరితే అడిగినవీ, అడగనవీ అన్నీ ఇచ్చేస్తాను అంటూ ప్రలోభాలకు గురిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయం ఇప్పుడు ఆ పిఏసియస్ పరిధిలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏపార్టీలో ఉంటే ఆపార్టీలో వర్గ రాజకీయాలు చేస్తూ ఆపార్టీకి నష్టం కలిగిస్తూ, ఆపార్టీ పెద్దలకు తలనొప్పులు తెచ్చే ఈ నాయకుడు ఏ ఎన్నికలు లేని ఈ సమయంలోనే ఇటువంటి తాయిలాలకు తెరతీస్తే, వచ్చే స్థానిక ఎన్నికల్లో ఇంకెలాంటి చీప్ ట్రిక్స్ చేయనున్నారోనని రాజకీయ విశ్లేషకులు సైతం ముక్కున వేలేసికుంటున్నారు.

## వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు



**బాడంగి, ఆగష్టు 28, మేజర్ న్యూస్ :** మండల వ్యాప్తంగా బుధవారం వినాయక చవితిని భక్తి శ్రద్ధలతో ప్రజలు జరుపుకున్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల భాగంగా వాడవాడలా మండపాలలో గణనాధుడు వివిధ అలంకరణలతో కొలువుదీరాడు. దేశవ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో జరిగే ఈ ఉత్సవాలు తొమ్మిది రోజుల పాటు పండుగ వాతావరణాన్ని నింపుతాయి. చిన్నా పెద్దా అందరూ ఉత్సాహంగా పాల్గొని భక్తి శ్రద్ధలతో పూజలు, నిమజ్జనాలు నిర్వహిస్తారు. ఈసారి ప్రభుత్వం మండపాలకు ఉచిత విద్యుత్ అందించడంతో విద్యుద్దీపాలతో మండపాలు దేదీప్యమానంగా వెలిగిపోతున్నాయి. వినాయకుని పూజల ద్వారా సర్వవిఘ్నాలు తొలగి ఆశీస్సులు లభిస్తాయని భక్తుల నమ్మకం. ఎరుకులపాకల గ్రామంలో జరిగిన వినాయక పూజల్లో టిడిపి ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ గజరాయుని వలస ఎంపిటిసి పాలవలస గౌరు, సర్పంచ్ పాలవలస పార్వతి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజల విఘ్నాలు తొలగిపోయి ప్రజలంతా సిరి సంపదలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుతూ విఘ్నేశ్వరుని పూజించినట్లు వారు తెలిపారు ఈ సందర్భంగా వారు ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## బాబు షూరిటీ-మోసం గ్యారంటీ కార్యక్రమంలో
# ప్రజల నుంచి అనూహ్య స్పందన

**- మాజీ ఎమ్మెల్యే శంభంగి**



**బొబ్బిలి, ఆగష్టు 28, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలు అమలు చేసే వరకు నిలదీస్తాం అని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు పట్టణం లో గురువారం 17 వ వార్డు లో బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే శంభంగి పాల్గొన్నారు. పట్టణంలో వైసీపీ నాయకులతో కలిసి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు చేస్తూ ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు గారు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణరావు, వార్డు ఇంచార్జ్ గుణాన శ్రీరామూర్తి, జిల్లా ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ అన్వర్ భాషా, వివిధ వార్డు ఇంచార్జ్‌లు, వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శివాలయ నిర్మాణానికి ధీర ఫౌండేషన్ విరాళం



**చీపురుపల్లి ఆగష్టు 28 మేజర్ న్యూస్ :** మండలంలోని పుర్రేయవలస గ్రామంలో శివాలయం నిర్మాణానికి ధీరా ఫౌండేషన్ అధినేత, వైసీపీ యువ నేత డాక్టర్ బొత్స సందీప్ రూ.90 వేలు ఆర్థిక సాయం చేశారు. రూ.90 వేలు చెక్కును ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ లక్ష్మీ అందించారు. ఆలయ నిర్మాణానికి ఆర్ధిక సహాయం చేయడం పట్ల ఆ గ్రామ ప్రజలు సందీప్, ఝాన్సీ లక్ష్మీలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బొబ్బిలి 30వ వార్డులో
## విద్యుత్ చార్జీల వ్యతిరేకంగా ప్రతిజ్ఞ : సిపిఎం




**బొబ్బిలి, ఆగష్టు 28, మేజర్ న్యూస్ :** బొబ్బిలి 30 వ వార్డులో కరెంటు చార్జీలు భారాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేస్తున్న పిపిఎం పార్టీ నాయకులు బి. యుగంధర్, యం. ప్రసాదు జె. ఏడుకొండలు వీధి ప్రజలు పాల్గొన్నారు. ఆగస్టు 28, 2000 సంవత్సరం విద్యుత్తు చార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో అసువులు బాసిన అమరవీరుల 25వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పిస్తూ చేస్తున్న ప్రతిజ్ఞ చేశారు. విద్యుత్తు ఉద్యమం అమరవీరులారా ! ఉమ్మడి రాష్ట్రంలో ప్రపంచ బ్యాంకు ఆదేశిత ప్రభుత్వ విధానాల వ్యతిరేక పోరాటంలో ప్రజల కోసం తృణప్రాయంగా ప్రాణాలర్పించిన మీకు మా విప్లవ జోహార్లు. మీ త్యాగాలను వృధా కానివ్వమని మీరు చూపిన సమరశీల బాటలో రాష్ట్రంలో ప్రస్తుత ప్రభుత్వం కొనసాగిస్తున్న మోడీ, ఆదాని అనుకూల విద్యుత్తు సంస్కరణలు పెంచిన విద్యుత్తు చార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీలు స్మార్ట్ మీటర్లు తదితర ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడుతామని ప్రతిజ్ఞ చేస్తున్నాం.

## మామిడి పంటలపైన రైతులకు శిక్షణ కార్యక్రమం

**- పెరుమాలి రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు**



**తెర్లాం, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** పెరుమాలి రైతు భరోసా కేంద్రంలో మామిడి పంటల పైన రైతులకు శిక్షణ కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు గురువారం ఉద్యానవన శాఖ శాస్త్ర ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ రాధా రాణి ముఖ్యఅతిథిగా విచ్చేశారు రామభద్రపురం ఉద్యానవన శాఖ అధికారి మోహన కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మామిడి పంట యాజమాన్యంలో భాగంగా ఎరువులు వంటి చర్యలు రైతులు విధిగా పాటించాలన్నారు మామిడి సాగు ప్రస్తుతం ఆచరణలో ఉన్న పద్ధతులపై ప్రతి ఒక్క రైతు అవగాహన కలిగి ఉండాలన్నారు అదేవిధంగా జిల్లా ఉద్యాన అధికారి సిహెచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉద్యానశాఖ ద్వారా ప్రభుత్వ అందిస్తున్న పథకాలు రాయితీలు, సద్విని చేసుకోవాలన్నారు జిల్లాలో క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రాం కింద మామిడి పంట ఎంపికైనందున ంగా ఇకనుంచి మామిడి కు సంబంధించి విలుగుదారిత ఉత్పత్తులు మార్కెటింగ్ మౌలిక సదుపాయాలు వంటి పరిశ్రమలు మున్ముందు రాబోతున్న అన్నారు అందుకు మామిడి రైతులు కి మంచి ఆర్థిక ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు వారితో పాటు వైస్ఎంపీపీ చేపేన సత్యనారాయణ వైస్ ఎంపీపీ ప్రతినిధి పెనుమత్స అప్పలరాజు సర్పంచ్ ప్రతినిధి సాగిరాజు అప్పల నరసింహరాజు పనుకు వలస సర్పంచ్ చందక సత్యనారాయణ గోపాల వలస సర్పంచి ప్రతినిధి జీ వెంకట్రావు లు హాజరు కాగా ఉద్యానవన శాఖ సహాయకులు మామిడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెర్లాంలో ఘనంగా గణపతి పూజలు

### – అంగ రంగ వైభవంగా మండపాలు



**తెర్లాం, ఆగస్టు 28 (మేజర్ న్యూస్) :** వినాయక చవితి సందర్భంగా మండలంలో గల అన్ని గ్రామాల్లో గణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. పెరుమాలి తెర్లాం పాముల వలస కాగాం ఆమిటి నంద బలగ కూనాయా వలస ఎం.ఆర్.అగ్రహారం వెలగ వలస తదితర గ్రామాల్లో మండపాలు ఏర్పాటుచేసి 5నుంచి 10 అడుగుల వరకు గల విగ్రహాలు ఏర్పాటు చేసి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ముఖ్యంగా ప్రతీ ఇంటా బొమ్మలు కొలువుదీరి చిన్నారుల సైతం గణనాథుని భక్తి ప్రవత్తులతో పూజించి తరించారు. గణపతి ఇష్టమైన కుడుములు ఉండ్రాళ్ళు వడపప్పు పానకం నైవేద్యం పెట్టే మనసులో కోరిన కోర్కెలు తీర్చాలని మనసారా వేడుకున్నారు. ఈ ఏడాది పోలిసువారు ఎక్కడ ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం వలన ఎలాంటి ప్రమాదాలు గురికాకుండా కచ్చితమైన ఆంక్షలు విధించిడం వలన మంచిగా పండగ జరుపుకోవడం ఆనంద దాయకం. ఈ విషయంలో పోలీసు అధికారులకు అభినందనలు తెలియజేయడంలో ఏమాత్రం సందేహం లేదు. వారి కఠిన మైన నిబంధనలు సంతోషంగా జరుపుకోవడానికి కారణం.

## డా.పెద్దింటి ముకుందరావుకు డా.సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక



**విజయనగరం టౌన్, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వ విద్యాలయం శ్రీకాకుళం ప్రాంగణం తెలుగు శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా మరియు ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్గా పని చేస్తున్న డా. పెద్దింటి ముకుందరావు కు డా.సర్వేపల్లి రాధాకృష్ణ జాతీయ ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేసినట్లు ఎస్.పి.ఎల్.టి.వో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డా.కె.ఎస్ లక్ష్మణరావు రాష్ట్ర అధ్యక్షుడు డా.నాగయ్య ఓ ప్రకటనలో తెలిపారు. దక్షిణాది రాష్ట్రాల్లో అత్యంత ప్రతిభా వంతులైన, వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారిలో తనను ఎంపిక చేయటం ఆనందంగా ఉందని, తెలుగు భాషా సాహిత్యాలకు మరియు 8 ఏళ్ళు ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్గా, కోఆర్డినేటర్గా విశిష్ట సేవలు అందించినందుకు గాను ఈ అవార్డు అందుకోనున్నట్లు డా.ముకుందరావు తెలియజేశారు. సెప్టెంబర్ 5 వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 31న ఈ జరిగే కార్యక్రమంలో పురస్కారం అందుకోనున్నాని తెలిపారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ ప్రతిభా పురస్కారానికి ఐఐఐటీ శ్రీకాకుళం నుంచి ఎంపిక కావడం చాలా ఆనందదాయకం అని డైరెక్టర్ ప్రొఫెసర్.కె.వి.జి.డి బాలాజీ మరియు ఏవో ముని రామకృష్ణ, డీన్.డా. శివరామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్.డా.వాసు వెల్ఫేర్ డీన్ డా.గేదేల రవి మరియు అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా వినాయక నవరాత్రులు



**చీపురుపల్లి ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** పట్టణంలో గణపతి నవరాత్రులు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయక చవితి పండగను పురస్కరించుకొని పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక మండపాలు వెలిసాయి. వినాయక విగ్రహాలను బానసంచ, మంగళవాయిద్యాలతో భారీ ఊరేగింపుతో మండపాల్లో వినాయకుడు కొలువుదీరాడు. మండల కేంద్రమైన చీపురుపల్లి పట్టణంలో కొత్త గవిడి వీధి, లావేరు రోడ్డు, కాస్పావీధి, ఆంజనేయపురం, కొత్త, పాత అగ్రహారంలో ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసిన వినాయక మండపాలు అందర్నీ ఆకర్షిస్తున్నాయి.

## స్మార్ట్ మీటర్లు వద్దని నిరసన



మెంటాడ, ఆగస్టు 28, మేజర్ న్యూస్:-సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం లోతుగెడ్డ గ్రామంలో అదాని స్మార్ట్ మీటర్లు దోపిడీని ఆదిలోనే అడ్డుకోవాలని, కరెంటు సర్దుబాటు చార్జీల భారాన్ని ప్రజలపై మోపవద్దని సిపిఎం పార్టీ మండల శాఖ కార్యదర్శి రాకోటి రాములు డిమాండ్ చేశారు. ప్రజలపై విద్యుత్ చార్జీలు భారం పెంచబోమని ప్రస్తుత ప్రభుత్వం ప్రకటనలు చేశారు. స్మార్ట్ మీటర్ల వల్ల అదాని కంపెనికి లాభం ఉండవచ్చు గాని సామాన్య ప్రజలకు మాత్రం భారమే తప్ప ఎటువంటి లాభం లేదని రాములు పేర్కొన్నారు. కీర్తిశేషులు ఆర్ కుప్పం నాయుడుకు ఘన నివాళి:- మండలంలో లోతుగెడ్డ గ్రామంలో గురువారం సమాజ సేవకుడు, అనునిత్యం పేద ప్రజల కష్టాలను తీర్చే మహానుభావుడు కీర్తిశేషులు ఆర్ కుప్పం నాయుడు 13వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రాకోటి రాములు మాట్లాడుతూ హరిజన గిరిజన నిరుపేదల అభ్యున్నతి కోసం అహర్నిలు కృషి చేసిన వ్యక్తి కుప్పం నాయుడు గారిని ఆయన కొనియాడారు. భౌతికంగా ఆయన లేకపోయినా తమ ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసిసత్కరించారు. ఈ కార్యక్రమంలోపంచాల రాములమ్మ, సిహెచ్ కృష్ణవేణి,సన్యాసమ్మ,రామమ్మ, ఏలుచూరి ప్రకాష్, రాంబాబు, పట్టాసి సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు ముఖ్య కూడళ్ళలో సిసి కెమెరాలు : జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

### – చీపురుపల్లి, గరివిడి పోలీసు స్టేషన్‌ల ఆకస్మిక సందర్శన



**చీపురుపల్లి, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** నేరాల నియంత్రణలో సిసీ కెమెరాలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని, జిల్లాలోని అన్ని ముఖ్య కూడల్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్టు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ వెల్లడించారు. చీపురుపల్లి, గరివిడి పోలీసు స్టేషన్ లను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, స్టేషను ప్రాంగణంను పరిశీలించి, పోలీసు స్టేషను రికార్డులు, సిడి ఫైల్సుని తనిఖీ చేసి, స్టేషను ప్రాంగణంలో పార్కింగు చేసి ఉన్న వాహనాలు గురించి ఎస్ఐని అడిగి తెలుసుకొని, వాటిని త్వరితగతిన సంబంధిత వ్యక్తులకు అప్పగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ నేరాల నియంత్రణ, కేసుల మిస్టరీ ఛేదనలో సిసి కెమెరాలు చాలా ముఖ్య భూమికను పోషిస్తున్నాయన్నారు. నేర నియంత్రణలో భాగంగా పోలీసు స్టేషను పరిధిలో సాధ్యమైనన్ని ఎక్కువ సిసి కెమెరాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

గ్రామ సందర్శనలు తరుచూ చేయాలని, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అంశాలను గుర్తించి, వాటిని నియంత్రించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడా జరగకుండా నిఘా ఏర్పాటు చేయాలని, పేకాటలు, కోడి పందాలను నిర్వహించే వారిపై ఉక్కుపాదం మోపాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపైన, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపైన కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం, జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ చీపురుపల్లి పోలీసు స్టేషను పరిసరాలను పరిశీలించి, పార్కింగు చేసివున్న వాహనాలను పరిశీలించి, వాటిని ఏ కేసులో సీజ్ చేసారన్న విషయాలను అడిగి తెలుసుకొని, చట్ట ప్రకారం చర్యలు చేపట్టి, వాటిని రిలీజ్ చేయాలని ఎస్ఐని ఆదేశించారు. రిసెప్షను రిజిస్టరును పరిశీలించి, ఫిర్యాదులను ఏవిధంగా రిజిస్టరులో నమోదు చేస్తున్నది, డిస్పోజ్ చేస్తున్నది పరిశీలించారు. జనరల్ డైరీ, సెంట్రీ, బీటు బుక్కులు, డ్యూటీ రోస్టరు, విలేజ్ రోస్టరు, కేడి చెక్ రిజిస్టరు, క్రైం అబ్స్ట్రాక్ట్, క్రైం చార్టు, సిడి ఫైల్స్ జిల్లా ఎస్పీ తనిఖీ చేసారు. దర్యాప్తులో ఉన్న కేసుల సిడి ఫైల్స్ పరిశీలించి, దర్యాప్తు జరిగిన తీరును అధికారులను అడిగి తెలుసుకొని, దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పోలీసు స్టేషనులో పని చేస్తున్న పోలీసు సిబ్బందితో జిల్లా ఎస్పీ మమేకమై,



స్టేషనులో ఎంతమంది సిబ్బంది పని చేస్తున్నది, వారు ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నది అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోలీసు సిబ్బంది దత్తత గ్రామాలు తరుచూ సందర్శించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘవులు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, చీపురుపల్లి సీఐ జి.శంకరరావు, చీపురుపల్లి, గరివిడి ఎస్ఐలు ఎల్.దామోదరరావు, లోకేశ్వరరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## వాడవాడలా గణేష్ ఉత్సవాలు



రామభద్రపురం, ఆగస్టు 28 (మేజర్ న్యూస్) : వినాయకచవితి పురష్కరించుకొని బుధవారం వాడవాడలా గణేశునికి పెద్ద ఎత్తున పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మండల కేంద్రం లోని కాంప్లెక్స్ సమీపంలో భారీ ఎత్తున గణనాథుని ప్రతిష్టంచి పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. అలాగే ఆరికతోట గ్రామంలో బీసీ కాలనీలో వినాయకునికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అలాగే మండలంలోని పాతరేగ.కొత్తరేగ నరసాపురం కొత్తసేరలంఅనేక గ్రామాల్లో, వినాయక ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు.

## వినాయక ఊరేగింపులో డీజేలు పెడితే కఠిన చర్యలు



**రామ భద్రపురం, ఆగస్టు 28 (మేజర్ న్యూస్) :** వినాయక నిమజ్జనంలో డీజేలు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెలమల ప్రసాదరావు హెచ్చరించారు. మండలంలోని ఆరికతోట, నర్సాపురం, దుప్పలపూడి గ్రామాల్లో వినాయక మండపాలను గురువారం రాత్రి సందర్శించి కమిటీ సభ్యులతో మాట్లాడారు. ముఖ్యంగా నిమజ్జనంలో పెద్ద శబ్దాలు వచ్చే ఎటువంటి డీజేలు పెట్టరాదని సూచించారు. అలాగే మద్యం తాగి యువకులు నృత్యాలు చేసినా, చిన్నారులను నిమజ్జనంలోకి అనుమతించినా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. మండపాల వద్ద ఎటువంటి అసభ్యకరమైన నృత్యాలు, ప్రదర్శనలు చేయరాదని, ఎటువంటి అపశృతులు జరిగినా నిర్వాహకులదే బాధ్యతని తెలిపారు.

ఆరికతోటలో కమిటీ సభ్యులకు సూచన చేస్తున్న ఎస్ఐ ప్రసాదరావు

# సంక్షేమ హాస్టళ్లకు మరుగుదొడ్లు

## – జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** జిల్లాలోని అన్ని రకాల సంక్షేమ వసతిగృహాలకు సెప్టెంబరు నాటికి మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆదేశించారు. ఆర్‌డబ్ల్యూఎస్, సంక్షేమ శాఖల ఉన్నతాధికారులతో తమ ఛాంబర్‌లో గురువారం సమావేశమై, హాస్టళ్లలోని మరుగుదొడ్ల సౌకర్యంపై సమీక్షించారు. అక్కడి వసతులను, ప్రతిపాదనలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా హాస్టళ్లకు మరుగుదొడ్ల సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 15 సాంఘిక సంక్షేమశాఖ హాస్టళ్లలో మరుగుదొడ్లను నిర్మించాల్సి ఉందన్నారు. వీటిలో 11 హాస్టళ్లు గ్రామీణ ప్రాంతంలో ఉన్నాయని, వీటిని ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా నిర్మిస్తామని,పట్టణ ప్రాంతంలో ఉన్న మిగిలిన నాలుగు హాస్టళ్లను మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిర్మించాలని ఆదేశించారు. బిసి సంక్షేమ శాఖ పరిధిలో 39 హాస్టళ్లలో మరుగుదొడ్లను నిర్మించాల్సి ఉందన్నారు. వారం రోజుల్లో వీటి నిర్మాణాన్ని ప్రారంభించి, సెప్టెంబరు నెలాఖరుకు పూర్తి చేయాలని ఆదేశించారు. వెంటనే కాంట్రాక్టర్లను గుర్తించి పనులను అప్పగించాలని సూచించారు. గిరిజన సంక్షేమశాఖ పరిధిలోని 149 హాస్టళ్లలో ఎన్నిచోట్ల మరుగుదొడ్లు అవసరం ఉన్నాయో గుర్తించి, అక్కడి వెసులుబాటును బట్టి వెంటనే వాటికి ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ చెప్పారు. ఈ సమావేశంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కవిత, జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారిణి అన్నపూర్ణ, బిసి సంక్షేమ శాఖాధికారిణి జ్యోతిశ్రీ, గిరిజన సంక్షేమాధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక కావాలంటూ కళ్లేపల్లి గ్రామ దళితుల ధర్నా



**లక్క వరపు కోట, ఆగష్టు28 (మేజర్ న్యూస్) :** తమ వారు చని పోతే పూడ్చి పెట్టి దహన సంస్కారాలు చేసేందుకు స్మశాన వాటిక లేక ఇబ్బంది పడుతున్నామని తమ కు స్మశాన వాటికకు స్థలం కేటాయించాలి అని కోరుతూ కళ్ళే పల్లి గ్రామానికి చెందిన దళిత మహిళలు సీఐ టి యు నాయకులు గాడి అప్పారావు తరిని వెంకట రమణ ల ఆధ్వర్యంలో గురువారం ఎల్ కోట మండల కేంద్రం లో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసారు అనంతరం డిప్యూటీ తహసీల్దార్ రమేష్ కీ అలాగే ఎంపీడీఓ ఆఫీస్ ఏ వో కీ వినతి పత్రం ద్వారా తమ మోరను విన్నవించారు. స్వతంత్ర వచ్చి 79 ఏళ్ళు పూర్తి అయినా ఇప్పటికి దళితులకీ స్వతంత్ర రాలేదని కొన్ని గ్రామాలలో వారి పరిస్థితి దయనీయంగా ఉందని కనీసం ఛస్తే పాతి పెట్టేందుకు ఆరడుగుల స్థలం లేక కూడా ఇప్పటికి లేక పోవడం ప్రభుత్వాలు పాలకులు నిర్లక్ష్యం కీ నిదర్శనం అని దళితులు పట్ల వారి సమస్యల పట్ల పాలకుల చిత్త శుద్ధి ఇలాంటి దృశ్యాలు ద్వారా అర్థం అవుతుంది అన్నారు ప్రభుత్వం అలాగే అధికారులు స్పందించి స్మశానం ఏర్పాటు కీ స్థలాన్ని చూపించాలి అని డిమాండ్ చేశారు.

# మామిడి రైతులు సస్య రక్షణ చర్యలు చేపట్టాలి

## ఉద్యాన వన అధికారులు అనూష, రాధారాణి



**మెరకముడిదాం ఆగస్టు 28 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండలం కొమ్మాని వలసలస , ఊటపల్లి గ్రామాల్లో మామిడి పంటల సస్య రక్షణ, తదితర అంశాలపై రైతులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమంను చీపురుపల్లి ఉద్యాన శాఖ అధికారి యం. అనూష గురు వారం నిర్వహించారు. స్థానిక సర్పంచ్, మామిడి రైతులు సమక్షం లో మామిడి తోటలు పెంపకం, సస్యరక్షణపై అవగాహన. కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఉద్యానవన శాస్త్రవేత్త డాక్టర్. రాధా రాణి మాట్లాడుతూ, మామిడి పంట యాజమాన్యంలో భాగంగా ఎరువులు మరియు సస్యరక్షణ లో బాగంగా రైతులు చేపట్టవలిసిన చర్యలను విపులంగా రైతులు కి తెలియజేశారు..అనంతరం మామిడి సాగు మీద ప్రస్తుత ఆచరణలో ఉన్న పద్ధతులు పై రైతులతో ముఖాముఖి చర్చ జరిపి రైతులు సందేహాలు నివృత్తి చేసారు. రైతులతో ముఖా ముఖి చర్చలో ఉద్యాన అధికారి యం. అనూష ప్రభుత్వం అందిస్తున్న పథకాలు రాయితీ లు గురించి రైతులకు తెలియజేశారు. జిల్లాలో క్లస్టర్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద మామిడి పంట ఎంపికైనందున తదునుగుణంగా ఇక నుండి మామిడికి సంబంధించి విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్ మౌళిక సదుపాయాలు వంటి పరిశ్రమలు రాబోతున్నాయని అన్నారు. దీని వలన మామిడి రైతులు కి మంచి ఆర్థిక ప్రయోజనాలు ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ఉద్యాన మరియు వ్యవసాయ సహాయకులు, ఉద్యానవన ఉద్యోగి కోట్ల. గోపాలకృష్ణతో పాటు ఊటపల్లి గ్రామ పంచాయతీ మామిడి రైతులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# దివ్యాంగుల పింఛన్లపై అపోహలు వద్దు : కొల్లి అప్పలనాయుడు



**బాడంగి, ఆగస్టు 28 (మేజర్ న్యూస్) :** దివ్యాంగుల పింఛన్లు పెద్ద ఎత్తున తొలగిస్తున్నారన్న ప్రచారంలో వాస్తవం లేదని కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు స్పష్టం చేశారు. గురువారం ఈసంద ర్భంలో ఆయన సూర్య ప్రతినిధి తో మాట్లాడుతూ, వైసీపీ పాలనలో అనర్హులు, పార్టీ కార్యకర్తలకు విస్తృ తంగా పింఛన్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఆ పింఛన్లపై ప్రభుత్వం చేపట్టిన పునఃపరిశీలనలో నాలుగు లక్షల నకిలీ పింఛన్లు బయటపడ్డాయని వివరించారు. పూర్తిగా ఆరోగ్యవంతులైన, ఎలాంటి వైకల్యం లేని వారు కూడా అడ్డదారులు పట్టి సర్టిఫికెట్లు పొందినట్లు తేలిందని తెలిపారు.ఈ అనర్హులను గుర్తించడానికి ప్రత్యేక వైద్య బృందాలను నియమించి కఠినంగా ధృవీకరణ చేసినట్టు తెలిపారు. నకిలీ పింఛన్లను మాత్రమే తొలగించాలని, అర్హులైన ఒక్క దివ్యాంగ పింఛనుదారుకూ ఇబ్బంది కలగ కూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని చెప్పారు.

అలాగే తాత్కాలిక సర్టిఫికెట్ల ఆధారంగా దివ్యాంగ, హెల్త్ పింఛన్లు పొందుతున్న వారికి కూడా ఎప్పటిలాగే నెలనెలా పింఛన్లు అందుతాయని, వారికి పంపిన నోటీసులను వెనక్కి తీసుకోవాలని సీఎం ఆదేశించారని ఆయన తెలిపారు.సామాజిక పింఛన్ల చరిత్రను ప్రస్తావిస్తూ, దేశంలోనే తొలిసారి రూ.75 నుంచి రూ.200, ఆపై రూ.4 వేల వరకు పెంచిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని కొల్లి అప్పలనాయుడు గుర్తు చేశారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనలో కూటమి ప్రభుత్వానికి ప్రత్యామ్నాయం లేదని ఆయన అన్నారు.“దివ్యాంగులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అర్హులందరికీ పింఛన్ ఇంటికే వస్తుంది” అని ఆయన ధృవీకరించారు.

# మెగా జాబ్ మేళాకు 268 మంది హాజరు



**చీపురుపల్లి ఆగస్టు 28 మేజర్ న్యూస్ :** రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సహకారంతో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా గురువారం నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు నైపుణ్యాలను అభివృద్ధి పరచుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళలో 268 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో పలు కంపెనీలకు 73 మంది ఎంపికయ్యారు. మరో 11 మంది తదుపరి రౌండ్ కు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. జాబుమేళా కు 10 బహుళ జాతి కంపనీలు వచ్చాయాని, ఇంటర్వ్యూ లో ఎంపిక కాబడిన అభ్యర్థులకు నెలకు జీతం రూ.10 వేలు నుండి రూ.25 వేలు వరకు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. జాబ్ మేళాలో జిల్లా నైపుణ్యభివృద్ధి ప్లేస్మెంట్ అధికారి భాస్కర్, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ రమణ తదితరులు పాల్గొన్నారు.



# లారీఢీకొని బైకిస్టు మృతి

రామభద్రపురం, ఆగస్టు 28 మేజర్ న్యూస్,మండల పరిధిలోని చినమ్మతల్లి గుడి సమీపంలో జాతీయ రహదారిపై బుధవారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఎస్ఐ వెలమల ప్రసాద్ కథనంప్రకారంబొబ్బిలి మండలం పారాది గ్రామానికి చెందిన పువ్వల బాలాజీ (23) పల్సరైకుపై రామభద్రపురంవైపు వస్తుండగా విజయనగరం నుంచి పార్వతీపురంవైపు వెళుతున్నలారీ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాడని తెలిపారు. మృతుడు విశాఖ జిల్లా తగరపువలస దివిస్ కంపెనీలో ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. మృతునికి తండ్రి వెంకటరమణ, తల్లి లక్ష్మీ ఉన్నారు. తమను వృద్ధాప్యంలో ఆదుకుంటాడనే కొడుకు అనంతలోకాలకు వెళ్లిపోవడంతో తల్లిదండ్రుల రోధన వర్ణణాతీతం. వినాయక చవితి పురష్కరించుకొని స్వగ్రామానికి వచ్చి ఈ విధంగా మృత్యువాత పడడంతో గ్రామస్థులు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తండ్రి వెంకటరమణ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి గురువారం బాడంగి సీహెచ్సీలో పోస్టుమార్టం నిర్వహించారు.

# 40వ జాతీయ నేత్రదాన పక్ష ఉత్సవాలు

**పాలకొండ, ఆగస్టు 28,మేజర్ న్యూస్ :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మగటపల్లి కళ్యాణి నేత్ర సేకరణ కేంద్రం ఆధ్వర్యంలో 40వ జాతీయ నేత్రదాన పక్ష ఉత్స వాలు పాలకొండ పట్టణం పరిధిలో ఉన్న తమ్మి నాయుడు గ్రూప్ ఆఫ్ కాలేజీలో అవగాహన కార్యక్రమం చేపట్టడమైంది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ప్రతినిధులు కే.సత్యనారాయణ,పి. చైతన్యకుమార్, జి.రమణ, పి.సుజాత మాట్లాడుతూ నేత్రదానం ద్వారా ఇద్దరికి చూపునివ్వగలమని గ్రామస్థాయిలో చైతన్యం కలిగి తద్వారా నేత్రదానం చేయగలిగితే ఒక దాత ద్వారా ఇద్దరుకు చూపునివ్వగలము. సెప్టెంబర్ తొమ్మిదవ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా జరుగు తాయి అని జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ పి జగన్మోహన్ రావు తెలియజేశారు. ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ విశాఖ పట్నం వారి ద్వారా సేకరించిన కార్నియాలను కార్నియా లోపం ఉండి అందత్వం కలిగిన వారికి చూపు కలిగించ డానికి అవకాశం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి ఏ నర్సింగరావు, బి సతీష్ కుమార్, ఎన్ ఉమా శంకర్, కళాశాల ప్రిన్సిపల్ తిరుపతిరావు, సిబ్బంది అనిల్, మురళి, బాలాజీ, హరి, గిరి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# పలు గ్రామాల్లో ఘనంగా వినాయకచవితి ఉత్సవాలు

- మరుపెంటలో పూజలు నిర్వ హించిన ఎంపీపీ రామారావు, నిర్మల దంపతులు - పూజలు నిర్వహించిన వైకాపా కన్వీనర్ అచ్యుతరావు,శిరీష దంపతులు
- పెద్దూరులో పూజలు నిర్వహించిన ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు దంపతులు - మండపాలకు ప్రత్యేక విద్యుత్ అలంకరణ : వినాయకచవితి సందర్భంగా ప్రత్యేక పూజలు



**గరుగుబిల్లి, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వినాయక చవితి ఉత్స వాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. పలు గ్రామాల్లో వినాయక చవితి ఉత్స వాలలో భాగంగా ఒకరోజు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనం తరం నిమజ్జనం చేశారు.అదే విధం గా ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న వినాయక చవితి ఉత్సవాలలో భాగముగా కమిటీ నిర్వాహకులు త్రిరాత్రి మహోత్సవాలు, నవరాత్రి మహోత్స వాలను నిర్వహిస్తు న్నారు.మండల పరిధిలోని గరుగు బిల్లి ,రావుపల్లి, నాగూరు, కొత్తపల్లి, కొత్తూరు, శివ్వాము, గొట్టివలస, ఉల్లిభద్ర, పెద్దూరు, బురదవెంకటా పురం, వల్లరిగుడబ సీతారాంపురం, గిజబ, రావి వలస, చినగుడబ, చిలకాం తదితర గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలను ఘనంగా నిర్వ హిస్తున్నారు.ఈమేరకు గ్రామాల్లోని ఆయా వీధులలో ప్రత్యేక మండ పాలను ఏర్పాటు చేసి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు.వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా ప్రత్యే కంగా తయారు చేసిన లడ్డూలను నైవేద్యంగా సమర్పించారు.మరు పెంట గ్రామంలో ఎంపీపీ ఉరిటి రామారావు, నిర్మల దంపతులు వినాయక చవితి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కేతిరెడ్డి అచ్యుతరావు, శిరీష దంపతులు గణనాధునికి ప్రత్యేక పూజలు జరిపారు.పెద్దూరు గ్రామంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడు దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. వినాయక చవితి ఉత్సవాల సంద ర్భంగా ఆయా గ్రామాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదే విధంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదమును పంపిణీ చేశారు.

# కుప్పా నాయుడు ఆశయ సాధనకై కృషి చేద్దాం

- ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం - సీతానగరం మండలం చినభోగిలలో 13వ వర్ధంతి సభ



**సీతానగరం ఆగస్టు 28 మేజర్ న్యూస్ :** కుప్పా నాయుడు వ్యవసాయ కార్మికుల కోసం, గిరిజనుల కోసం ఎనలేని కృషి చేశారని, ఆయన లక్ష్యం ఆశయం మరువలేనిదని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆర్, ఈశ్వరరావు అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు ప్రజల తరఫున పోరాడిన ఆర్. కుప్పా నాయుడు 13వ వర్ధంతి సభలో ఏపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగింది. మొదటగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, సీతానగరం మండలం సీఐటీయూ నాయుకులు గవర వెంకటరమణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి లక్షుం నాయుడు కలిసి కుప్పా నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రెడ్డి వేణు మాట్లాడుతూ డా "ఆర్ కుప్పా నాయుడు ఉన్నతమైన కుటుంబంలో పుట్టి చిత్తూరు జిల్లా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువులు చదివారని అక్కడి నుండి విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో రీసెర్చ్ స్కాలరుగా వచ్చి కమ్యూనిజం మీద రీసెర్చ్ చేశారని అంత ఉన్నత చదువు చదువుకున్నప్పటికీ తన జీవితాంతం పేదల కోసం, దళితుల కోసం, గిరిజనుల కోసం కృషి చేసి పోరాడారని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎక్కువగా సమస్యలు, పేదలు ఉన్న గజపతినగరం మండలం పురిటిపెంట ప్రాంతాన్ని, మెంటాడ ప్రాంతాన్ని ఎంచుకొని పురిటిపెంటలో ఉంటూ గణపతినగరం మెంటాడ ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఉన్న గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యలపై పోరాడారని అనేకమైన భూములు గిరిజనులు పెత్తందారులు అక్రమంగా ఆక్రమించుకుంటే వాటిపై పోరాటం చేసి గిరిజనులకు అప్పగించారని తెలిపారు. ఆయన పోరాటం చేసిన సమస్యలు ఇంకా మిగిలి ఉన్నాయని అన్నారు. వ్యవసాయ కార్మికులకు కూలీల కోసం పోరాడారని, కుప్పా నాయుడు తన సొంతం కోసం ఏమి సంపాదించుకోలేదని తనతో చదువుకున్న వారు తనకంటే తక్కువ చదివిన వారు కూడా పెద్ద పెద్ద ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ అవన్నీ త్యజించి తన జీవితాంతం చనిపోయినంత వరకు పేద ప్రజల కోసం త్యాగం చేశారని పేర్కొన్నారు. పేదలు, దళితులు, గిరిజనల, రైతుల సమస్యలపై రాజీలేని పోరాటాలతోనే ఆయనకు ఇచ్చే నిజమైన నివ్వాలని అన్నారు. అటువంటి పోరాటాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయుకులు బొరపరెడ్డి అప్పారావు, వ్యవసాయ కార్మిక సంఘం సిహెచ్, కృష్ణారావు వై, రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# ఎల్వీఆర్ సంస్థ అధినేత ఆర్థిక సహకారం



**సీతానగరం ఆగస్టు 28 మేజర్ న్యూస్ :** మండలంలోని లచ్చయ్యపేట ఏయం ఫర్ సేవా సంస్థ అనాధ ఆశ్రమకు ఎల్వీఆర్ సంస్థ అధినేత పెదబోగిలి ఉపసర్పంచ్ కంకణా పల్లి అరవింద్ కుమార్ 5వేల రూపాయలు అనాధ ఆశ్రమకు ఆర్థిక సహకారాన్ని గుడివాడ పీఠాధిపతి స్వామి స్థైర్యానంద సరస్వతి అందించారు. ఈ సందర్భంగా స్వామీజీ ఆయనకు శాలువ కప్పి సత్కరించారు. అనంతరం అరవింద్ మాట్లాడుతూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని అలాగే పేదలకు సహకారం అందించేందుకు అవకాశం మేరకు సహకారం అందిస్తానని ఆయన చెప్పారు అనంతరము ఆర్యవైశ్య సంఘం నాయకులు తో కలిసి విద్యార్థులకు నోటు పుస్తకాలు పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఎం విశ్వేశ్వరరావు. అనాధాశ్రమ మేనేజర్ నల్ల సురేష్ కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పలవలసలో సర్వేను పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో



**సీతానగరం, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** మండలంలోని ఇప్పలవలస గ్రామ పంచాయతీలో జరుగుతున్న స్వమిత్వ సర్వే పరిశీలన డిప్యూటీ ఎంపీడీఓ కుమార వర్మ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉండే వివిధ రకాల ఇల్లు ఇళ్ల స్థలాలు ప్రభుత్వ స్థలాలు కొలతలపై ఆయన పరిశీలించి ప్రభుత్వ నియమా నిబంధన ప్రకారం ఒక ఇంటి యొక్క పొడవు వెడల్పులు బట్టి దాని యొక్క విలువ సర్వే ద్వారా నిర్ణయం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వాతి, ఇంజినీరింగ్ సహాయకురాలు చందన, గ్రామ సర్వేయర్ భాను గ్రామస్తులు పాల్గొన్నారు.

# సీజనల్ జ్వరాలపై అప్రమత్తం

- వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వెల్లడి : ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలి
- అవసరమైన చోట వైద్య శిబిరాలు నిర్వహణకు చర్యలు



**గరుగుబిల్లి, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో ప్రస్తుతం సీజన్లో వైరల్ జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో అప్రమ త్తంగా ఉన్నామని మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ఎన్ ఎంకె తిరుమల ప్రసాద్ వెల్లడించారు. మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురు వారం జ్వరాలతో బాధపడుతున్న పలువురికి తనిఖీలను నిర్వహించి తీసుకోవలసిన జాగ్రత్తలపై డాక్టర్ తిరుమలప్రసాద్ వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామాల లో ప్రస్తుతం జ్వరాలు ప్రభలుతున్న నేపథ్యంలో స్థానిక వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటి తనిఖీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఏగ్రామంలో నైనా జ్వరాలు తీవ్రత ఎక్కువైతే వైద్య శిబిరం ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహిం చేందుకు చర్యలు చేపట్టను న్నామన్నారు.ప్రస్తుత సీజన్లో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పంచాయతీల పరిధిలోని వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఇప్పటికే తెలియజే యడం జరిగిందన్నారు.ప్రస్తుతం తుఫాన్ కారణంగా వర్షాలు కురు స్తున్న నేపథ్యంలో త్రాగునీరు కలుషి తమైందని ఈమేరకు ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని తెలియజేశారు. ఏగ్రామంలోనైనా ఎక్కువగా జ్వరాలు ప్రబలితే తక్షణమే సమాచారం అందజే యాలని ఈమేరకు ఆగ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరమును ఏర్పాటు చేసి తనిఖీలు నిర్వహించడం జరు గుతుందని డాక్టర్ ఎన్ఎంకె తిరుమల ప్రసాద్ పేర్కొన్నారు.

# వైద్యులు బాధ్యతగా ఉండాలి

జిల్లా ఆసుపత్రుల సమాన్వాయాధికారి నాగభూషణ రావు



**పాలకొండ, ఆగస్టు 28,మేజర్ న్యూస్ :** వైద్యులు తమ విధి నిర్వహన లో బాధ్యత గా వ్యవహరించాలని జిల్లా ఆసుపత్రుల సమాన్వ్యాధికారి జి. నాగభూషణ రావు తెలిపారు. గురువారం స్థానిక ఏరియా ఆసుపత్రి లో బుధవారం ఆసుపత్రి లో జరిగిన గర్భిణీ మృతి విచారణ నిమిత్తం వచ్చిన ఆయన విలేకరుల తో మాట్లాడారు.మండలం లో తంపాటపల్లి గ్రామానికి చెందిన బొమ్మాలి పద్మ (32) అనే గర్భిణీ నెలలు నిండడం తో బుధవారం ఉదయం నొప్పులు వచ్చాయాని దాంతో స్థానిక ఏరియా ఆసుపత్రి కి తీసుకువచ్చారు. ఆమెను ప్రసూతి వైద్య నిపుణులు డా. భారతి పరీక్షించి అవసరమైన టెస్టులు చేయించారన్నారు. అయితే కొద్ది సమయం లోనే ఆమెకు ఆదిక రక్తాశ్రవం అవ్వడం, ఫీట్స్ రావడం తో ఆమెకు అవసరమైన ఇంజెక్షన్ లు ఇవ్వడం జరిగిందనారు.వెంటనే ఆమె కోమా లో కి వెళ్లడం తరువాత మరణించడం జరిగిందన్నారు.అయితే ఆ సమయం లో నలుగురు వైద్యులు డ్యూటీ లో ఉన్నారాన్నారు. అయితే 17 మంది వైద్యులు వుండాల్సిన ఈ ఆసుపత్రి లో నలుగురు వైద్యులు ఉండటం తో దానిపై విచారణ చేస్తామన్నారు.దీనిపై బాద్యులైన వారి పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.ఈ ఆసుపత్రి లో వైద్యులు స్థానికం గా ఉండటం లేదని, సమయపాలన పాటించడం లేదని పిర్యాదులు అందయని, దానిపై విచారణ చేస్తామన్నారు.

# ఎరువులు అందించాలని రైతు సంఘం నిరసన



**పాలకొండ, ఆగస్టు 28,మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులకు వెంటనే ఎరువులు అందించాలని పాలకొండ మండల తహసిల్దారు కార్యాలయం వద్ద గురువారం రైతులు నిరసన తెలియజేశారు. అనంతరం రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డీటీ ప్రసాద్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అభ్యుదయ రైతు సంఘం సీనియర్ నాయకులు ఖండాపు ప్రసాదరావు మాట్లాడుతూ యూరియా దొరకక రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నా.. పాలకులు స్పందన లేకుండా వున్నారన్నారు. కేంద్రం రాష్ట్రానికి అవసరం అయిన సరఫరా చేయలేదన్నారు.. ఉన్న యూరియా కూడా బ్లాక్ మార్కెట్ కు తరలిపోతున్న అధికారులు పట్టించు కోవడం లేదని విమర్శించారు. రైతులందరికీ అవసరమైన యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యపై ఈ నెల 28న పార్వతీ పురం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జరుగుతున్న సందర్భంగా పాలకొండ మండలం డిప్యూటీ తహసిల్దార్ కి రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమంలో ఇద్దు బోయిన సింహాద్రి, దుప్పాడ దుర్గారావు, రౌతు రఘు, కె సాయికుమార్ మద్దతుగా సిఐటియు మండల కార్యదర్శి కాదా రాము తదితరులు పాల్గొన్నారు.

**అధిక ధరలకు మద్యం అముతున్న**

## వైన్ షాప్‌లపై చర్యలు తీసుకోవాలి

**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 28 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రం ఉన్న కే.వి.వైన్ షాప్ లో యాజమాన్యం కుమ్మాకై గిరిజన ప్రజల నుండి బాటిల్ పై ఉన్న ప్రింట్ రేటు కంటే అధిక రెట్లు అమ్మడం జరుగుతుందనీ ఇదేమని కొనుగోలుదారుడు ప్రశ్నిస్తే కొన్న బాటిల్ వెనక్కి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆ ప్రాంత వైన్ షాప్ యాజమాన్యం పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని గిరిజనాభ్యుదయ సంఘం తరుపున డిమాండ్ చేస్తున్నామని గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షులు ఆరిక చంద్రశేఖర్ అన్నారు.

## ఎక్సైజ్ శాఖ దాడులు

## పుష్పంలో తొమ్మిది మద్యం సీసాలు పట్టివేత



పూసపాటిరేగ, ఆగస్టు 28, మేజర్ న్యూస్: భాగాపురం ఎక్సైజ్ శాఖ పరిధిలో కోసపాటి రేగ మండలంలో అనధికారిక గొలుసు దుకాణాలపై నిర్వహించిన దాడుల్లో 9 మద్యం సీసాలను ఎక్సైజ్ శాఖ దాడులను నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు. పుష్పం గ్రామంలో అనాధికారికంగా అమ్మకాలను నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్న ఎక్సైజ్ శాఖ అధికారి సిబ్బంది మోటువేసి 9 మద్యం సీసాలతో పాటు 180 పరిమాణం గల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎవరు ఆ నేతకారికంగా మద్యాన్ని అమ్మకాలు నిర్వహించిన, బహిరంగ ప్రదేశాల్లో సేవించిన అటువంటి వారిపై కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా ఎక్సైజ్ శాఖ సీఐ

# తక్షణమే యూరియా ఎరువును రైతులకు అందించాలి

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి డిమాండ్**



**పాలకొండ, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్లో రైతులు వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటను సాగు చేయగా నేటికీ రైతులకు కావాల్సిన ఎరువులు అందించి పోవడంతో నానా తిప్పలు పడుతున్నారని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు డిమాండ్ చేశారు.. సకాలంలో కావలసిన ఎరువులను రైతులు వేయకపోతే పంట దిగుబడిలో గణనీయమైన ప్రభావం కలిగి పంట దిగుబడులు రాక రైతు నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆందోళన చెందుతున్నప్పటికీ ప్రభుత్వం నుంచి తగిన స్పందన లేకపోవడంతో రైతులు రోడ్డుకు ఎక్కవలసిన పరిస్థితి ఎదురవుతున్నది. కేంద్ర ప్రభుత్వం ఎరువులపై సబ్సిడీలను రోజురోజుకు తగ్గిస్తున్న నేపథ్యంలో పూర్తిగా ఎరువులను రైతుకు అందర్నీ ఇవ్వకుండా నానో ఎరువులు పేరుతో రైతులను దగా చేయడానికి సిద్ధమవుతున్నది. అందులో భాగమే నేడు రైతులకు కావలసిన ఎరువులు అందడం లేదు. ఎరువులు మీద సబ్సిడీ గతంలో 50% ఇవ్వగా నేడు దాన్ని కేవలం 30 శాతం తగ్గించేయగా 70 వేల కోట్ల రూపాయలు సబ్సిడీ రూపంలో కేంద్ర ప్రభుత్వం ఇవ్వవలసి వస్తుందనే పేరుతో ఆ భారాన్నించి తగ్గించుకోవడానికి నానో ఎరువు ఎర చూపి రైతులను మోసం చేయడానికి సిద్ధమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం కనీసం ఒక్క మాట కూడా చెప్పలేని దీనస్థితిలో ఉంది. రైతులకు కావలసిన ఎరువు సమయంలో వేయకపోతే పంటల దిగుబడిలో తీవ్ర నష్టం జరుగుతుంది. సోమవారం నాటికి రాకపోతే ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నిరసన కార్యక్రమాలు కంటిన్యూ చేయడానికి సిద్ధమవుతుందని తెలియజేస్తూ గౌరవ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏఓ వారికి విజ్ఞాపన పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిమిడి రామ్మూర్తి నాయుడు(జిల్లా అధ్యక్షులు) కౌలు రైతుల సంఘం,బొత్స గౌర్నాయుడు వీరఘట్ట మండలం(అధ్యక్షులు),పెట్ట రమణ నియోజకవర్గం నాయకులు కిమిడి త్రిపురాంతకరావు,,బచ్చుల సభ నానాజీ, వండాన కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్కరణ చట్టాలు రద్దు చేయాలి

**అమరుల స్ఫూర్తితో స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించండి : సీతానగరంలో వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ**




**సీతానగరం, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** విద్యుత్ సంస్కరణ చట్టాల అమలుతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంబానీ ఆదానీలకు ప్రజల సంపదను అంటగట్టే ప్రయత్నం చేస్తుందని వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యమానికి 25 ఏళ్లు నిండిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా గురువారంసీతానగరం మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట అమరుల త్యాగాల స్ఫూర్తికై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2000 సంవత్సరంలో ఆగస్టు 28వ తేదీన బషీరాబాద్లో పెంచిన విద్యుత్తు చార్జీలుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఆనాటి టిడిపి ప్రభుత్వం పోలీసులతో జరిపించిన తుపాకీ కాల్పులో రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి వీర మరణం పొందారని తెలిపారు. ఆనాటి నుండి ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ విద్యుత్ సంస్కరణలో మార్పులు పెరుగుతూనే వచ్చాయని, ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారాలు వేస్తూనే ఉన్నారని పేర్కొన్నారు. నేటి టిడిపి ప్రభుత్వం ఉచిత విద్యుత్తు, సబ్సిడీలు పూర్తిగా రద్దు చేసి ఎన్నికల బాండ్ల కొరకు అంబానీ ఆదానీలకు స్మార్ట్ మీటర్ల రూపంలో యూనిట్ కి 60 పైసలు ఉన్న విద్యుత్ ఛార్జిని రూపాయికి పెంచుతూ ప్రజల సంపదను చౌకగా అందిస్తున్నారని అన్నారు. పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం ద్వారా విద్యుత్ చార్జీలు తగ్గించే ప్రక్రియ ఉన్నప్పటికీ, ఆదాని షిర్డీ సాయి కార్పొరేట్ కంపెనీలకు మీటర్లు అప్పగించి విద్యుత్ చార్జీలు పెంచడం అన్యాయమని మండిపడ్డారు. టిడిపి, జనసేన, బిజెపి, వైసిపి ఒకగూటి పక్షులేనని అంబానీ ఆదానీలపై ఈగ వాలనవ్వకుండా కంటికి రెప్పలా కాపాడే కాపలాదారులుగా ఉన్నారని విమర్శించారు. నేటి విద్యాశాఖ మంత్రి, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ రాష్ట్రంలో స్మార్ట్ మీటర్లు పెట్టడానికి వీలు లేదని చెప్పారు, ఇప్పుడు మీటర్లు పెట్టడానికి అంగీకరించడం సిగ్గుచేటు అన్నారు. స్మార్ట్ మీటర్లు పెట్టి ప్రజల నుండి దోచుకోవడానికి టిడిపి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, స్మార్ట్ మీటర్లపై జరిగే నష్టాన్ని ప్రజలకు వివరించి ప్రజలను చైతన్య పరిచేందుకు మీటర్లు తిరస్కరించేందుకు సన్నద్ధం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపియం పార్టీ మండల కార్యదర్శి రెడ్డి ఈశ్వరరావు, సీఐటీయూ మండల కార్యదర్శి గవర వెంకటరమణ, ప్రజానాట్యమండలి నాయుకులు వై, రామారావు, మరియు బి.క్రిష్ణ, యం, సత్యం ఆర్, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమాలు


**– శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు – భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం**

**– పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



గరుగుబిల్లి, ఆగస్టు 28, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారము శ్రీఅనగాదేవి సహిత జై గురుదత్త హోమములు ఘనంగా జరిగాయి. ఈసంద ర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈమేరకు ఉదయం సుప్రభాతసేవ, కాకడహారతి, తదితర పూజ కార్యక్రమాలు జరిగాయి. అదేవిధంగా శ్రీషిరిడి సాయి బాబాకు విశేష అర్చనలు అభిషేకములు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞయాగకర్త, అసంఖ్యాక దేవాల యాల ప్రతిష్టాపకులు ఎస్‌విఎల్ ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమములను నిర్వ హించారు.అదే విధముగా ఈహోమ ములు చేయించు కోవడం వల్ల ఈతి బాధలు తొలగడంతో పాటు మన సులో కోరిన కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు.ఆలయ అర్చకులు చే శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హోమములను నిర్వహించడం జరిగిందని కమిటీ సభ్యులు తెలి పారు.ఈహోమంలో కార్యక్రమంలో పాల్గొన్న దంపతులకు దీక్ష వస్త్రము లను కమిటీ సభ్యులు అందజేశారు. అలాగే దాతలచే అన్నదానం కార్యక్ర మమును నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. పూజా కార్యక్రమాల్లో విశాఖపట్టణం, వీరఘట్టం, మక్కువ, పార్వతీపురం తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు. ఈమేరకు పూజా కార్య క్రమాల్లో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాదములను అందజేయడం జరి గిందని తెలిపారు.అదే విధంగా పెద్ద ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.

# గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలో అంగరంగ వైభవంగా గణపతి ఉత్సవాలు







**గుమ్మలక్ష్మీపురం, ఆగస్టు 28 (మేజర్ న్యూస్)** : గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలో శ్రీశ్రీశ్రీ సిద్ధి వినాయక నవరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా యువత నిర్వహిస్తున్నారు. మండలం లోని అన్నిగ్రామాల్లోనూ వాడవాడల్లో, వీధివీధిలో, ప్రధానకూడల్లవద్ద, రామ మందిరాల్లోను వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం ప్రారంభమైన ఈ ఉత్సవాలు కొన్ని చోట్ల మూడురోజులు, మరి కొన్ని చోట్ల ఐదు రోజులు, తొమ్మిదిరోజులు పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు.

ఈ మేరకు అన్నిగ్రామాల్లో యువత ఆధ్వర్యంలో ఎక్కువగా బొజ్జ గణపయ్య ఉత్సవాలు నిర్వహించడం పొరపాటుగా మారింది. మండలంలో కొన్ని గ్రామాలలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో, డెక్‌లతో, పటాస్ సామాగ్రితో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో అనుపోవత్సవ కార్యక్రమం ఏర్పాటు చేస్తూ ఈ ఈ సందర్భంగా అన్నసంతర్పణ కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. హిందువులంతా తొలిపండుగగా వినాయక చవితిని భావిస్తారు. ఈ పండగ తర్వాతే తక్కిన పండగలు వరుసగా వస్తాయని అర్చకులు, పూజారులు తెలిపారు. ఇదిలా ఉండగా మండల కేంద్రంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలోనూ, తెలగ వీధి లోను, కొండవీది లోను, ఎల్విన్ పేట రామాలయం దగ్గర, స్టేట్ బ్యాంకు వీధిలోను, యూనియన్ బ్యాంక్ పక్కన, ఎలివిన్ పేట పండా వీధి లోను, మిగతా అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా యువత అత్యంత భక్తిశ్రద్ధలతో పోటా పోటీగా పెద్దపెద్ద విగ్రహాలను పెద్దఎత్తున ఏర్పాటు చేశారు. విగ్రహాలు ఏర్పాటుచేసిన మండపాల వద్ద అలంకరణ అందరిని ఆకట్టుకుంటుంది. పూజలు చేసే వినాయక విగ్రహాలతో పాటు ఆరుబయట ఏర్పాటు చేసిన విగ్రహాలు సైతం అందరిని ఆకట్టుకుంటున్నాయి. ప్రతిరోజు ఉదయం, సాయంత్రం వేళలో ప్రత్యేక పూజ కార్యక్రమాలను ఏర్పాట్లు చేస్తున్నారు.

# హోరెత్తిన జనసేనని హోర్డింగులు, ఫ్లెక్సీలు



**పూసపాటి రేగ, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** జనసేన అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ ప్లేనరీ మూడు రోజులపాటు నిర్వహించనుండడంతో నెల్లి మాటలు నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకులు కోట్ల రఘు, బాల అప్పలరాజు హోర్డింగులు, ఫ్లెక్సీలతో జాతీయ రహదారి నిండిపోయింది. శ్రీకాకుళం జిల్లా పైడి భీమవరం జాతీయ రహదారి నుంచి విశాఖపట్నం జిల్లా తగరపువలస వరకు 50 కిలోమీటర్ల మేర హోర్డింగులు, ఫ్లెక్సీలతో నిండిపోవడంతో ఆకర్షణగా నిలుస్తున్నాయి. మొత్తం 25 భారీ హోర్డింగ్లతో పాటు వెయ్యక పైగా ఫ్లెక్సీలు జాతీయ రహదారి అడుగడుగునా ఏర్పాటు చేయడంతో ఆకర్షణీయంగా నిలుస్తున్నాయి. నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి తో పాటు జనసేన నాయకుడు ప్రసాదు, కూటమి నాయకుడు కూడా ఫ్లెక్సీలో పొందుపరచడంతో చూపరులను ఆకర్షణీయంగా నిలుస్తున్నాయి. గతంలో ఎన్నడూ ఇన్ని ఫ్లెక్సీలు ఏ పార్టీ ఏర్పాటు చేయని ఫ్లెక్సీలు తాజాగా కోట్ల రఘుతోపాటు అప్పలరాజులు భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.

# తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు చేస్తే సహించేది లేదు



**పాచిపెంట, ఆగస్టు 28, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మడి సంధ్యారాణి తప్పుడు ప్రచారాలు తప్పుడు ఆరోపణ చేస్తే సహించేది లేదని సాలూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ అన్నారు. మండల కేంద్రంలో గురువారం టిడిపి కార్యాలయం వద్ద విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ మాట్లాడుతూ సాలూరు నియోజకవర్గం లో గుమ్మడి సంధ్యారాణి మంత్రి పదవి చేపట్టి సంవత్సర కాలంలో సాలూరు నియోజకవర్గం అభివృద్ధి పనుల్లో భాగంగా కోట్ల రూపాయలు వ్యయంతో అభివృద్ధి చేశారని అన్నారు. గతంలో గత ప్రభుత్వం అభివృద్ధి చేయలేదని, గుమ్మడి సంధ్యారాణి మంత్రి పదవి చేపట్టిన తర్వాత అభివృద్ధి పనులు చేయడం ఓర్వలేక నిజ నిజాలు తెలుసుకోకుండా ఓ తెలుగు దినపత్రిక మరియు ఒక టీవీ న్యూస్ ఛానల్ ద్వారా తప్పుడు ప్రచారాలు తప్పుడు ఆరోపణలు చేయడం సమంజసం కాదన్నారు.

అంగన్వాడి వర్కర్ల పోస్టుల విషయంలో, విద్యుత్ శాఖ షిఫ్ట్ ఆపరేటర్ల ఉద్యోగాలు బర్తి చేపట్టడంలో ఒక్క రూపాయి కూడా మంత్రివర్యులు తీసుకోలేదని, ఏ ఒక్కరి దగ్గర రూపాయి కూడా తీసుకోకూడదని తమ పార్టీ నాయకులకు మంత్రి సంధ్యారాణి హెచ్చరించడం జరిగిందని తెలిపారు. పేదలు కడుపు కొట్టొద్దని అవసరమైతే సహాయ సహకారాలు అందించాలని నియోజకవర్గ టిడిపి నాయకుల సమీక్ష సమావేశంలో హేతు పలికారు అని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖలో ఈఎన్‌సిగా పనిచేస్తున్న యస్ శ్రీనివాసరావు ఏసీబీ వలలో పడితే మంత్రిని బాధ్యులు చేస్తున్నారని టిడిపి నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదగడం చూడలేక మంత్రి సంధ్యారాణిపై తప్పుడు ఆరోపణలు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు.

ఇదేవిధంగా కొనసాగిస్తే మా కార్యక్రమాలు మరింత ఉధృతం చేస్తామని టిడిపి నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీటీసీ పల్లేడ ఉమామహేశ్వరరావు, ఏఎంసి డైరెక్టర్ పూసర్ల నరసింగరావు, దోనేరు ఆనంద్, టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి మతల బలరాం,పెద్ద గెడ్డ సాగు నీటి సంఘం అధ్యక్షులు గంగ రాజు, కేశలి పిఏసిఎస్ ఛైర్మెన్ మాదిరెడ్డి మజ్జారావు, తెలుగు దేశం పార్టీ నాయుకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డ్‌ను జగన్నాధపురం పంచాయతీకి ఇవ్వాలి

### – కోరుతూ మున్సిపల్ చైర్మన్‌కు వినతి



**బొబ్బిలి, ఆగస్టు 28: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం, జగన్నాధపురం గ్రామపంచాయతీలో గల పాత డంపింగ్ యార్డ్ స్థలాన్ని, జగన్నాధపురం గ్రామంలో గల పేదలకు కేటాయించే నిమిత్తం, జగన్నాధపురం పంచాయతీకి సర్వే నెంబరు 62.2 లోగల 2.9 రెండు ఎకరాలు స్థలాన్ని తిరిగి ఇవ్వవలసిందిగా కోరుతూ, బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్ బాబుకు మరియు మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మికి గ్రామ సర్పంచ్ శ్రీమతి బొద్దల పద్మ సత్యనారాయణ దంపతులు మరియు గ్రామ ఎంపీటీసీ రౌతు తిరుపతిరావులు కలిసి,మున్సిపల్ కార్యాలయంలో గురువారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

# దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై పర్యవేక్షణ

### – జిల్లా ఎన్.సి.డి. పిఓ డాక్టర్ తెర్లి జగన్మోహనరావు – వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీటిని త్రాగాలి



**గరుగుబిల్లి, ఆగస్టు28, మేజర్ న్యూస్ :** సరైన జీవనశైలి, ఆహార నియమావళితో దీర్ఘకాలిక వ్యాధులు అదుపులో ఉంటాయని పార్వతీ పురం మన్యం జిల్లా ఎన్.సి.డి ప్రోగ్రాం అధికారి డాక్టర్ తెర్లి జగన్మో హనరావు పేర్కొన్నారు. మండల పరిధిలోని చినగుడబ గ్రామంలో గురువారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. వైద్య సిబ్బంది చేపడుతున్న ఆరోగ్య పర్యవేక్షణను పరిశీలించారు.బిపి,షుగరు మొద లగు దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల వివ రాలపై తెలుసుకున్నారు.ఆన్ లైన్ నమోదును పరిశీలించారు.మాత్రలు వేసుకున్నాక ఏమేరకు బిపి, షుగరు అదుపులో ఉంటున్నాయో వైద్య సిబ్బందిచే పరీక్షలు చేయించారు. నిర్దేశించిన మోతాదు ప్రకారం క్రమం తప్పకుండా మాత్రలు వేయాలని సూచించారు.తదనుగుణంగా ఆహార నియమావళి ఉండాలన్నారు.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల ఆరోగ్యం మెరుగు తీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.అనంతరం డాక్టర్ తెర్లి జగన్మోహనరావు మాట్లాడుతూ గ్రామంలో సీజనల్ వ్యాధులపై అడిగి తెలుసుకున్నారు.త్రాగు నీరు పరిశు భ్రంగా ఉండాలని, వర్షాకాలంలో కాచి చల్లార్చిన నీరు తీసుకోవడం మేలని తెలియజేశారు. నీటి స్వచ్ఛత పరీక్షల నివేదికలపై సిబ్బందిని అడిగి తెలు సుకున్నారు.ఆరోగ్య పరంగా ఏ చిన్న సమస్య వచ్చినా గ్రామంలో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని వినియోగించు కోవాలని స్థానికులకు సూచించారు. ఈకార్యక్రమంలో వైద్య సిబ్బంది మౌనిక, పున్నమి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనర్ బాలికను గర్భవతిని చేసిన యువకుని పై పోక్స్ కేసు నమోదు

**లక్కవరపు కోట, ఆగస్టు29 (మేజర్ న్యూస్) :** మండలంలోని లచ్చంపేట గ్రామానికి చెందిన దళిత మైనర్ బాలికపై అత్యాచారం చేసి గర్భవతిని చేసిన చేసిన కారణంగా ఇదే గ్రామానికి చెందిన యారపురెడ్డి మధు అనే బిసి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిపై ఎల్ కోట పోలీసులు ఒక్సో కేసును ఫోక్ షో కేసును నమోదు చేసారు ఎల్ కోట ఎస్ ఐ నవీన్ పడాల్ అందించిన సమాచారం మేరకు బాలిక వయసు 16 సంవత్సరాలు కాగా ఈమె లచ్చంపేటలోని ఆమె అమ్మమ్మ దగ్గర ఉంటూ ప్రతిరోజు గ్రామంలోని శివాలయం వద్ద జరిగే కోలాటంలో పాల్గొనే పాల్గొనేదని నిందితుడు మధు రెండేళ్లుగా ఆమె వెంటపడి ప్రేమిస్తున్నానని చెప్పి ఒక రోజు ఆమెను దగ్గర్లోని మామిడి తోటకు రమ్మని ఆమె అంగీకరించక పోయినా బలవంతంగా శారీరకంగా కలిశాడని ఈ మధ్య ఆమెకు విపరీతమైన జ్వరం రావడంతో వైద్యులకు చూపించిన తగ్గకపోవడంతో విశాఖపట్నంలోని అతను అన్నయ్య దగ్గరికి వెళ్ళగా ఆయన టెస్టులు స్కానింగ్ చేయించిన సందర్భంగా బాలిక గర్భవతిగా తేలడంతో విషయం బయటకు వచ్చిందని తల్లి కూతుర్ని ఏం జరిగిందని అడగ్గా విషయం తల్లికి చెప్పడంతో అన్నయ్య పూడి కార్తీక ఇచ్చిన పిర్యాదు మేరకు కెజిఎచ్‌లో చికిత్స పొందుతున్న బాలిక వద్దకు వెళ్లి ఆమె ఇచ్చిన స్టేట్ మెంట్ నమోదు చేసి కేసు దర్యా ప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# గిరిజనుల అభివృద్ధి కోసం ఆది కర్మయోగి పథకంపై సమావేశం

**సారవకోట, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** మండల సమావేశ భవనంలో గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఆదికర్మయోగి అనే పథకం కార్యక్రమం గురించి రామకృష్ణాపురం సచివాలయం పరిధిలో ఉన్న కూర్మనాధపురం గ్రామం చిన్న కిట్టాలపాడు సచివాలయం పరిధిలో ఉన్న సవర బొంతు రెండు గిరిజన గ్రామాలను ఎంపిక చేసినట్లు డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్ తెలియజేశారు ఈ కార్యక్రమం పై ఈ రెండు సచివాలయ పరిధి సిబ్బంది తో మండల స్థాయి అధికారులు విద్యాశాఖ హౌసింగ్ శాఖ గ్రామీణ నేటి సరఫరా ఐటీడీఏ అంగన్వాడి మరియు లైనింగ్ శాఖాధికారులతో గురువారంసమావేశము నిర్వహించారు ఆది కర్మయోగి కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశము గిరిజన ప్రాంతాలలో ఉన్న గిరిజనులు జీవనోపాధి మెరుగుపరిచేందుకు వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం కోసం ఆది కర్మ యోగి యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రభాకర్ రావు ఎంఈఓ ఎంవి రమణ గ్రామీణ నేటి సరఫరా మరియు పారిశుద్ధ్యం ఏ ఈలు మధు ఐటీడీఏ నుండి మాస్టర్ ట్రైనర్ గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్యం ఏ ఈ పాతపట్నం నుండి ఎం ఉదయ శంకర్



హౌసింగ్ ఏఈ వైకుంఠరావు అంగన్వాడి నుండి సూపర్వైజర్ పద్మావతి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల తర్లి నుండి లెక్కలు స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు కే సింహాచలం మాలువ సచివాలయ కార్యదర్శి సునీల్ కుమార్ పాల్గొన్నారు ఈ కార్యక్రమం అవగాహన మరియు శిక్షణ లు

# ముఖ్య మంత్రి సహాయనిధి కింద రూ. 13,79,835 చెక్కులు అందజేత

**కోటబొమ్మాళి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కోటబొమ్మాళి తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో గురువారం ముఖ్య మంత్రి సహాయ నిధి రూ ,13,79,835 లబ్ధిదారులకు చెక్కులు అందజేత చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేదప్రజలకు వరం లాంటిదని, గతప్రభుత్వం పేదల ఆరోగ్యంవిషయంలోచాలా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, సారధ్యంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, వారి అభ్యున్నతికి, సంక్షేమం ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తున్నారని ,వైద్యం పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం ఎంత మొత్తంలో ఖర్చు పెట్టడానికైనా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. పేదల ప్రజల వైద్యం కోసం అందిస్తున్న నిధులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పార్టీలకు అతీతంగా కేవలం అర్హత ఆధారంగానే సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు అందిస్తున్నామని వివరించారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల కుటుంబాల్లో ప్రాణాలు



నిల బడుతున్నాయని అన్నారు. వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో బాధపడుతున్న వారి జీవితాల్లో ముఖ్య మంత్రి సహాయ నిధి వెలుగులు నింపుతుందని అన్నారు. రాష్ట్రంలో వైద్య విద్యకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు, పాల్గొన్నారు.

# కలుషితమైన బండారు వాని చెరువు

**సారవకోట, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** అలుదు గ్రామానికి చెందిన విజయ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ వారు అలుదు గ్రామ సమీపాన ఉన్నబండారు వాని చెరువు చుట్టుప్రక్కల పలు రకాల వ్యర్థాలు తో ఉండడం వలన గురువారం పారిశుద్ధ్య పనులు చేయించారుఆలుదు గ్రామం వద్ద ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న బండారు వాని చెరువు పూర్తిగాకలుషితమైంది ఈ చెరువుకి ఆనుకొని వ్యర్థపదార్థా లే కాకుండా చెత్తాచెదారం కొబ్బరి బోండాలు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు కోడి స్కిన్ తలకాయలు పొట్టు వ్యర్థాలు చెరువులో చెరువు గట్టుపై ప్రధాన రహదారిపై చెరువు గర్భంలో పిచ్చి మొక్కలు వ్యర్థ పదార్థాలు ప్రజలు పారవేయడం వలన పూర్తిగా కలుషితమై రహదారి వెంబడి వెళ్లే ప్రయాణికులు దుర్వాసనలు పిల్చడము అవుతుందిఒకప్పుడు ఈ చెరువులోనే స్నానం చేసేవాళ్లు ఈ చెరువు కింద సుమారు 180ఎకరాలు వరకు రైతులువ్యవసాయ భూమికి సాగునీరు వినియోగిస్తున్నారు కాలుష్యం నియంత్రణ కోసం సర్పంచు పంచాయతీ స్థాయి అధికారులు మండల స్థాయి అధికారులు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# స్మార్ట్ మీటర్ల పేరుతో విద్యుత్ భారం సహించేది లేదు..

**- విద్యుత్ అమరవీరుల ప్రతిజ్ఞ దినం....**

**నరసన్నపేట, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల నిర్ణయం వెనక్కి తీసుకోవాలని వామ పక్షాలు నరసన్నపేట మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నాలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సరిగ్గా 25 సం,,ల క్రితం విద్యుత్ సంస్కరణల పేరుతో భారీగా పెంచిన విద్యుత్ ఛార్జీలను వ్యతిరేకిస్తూ జరిగిన ప్రజా ఉద్యమంపై అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం జరిపిన పోలీస్ కాల్పుల్లో అసువులు బాసిన రామకృష్ణ, విష్ణు వర్ధన్ రెడ్డి, బాలస్వామి త్యాగాలను వృథా కానివ్వమని స్థానిక అంబేద్కర్ జంక్షన్ వద్ద వామపక్షాలు ప్రతిజ్ఞ దినం నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గంగరాపు సింహాచలం, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గత ప్రభుత్వ హయాంలో చేసిన వాగ్దానాలు మరచిపోయి మళ్ళీ విద్యుత్ సంస్కరణల పేరుతో ప్రజలపై ట్రూ అప్ ఛార్జీల పేరుతో, స్మార్ట్ మీటర్ల పేరుతో భారాలు



వేస్తే సహించేది లేదని అన్నారు. అమరవీరుల స్ఫూర్తితో మరో ప్రజాపోరాటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వైస్సార్సీపీ ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగిస్తే బద్దలు కొట్టండి అని చెప్పిన లోకేష్ ఈరోజు అడ్డుకున్న వారి వీపులు బద్దలు కొట్టిస్తున్నారని విమర్శించారు. ప్రజలను సమీకరించి పోరాడతామని హెచ్చరించారు. పాతికేళ్ళ క్రితం సంస్కరణల్లో భాగంగా శ్రీకాకుళం జిల్లాలో నరసన్నపేట, తూలుగు సబ్ స్టేషన్ల నుంచి విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరించాలని ప్రయత్నిస్తే అడ్డుకున్నామని, నేడు స్మార్ట్ మీటర్లు వ్యవసాయ, వాణిజ్య కనెక్షన్లకు బిగిస్తున్నారని అన్నారు. ఆదానీతో సెకీ ఒప్పందం రద్దు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ఓల్టేజ్ సమస్యను పరిశీలించిన విద్యుత్ శాఖ అధికారి

**: ఈఈ మురళీమోహన్**



**టెక్కలి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** మండలంలోని తొలుసూరుపల్లి పంచాయతీ సైనిక నగర్ సమీపంలో విద్యుత్ ఓల్టేజ్ సమస్యలపై ఇటీవల విద్యుత్ శాఖ న్యాయస్థానం పరిధిలో టెక్కలి బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ ఓల్టేజ్ సమస్యపై ఫిర్యాదు చేశారు. ఆ సమస్యపై విద్యుత్ శాఖ అధికారులు స్పందించి బుధవారం విద్యుత్ శాఖ అధికారి ఈఈ మురళీమోహన్ తమ సిబ్బందితో సైనిక్ నగర్ లో ఉన్న పలు వీధులను పలు విద్యుత్ మీటర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైనిక్ నగర్ లో ఉన్న ప్రజలు చాలామంది 1కిలో వాట్ పొంది ఉన్నారని, ప్రతి ఒక్కరూ ఏసీలు ఉన్నవారు 3కిలో వాట్ కి, లేనివారు 2 కిలో వాట్ తప్పనిసరిగా మార్చుకోవాలని, లేదంటే ఇలాంటి సమస్యలు తరచూ వస్తాయని విద్యుత్ వినియోగదారులకు వివరించారు. ఓల్టేజ్ సమస్యను త్వరలోనే పరిశీలించి, ఉన్నత అధికారులకు నివేదిక పంపించి త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని వినియోగదారులకు తెలియజేశారు. ఆయనతోపాటు విద్యుత్ సిబ్బంది, మండల బిజెపి అధ్యక్షులు జర్జాన రాంజీ,గోపి స్థానిక వీధివాసులు ఉన్నారు.

# నీట మునిగిన ప్రాంతాలను సందర్శించిన ఎమ్మెల్యే శంకర్

**- పునరావృతం కాకుండా చర్యలు చేపడతాం**

**- శాసనసభ్యులు గొండు. శంకర్**



**శ్రీకాకుళం, ఆగస్టు28, మేజర్‌న్యూస్:** అధిక వర్ష ప్రభావం వలన నీటమునిగిన ప్రాంతాలను శాసనసభ్యులు గొండు. శంకర్ పరిశీలించారు. మునిసిపాలిటీ అధికారులతో చర్చించి తగు సూచనలు ఇచ్చారు. ఇందులో భాగముగా ఆయన మాట్లాడుతూ ఇటువంటి విపత్తులలను రానున్న రోజులలో పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని, దీనికి కొంత సమయం పడుతుందని, కేంద్ర మంత్రి కింజరాపు.రామ్ మోహన్ నానాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చన్నాయుడు, జిల్లా కలెక్టర్ కు, పరిస్థితులను వివరిస్తానని, వీలైనంత త్వరలో ఈ సమస్యకు పరిస్కారమందిస్తానని తెలిపారు. నిన్న ఉదయం నుండి ఎడదడుపుగా కురుస్తున్న వానలకు మెట్టప్రాంతాలలో వర్షపు నీటితో జలమయయ్యి, వాహన చోదకులకు, స్థానికులకు అంతరాయం కలిగిన విషయం విదితమే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ జలమయమైన ప్రాంతాలను సందర్శించారు. వాళ్ల ప్రాంతాల్లోఎక్కువగా నిలవా ఉండిపోవడంతో, తత్వరమే మునిసిపాలిటీ అధికారులతో మాట్లాడి, వారికి తగు సూచనలు అందిస్తూ, వెనువెంటనే నిల్వా నీళ్లను ప్రక్కదారి మళ్లించేవిధంగా జాగ్రత్తులు తీసుకొని, వాహన చోదకులకు, స్థానికులకు ఉపశమనం కలిగించారు. ఈ సుడిగాలి పర్యటనలో టీడీ నగర, మండల అధ్యక్ష బృందం, మునిసిపాలిటీ అధికారులు, టీడీపీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బందికి ఘన వీడ్కోలు చేసిన కూటమి నాయకులు



**అచ్చుతాపురం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** చీమలపల్లి గ్రామ సచివాలయంలో పనిచేసి బదిలీ అయిన సిబ్బందికి కూటమి నాయకుల ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, సచివాలయ సిబ్బంది ఘనంగా వీడ్కోలు తెలిపారు. గ్రామ సర్వేయర్ డి. సూరజ్‌కుమార్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ఎం. భాస్కర్‌రావు, ఏఎన్‌ఎం కె. దేవుడమ్మ, పశుసంవర్ధక శాఖ అధికారి రాజ్‌కుమార్, డిజిటల్ అసిస్టెంట్ ఎం. వినోద్‌కుమార్ లకు శాలువాలు కప్పి సన్మానం చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పైలా రామునాయుడు, మాజీ సర్పంచ్ శివ అప్పారావు, గ్రామ ఉప సర్పంచ్ గుర్రాల శివ, పెయ్యల గిరి, జలపాల నూకరాజు, శేషు, సచివాలయ సిబ్బంది, సెక్రటరీలు, వీఆర్వోలు పాల్గొన్నారు. సేవలను గుర్తించిన గ్రామస్థులు హృదయపూర్వకంగా వీడ్కోలు చెప్పడం విశేషం.

## అఖిలభారత్ ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో రాంబిల్లిలో పోస్టర్ల ఆవిష్కరణ



**అచ్యుతాపురం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వర్యంలో గురువారం, రాంబిల్లి మండలం రాంబిల్లి నాలుగు రోడ్లో ఐద్వా అనకాపల్లి జిల్లా జాయింట్ సెక్రెటరీ సిహెచ్ మంగతాయారి మాట్లాడుతూ అక్టోబర్లో 13 14 15 తేదీల్లో ఐద్వా రాష్ట్ర మహాసభలో జరుగుతూ ఉన్నాయి ఆ సందర్భముగా ఈనెల 31వ తేదీని అనకాపల్లి జిల్లా కసింకోటలో ఐద్వా జిల్లా మహాసభలు జరుగుతూ ఉన్నాయి అందువలన ఈరోజు రాంబిల్లిలో స్థానిక కమిటీ సభ్యులతో పోస్టల్ విడుదల చేయడం జరిగింది. ఈ మహాసభ సందర్భముగా స్థానిక సమస్యలు రాంబిల్లి ఏతపేటలో కాలవలు సమస్యల మీద అక్కడున్న స్థానికులు ఇబ్బంది పడుతున్నారని స్థానిక సమస్య పరిష్కారం చేయాలని మహిళలకి ఉపాధి కల్పించాలని మద్యం మత్తు పదార్థాలను నియంత్రించాలని డ్వాక్రా మహిళలకు జీరో వడ్డీకే రుణాలు ఇవ్వాలని ఫ్రీ బస్సులు రాంబిల్లి మండలానికి పెంచాలని మత్స్యకారి మహిళలకు ఉపాధి కల్పించాలని బ్రాండ్ లో మహిళా కార్మికులకు కనీస వేతన 21000 ఇవ్వాలని ఈ కార్యక్రమంలో రాజేశ్వరి లక్ష్మీ భవాని దేవి జగదీశ్వరి తలుపులమ్మ పైడమ్మ మాతమ్మ కనకమాలక్ష్మి రామలక్ష్మి వెంకటలక్ష్మి రమణమ్మ వరహాలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖకు చేరుకున్న మంత్రి లోకేష్

### విమానాశ్రయంలో ఘన స్వాగతం

**విశాఖపట్నం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** రాష్ట్ర, విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ గురువారం విశాఖపట్నం చేరుకున్నారు. వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన నారా లోకేష్ కు పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ శ్రీ భరత్, హోంమంత్రి వంగలపూడి అనిత, గంటా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, బండారు సత్యనారాయణమూర్తి, విష్ణుకుమార్ రాజు, పి.గణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మేయర్ పీలా శ్రీనివాస్ ఉన్నారు. విమానాశ్రయంలో ప్రజలు, కార్యకర్తలను కలిసి అర్జీలు స్వీకరించారు. శుక్రవారం ఉదయం వైజాగ్ కన్వెన్షన్ లో జరిగే ఐసీఏఐ నేషనల్ కాన్ఫరెన్స్ లో మంత్రి లోకేష్ పాల్గొననున్నారు. ఆ తర్వాత చంద్రంపాలెం జడ్పీ హైస్కూల్ లో ఏఐ ల్యాబ్స్ ను మంత్రి లోకేష్ ప్రారంభిస్తారు.

## ఆటో కార్మికులను ప్రభుత్వం అన్ని విదాల ఆదుకోవాలి

### అచ్చుతాపురం ఆటో యూనియన్ సభ్యులు ర్యాలీ



**అచ్చుతాపురం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలి, ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి ఆటో యూనియన్ సభ్యులు డిమాండ్ అచ్చుతాపురం మండలంలో అచ్యుతాపురం జంక్షన్లో, హై స్కూల్ వద్ద గురువారంఆటో కార్మికులు భారీ నిరసన కార్యక్రమం జరిగింది. అచ్చుతాపురం హై స్కూల్ వద్ద అనకాపల్లి అచ్చుతాపురం రహదారిపై కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు. సందర్భంగాఆటో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ ఆటో కార్మికులు నిరుద్యోగులుగా ఉంటూ ప్రభుత్వం ఉపాధి కల్పించకపోయినా అనేకమంది వ్యవసాయం లాభసాటిగా లేకపోవడంతో ప్రైవేట్ ఫైనాన్స్ దగ్గర అప్పులు చేసి బ్యాంకుల దగ్గర లోన్ తీసుకొని ఆటోలు కొనుగోలు చేసి ప్రతినెల ఫైనాన్సర్లకి కిస్తీచెల్లిస్తూ పిల్లల చదివించుకుంటూ కుటుంబాలను పోషించు కునేవాళ్ళము రాష్ట్రంలో సుమారు పది లక్షల మంది ఆటో డ్రైవర్లకు స్వయం ఉపాధి పొందుతున్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే బేరాలు తగ్గుతాయి. ఉపాధికి దెబ్బతింటుంది. ఉచిత బస్సు ప్రయాణానికి ఆటో కార్మికులుగా మేము వ్యతిరేకం కాదు.ఎన్నికల్లో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆటో కార్మికులకు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం కింద సంవత్సరానికి 25000 ఇచ్చి ఆదుకోవాలి.ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ పై విధించిన వాట్ వ్యాట్ తగ్గించాలి. 2019లో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 21 రద్దు చేయాలి. అన్ని రకాల పెంచిన ఫీజులు పెనాల్టీలు తగ్గించాలి.

### వాడ్రా పల్లిలో

## గ్రంథాలయ వార్షికోత్సవ వేడుకలు



**మునగపాక, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** మండలంలో వాడ్రాపల్లి గ్రామం లో జోగినాయుడు మాస్టారు గ్రంథాలయ 14 వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా పిల్లలకు పలు ఆటల పోటీలు నిర్వహించారు. గురువారం పిల్లలకు డిబేట్ మరియు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుంది. 29 తేదీ శుక్రవారం గ్రంథాలయ వార్షికోత్సవ ముగింపు వేడుకలు మరియు గ్రంథాలయ నిర్మాణ కర్త స్వర్గీయ పెతకం శెట్టి బాబురావు జయంతి వేడుకలు సందర్భంగా ప్రముఖ వైద్య నిపుణులు కిమ్స్ ఐకాన్ ఎండి డాక్టర్ సతీష్ కుమార్ మరియు ప్రవాస వాడ్రాపల్లి కార్మిక వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో గ్రామంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు మరియు ఆటల పోటీల విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని గ్రంథాలయ గౌరవధ్యక్షులు పెతకంశెట్టి రామజోగినాయుడు , బొడ్డేడ సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్ల అప్పలనాయుడు, కాండ్రేగుల శ్రీను, కొణతాల శివరామకృష్ణ,మరియు ఆటల పోటీల కోఆర్డినేటర్స్ కొయిలాడ వసంత, సూరిశెట్టి జ్యోతి, కమిటీ సభ్యులు మల్ల జోగినాయుడు, మొల్లేటి రవి, ఆడారి బాలాజీ, బత్తిన నాయుడు, యల్లపు గణేష్, కాండ్రేగుల హెమేష్ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్కు అంతరాయం

**సబ్బవరం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం లో సబ్బవరం-01 సెక్షన్ పరిధిలోని 33/11 కె.వి సబ్బవరం సబ్ స్టేషన్ పరిదిలో 11 కె.విసబ్బవరం ఎం.హెచ్.యు టౌన్ 01 ఫీడర్ ప్రీ మాన్సూన్ ఇన్స్పెక్షన్ ( పి ఎం ఐ ) జరుగుతుంది. కావున ( శుక్రవారం ) ఉదయం 09:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు ఆయా ఫీడర్ పరిధిలోని సబ్బవరం జోడిగుళ్ళు జె ఎన్ చిన్నగొల్లలపాలెం, పేద నాయుడుపాలెం, చిన్నయ్యపాలెం, ఆదిరెడ్డిపాలెం , గొట్టివాడ, గాలిభీమవరం, లగిసెట్టిపాలెం, రావాలమ్మపాలెం, అరిపాక గ్రామాల వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున ఆయా గ్రామాల ఏపీ ఈ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్ రామకృష్ణ ఉపెరగటంలో తెలిపారు.

## శ్రీ నూకాలమ్మ తల్లి దేవస్థానం నూతన కమిటీ ప్రమాణస్వీకారం

### చైర్మన్‌గా కోరుప్రోలు శ్రీనివాసరావు నియామకం





**నర్సీపట్నం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం అభిద్ సెంటర్‌లో గల శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ కమిటీని గురువారం కౌన్సిలర్ చింతకాయల రాజేష్ మరియు దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఉమాదేవి నూతన కమిటీ చే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈవో సాంబశివరావు సమక్షంలో ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రాజేష్ నూతన కమిటీ కు కండవాలు కప్పి కమిటీ సభ్యులను పరిచయం చేశారు. నూకాంబిక అమ్మవారి ఆలయ చైర్మన్‌గా కోరుప్రోలు శ్రీనివాస్‌రావు, వైస్ చైర్మన్‌గా దాడి శ్రీను బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కమిటీ సభ్యులందరినీ ఈవో సాంబశివరావు ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా చింతకాయల రాజేష్ మాట్లాడుతూ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారి ఆదేశాల మేరకు నూతన ఆలయ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. గత ఐదు సంవత్సరాలుగా అమ్మవారి పండుగలు అంతంత మాత్రంగానే జరిగాయని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో అంగరంగ వైభవంగా అమ్మవారి జాతర నిర్వహించామని గుర్తుచేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో నూతన ఆలయ నిర్మాణానికి అప్పటి మంత్రిగా ఉన్న అయ్యన్నపాత్రుడు గారి కుటుంబ సభ్యులు పది లక్షలు దేవాదాయశాఖకు కట్టడంతో 40 లక్షల రూపాయలు కేటాయించిందని తెలిపారు. ఆ నిధులతో ఆలయ నిర్మాణ పనులు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వ హయాంలో జరిగాయని కానీ, ఆలయం పూర్తికాకముందే స్లాబ్ లీకేజీలు, గర్భగుడిలో స్లాబ్ వేయడం వంటి నిర్మాణ లోపాలు చోటు చేసుకున్నాయని అన్నారు. గుడి పూర్తి చేయడానికి అవసరమైన నిధుల కోసం మరల స్పీకర్ అయ్యన్నపాత్రుడు తమ కుటుంబ సభ్యులతో కలిసి మరో 10 లక్షలు చెల్లించారని, దాంతో దేవాదాయ శాఖ నుండి మరో 40 లక్షల రూపాయలు కేటాయించారని తెలిపారు. త్వరలోనే ఆలయ నిర్మాణం పూర్తవుతుందని, కొత్తగా ఏర్పాటైన ఆలయ కమిటీ బాధ్యతగా అమ్మవారి ఉత్సవాలు, పండుగలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని సూచించారు. ఆలయ చైర్మన్ కోరుప్రోలు శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారికి మరియు వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి పండుగను అత్యంత వైభవంగా నిర్వహించామని, రానున్న రోజుల్లో అమ్మవారి ఉత్సవాలను మరింత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తామని తెలిపారు.

# షన్ వ్యవస్థ ప్రక్షాళన కోసమే స్మార్ట్ కార్డులు



**ఆమదాలవలస, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** రేషన్ వ్యవస్థలో ఉన్న లోపాలను సరి చేసేందుకే కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. ఆమదాలవలస మండలం తొగరాం గ్రామ సచివాలయంలో వినియోగదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు రేషన్ సరుకులను సులభతరంగా అందజేసేందుకు ఈ స్మార్ట్ కార్డులు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. రేషన్ వ్యవస్థలో అక్రమాలను నిలుపుదల చేయడానికి క్యూఆర్ కోడ్ తో కలిగిన స్మార్ట్ కార్డులను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రేషన్ సరుకులు పక్క త్రోవ పట్టించి కోట్లాది రూపాయలు అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. పేదలకు అందించే రేషన్ బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు, దేశాలకు ఎగుమతి చేసి వైసీపీ నాయకులు ప్రజలను నిలువుగా దోచుకున్నారని తెలిపారు. ఇలాంటి అక్రమాలను నిలువరించేందుకే కూటమి ప్రభుత్వం రేషన్ వ్యవస్థను పటిష్టం చేసిందని తెలిపారు. కొత్త స్మార్ట్ కార్డులు లబ్ధిదారుల వివరాలు, వారికి అందాల్సిన సరుకులతో పాటు రేషన్ వ్యవస్థకు సంబంధించిన అన్ని వివరాలు క్యూఆర్ కోడ్ ద్వారా తెలుసుకోవచ్చునని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో స్మార్ట్ కార్డులను కుటుంబాలకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న అయోధ్య రాముని వినాయక విగ్రహం



**ఆమదాలవలస, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలంలోని పలు గ్రామాల్లో వినాయక చవితి పండగ సందడి మొదలైంది. గ్రామాల్లోని యువత అంతా కలిసికట్టుగా కలిసి మండపాలు ఏర్పాటు చేసుకొని వినాయకుని ప్రతిమలను బుధవారం ప్రతిష్టించారు. రకరకాల వినాయకుల విగ్రహాలు ఏర్పాటు చేయడంతో ఆకట్టుకుంటున్నాయి. పురుషోత్తపురం గ్రామంలో బంగ్లా వీధి వద్ద ఏర్పాటుచేసిన అయోధ్య రాముని వినాయకుడు ఎంతో ఆకర్షణగా నిలుస్తుంది. ప్రతి ఏడాది ఘనంగా నిర్వహించుకునే వినాయక నవరాత్రి ఉత్సవాలను ఈ ఏడాది శ్రీ మారుతీ నవ యువజన కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. అయోధ్య రాముడి వినాయక విగ్రహాన్ని చూసేందుకు గ్రామస్తులు, పరిసర ప్రాంతాల గ్రామస్తులు తరలి వస్తున్నారు.

## ఆకస్మికంగా పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ పరిశీలకులు



**సారవకోట, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** మండలంలో వడ్డీని వలస ప్రాథమిక పాఠశాల ఆలుదు మోడల్ ప్రాథమిక పాఠశాల లతో మరికొన్ని పాఠశాలలను జిల్లా విద్యాశాఖ పరిశీలకులు తాడేల వెంకట్రావు గురువారం సందర్శించి పరిశీలించారు అనంతరం విద్యార్థుల యొక్క చదువు యొక్క సామర్థ్యాలను మధ్యాహ్నం భోజనం పథకం పాఠశాలల ఆవరణ ప్రాంతాలలో పారిశుధ్యం పై ఎఫ్ ఏ వన్ పరీక్షలు యొక్క అసెస్మెంట్ పుస్తకాల్లో రాసి వాటినే ఆన్లైన్లో నమోదు చేయాలని మరియు విద్యార్థులు ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని విద్య పట్ల మరికొన్ని అవగాహనలు కల్పించారు ఈయనతో పాటు ఎంఈఓ ఎంవి రమణ ఎంఈఓ 2 కే భూలక్ష్మి ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు

## సావిత్రమ్మ నేత్రాలు సజీవం

### రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహన్ రావు



**శ్రీకాకుళం, ఆగస్టు 28, మేజర్ న్యూస్:** 40వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల (ఆగష్టు 25 %-% సెప్టెంబర్ 8) లో భాగంగా చిత్రరాజన్ వీధి నివాసి భారటం సావిత్రమ్మ (85) మరణానంతరం కుటుంబ సభ్యులు నేత్రదానం చేశారు. వారి కుమారులు భారటం మల్లికార్జున, భారటం బొజ్జిబాబు, యల్.సంతోష్ నిర్ణయంతో, సమాచారం అందుకున్న రెడ్‌క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు ఆధ్వర్యంలో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రానికి చెందిన టెక్నీషియన్ పూతి సుజాత, చిన్ని కృష్ణ నేత్రాలను సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహన్ రావు మాట్లాడుతూ సావిత్రమ్మ నేత్రాలు సజీవంగా నిలిచాయని, ఆమె ద్వారా మరో ఇద్దరికి కంటి చూపు లభిస్తుందని తెలిపారు. సావిత్రమ్మ మృతికి సంతాపం తెలియజేస్తూ, దాత కుటుంబానికి అభినందించారు. ప్రజల్లో నేత్రదానం పై అవగాహన పెరుగుతోందని, అంధత్వ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. నేత్రదానం చేయదలచిన వారు 78426 99321 నంబరుకు సంప్రదించవచ్చని కోరారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ బి.మల్లేశ్వరరావు, ట్రెజరర్ కె.దుర్గ శ్రీనివాస్ మరియు సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రులు సామరస్యంతో నిర్వహించుకోవాలి..



**నరసన్నపేట, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను ఎస్పై దుర్గాప్రసాద్ పరిశీలించారు. జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాలతో గురువారం పట్టణంలో వినాయక విగ్రహాలను ప్రతిష్టించిన మండపాలను సందర్శించి భద్రత ఏర్పాట్లు పరిశీలించారు. ఈ క్రమంలో వినాయక మండపాల వద్ద కమిటీ సభ్యులతో ఎస్పై దుర్గాప్రసాద్ మాట్లాడుతూ నిబంధనల మేరకు జాగ్రత్తలు పాటించాలని,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు జరగకుండా భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని, ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని, కమిటీ సభ్యులకు సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100, 112 నెంబరకు సమాచారం అందివ్వాలని, పోలీసు శాఖ తరపున అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని , నిమజ్జనం సమయంలో పోలీసు శాఖ జారీ చేసిన నిబంధనలు తప్పకుండా పాటించాలని కోరారు. మండపాలు వద్ద ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్, అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టి, నిమజ్జన తేదీ,సమయం ముందుగా తెలపాలని, నిమజ్జన రోజున అనుసరించవలసిన జాగ్రత్తలు పై సూచనలు చేశారు.

## ప్రతిష్టాత్మకంగా కొత్తమ్మతల్లి జాతర నిర్వహించాలి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళిలో కొలువై ఉన్న కొత్తమ్మ తల్లి జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దేవాదయ శాఖ అధికారులను ఆదేశించారు. వచ్చే నెల 23 నుంచి 25 వరకు జరగ నున్న పండగ మహోత్సవం నేపథ్యంలో గురువారం నిమ్మాడ కార్యాలయంలో కొత్తమ్మతల్లి జాతర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రముఖ ఆలయాల తరహాలో క్యూలైన్లు అవసరం. ఉచిత దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి. ప్రతి వంద మీటర్లకు తాగునీరు, పాలు వంటి సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలి. కొత్తపేట నుంచి విద్యుత్తు అలంకరణ చేయాలని సూచించారు.క్రీడా పోటీలు, వివిధ సాంస్కృతిక, శోభాయాత్ర, వంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

## కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు అన్న ప్రసాదం



**ఆమదాలవలస, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమదాలవలస పట్టణంలో గల లెపర్సీ కాలనీకు చెందిన పేదలకు గురువారం అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామానికి చెందిన పైడి ధరణి, జ్యోత్స్నరాణి దంపతుల కుమారుడు కార్తికేయ పుట్టినరోజు సందర్భంగా సుమారు 50 మంది అనాధలకు, వృద్ధులకు అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగిందని కృత్విక్ ఫౌండేషన్ చైర్మన్ చిగురుపల్లి చిన్ను తెలియజేశారు. సమాజ సేవ చేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో జన్మదినం సందర్భంగా పేదలకు అన్న ప్రసాద వితరణ చేసిన ధరణి దంపతులకు ధన్యవాదములు తెలియజేశారు. శుభకార్యాలు జరిగే సమయంలో పేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సమాధి సేవ చేస్తే పేదరికం నిర్మూలించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యువత పాల్గొన్నారు.

## సిసి రోడ్ పనులను ప్రారంభించిన సర్పంచ్ శంకర్..



**నరసన్నపేట, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని బండి వీధి సిసి రోడ్డు పనులను సర్పంచ్ బూరళ్ళ శంకర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో సిసి రోడ్ నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేస్తున్నామని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధి నుండి మూడు లక్ష రూపాయలతో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాగోటి రాజారావు, వార్డు సభ్యులు చంద్రభూషణ గుప్తా, సింహాచలం, వీధివాసులు పాల్గొన్నారు..

# సెయింట్-గోబైన్ ఆధ్వర్యంలో గ్రామీణ మహిళలకు సాధికారత శిక్షణ

**అచ్యుతాపురం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** గ్రామీణ మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించాలనే లక్ష్యంతో సెయింట్-గోబైన్ సంస్థ ఆర్ ఏ సి ఎల్ డి సమన్వయంతో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ స్కిల్స్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ ప్రారంభించింది. ఈ శిక్షణలో భాగంగా మహిళలకు బ్యూటీ పార్లర్ నిర్వహణ నైపుణ్యాలు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ ఆర్ శివ ప్రసాద్, ప్లాంట్ హెడ్ శివ కుమార్, అచ్యుతాపురం సర్పంచ్ విమల నాయుడు, మాజీ ఎంపీపీ కోన సంధ్యబుజ్జి, వైస్ ఎంపీపీ వాసుపల్లి పద్మావతి, శ్రీనివాసరావు, సెక్రటరీ శైలజ పాల్గొన్నారు. ప్రసంగించిన ప్రముఖులు మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక స్థితిని బలోపేతం చేసుకోవాలని సూచించారు.



ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు మహిళా సాధికారతకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

# బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేయవద్దు

**రాష్ట్ర హోం మంత్రికి వినతి పత్రం అందజేసినా రాజయ్యపేట గ్రామస్తులు**



**నక్కపల్లి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** హెట్రో డ్రగ్స్ కంపెనీ వల్ల అనేక రోగాలు క్యాన్సర్, కిడ్నీ వ్యాధులు, ఆడపిల్లలకి గర్భిణీలు ఉండకపోవడం,ఇప్పుడు బల్క్ డ్రగ్స్ పార్క్ ఏర్పాటు చేస్తే మరింత తీవ్రంగా రోగాలు తో ఎక్కువ ఇబ్బంది పడాల్సి వస్తాద ని బల్క్ డ్రగ్ పార్క్ వద్దు మా గ్రామమే ముద్దు"అని రాజయ్యపేట గ్రామస్తులు ముక్త కాంఠం తో రా ష్ట్ర హోం మంత్రి అనితమ్మకు వినతి పత్రం అందజేసారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం లో రాజయ్యపేట గ్రామస్తులు మంత్రిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడాడు వేట కు ఇంతకుముందు ఒక మైళ్ళు దూరంలో చేపలు పడేవి ఇప్పుడు 30, 40 మైళ్ళు దూరం వెళ్లినే గాని చేపలు పడడం లేద ని దానివలన మాకు జీవనోపాధికి చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు.

పర్యావరణానికి, ప్రజలు ఆరోగ్యాలకు, మత్స్యకారుల జీవనోపాధికి నష్టం కలిగించే బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేయవద్ద న్నారు. తొండంగి మండలంలో యూ.కొత్తపల్లి వద్ద ఏర్పాటు చేసే బల్క్ డ్రగ్ పార్క్ ను అక్కడ ప్రజలు వద్దని వ్యతిరేకిస్తే అక్కడినుండి తెచ్చి మా గ్రామంలో పెడుతున్నార న్నారు. రాష్ట్ర హోం మంత్రి అనితమ్మ మీ సమస్యను సి.ఎమ్ దృష్టి కి తేసుకోని వెళ్తనన్నాను.

# 30న కలిగొట్లలో జాతి నేతల విగ్రహాల ఆవిష్కరణ

**- విజయవంతం చేయాలని ఏ.ఐ.ఎస్ సంఘ నాయకులు విజ్ఞప్తి**



**దేవరాపల్లి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** ఆగస్టు 30న కలిగొట్ల గ్రామంలో మహనీయులు, రాజ్యాంగ రూప శిల్పి బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్, మాజీ భారత ఉప ప్రధాని డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ మహోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల కమిటీ సభ్యులు తెలిపారు. భాగంగా ఉదయం 8 గంటల నుంచి గ్రామంలో మహనీయుల చిత్ర పటాలతో డప్పు కళాకారుల ప్రదర్శన, మహిళల కోలాటం, తీన్మార్ వాయిద్యం, మందు గుండు సామాగ్రితో ఊరేగింపు (జాతర) మహోత్సవం జరుగుతుందని ఆ సంఘ మండల అధ్యక్షులు కాట పల్లి అప్పారావు తెలిపారు. ఉదయం 10 గంటలకు జాతి నేతల విగ్రహాలను ఆవిష్కరిస్తారన్నారు. కార్యక్రమం అనంతరం భారీగా సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారన్నారు. కుల, మత, ప్రాంతీయ, లింగ బేధాలు లేకుండా మనుషులందరినీ భారతజాతిగా ప్రపంచం ముందు నిలిపిన ఆ మహనీయుల విగ్రహావిష్కరణలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని మండల అంబేద్కర్ ఆశయ సాధన సంఘం సభ్యులు విజ్ఞప్తి చేశారు.

# ఘనంగా గణనాథుని నవరాత్రుల మహోత్సవం



**సబ్బవరం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలంలో గణనాథుని నవరాత్రి మహోత్సవం సందర్భంగా మొగలిపురం గ్రామ పురవీధులలో యువకులు ఏర్పాటుచేసిన గణేశుని మండపాలను ఏపీ ఆయిల్ ఫెడ్ చైర్మన్,తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా అధ్యక్షులు,పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు గండి బాబ్జి గారు దర్శించుకుని ప్రజల సుభిక్షంగా ఉండాలని దేవుని ప్రార్థించడమైనది.ఈ కార్యక్రమంలో సబ్బవరం కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ గండి దేముడు బాబు , ఎం పి టి సి సభ్యులు తమరాన సన్యాసమ్మ బంగారు , అంగటి నానాజీ, వెన్నెల శంకర్,గండి దేవుళ్ళు,నరేష్, శీరంరెడ్డి గణేష్,లెక్కల శ్రీను , రాళ్లపల్లి బండయ్య,బైలపూడి రాంబాబు, పోతునాయుడు మొదలగు వారు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కుక్కల స్వైర విహారం



**అచ్యుతాపురం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** మండల వ్యాప్తంగా గ్రామాల్లో కుక్కలు ప్రజలను తీవ్రభయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. మోసయ్యపేట లో గుంపులు, గుంపులుగా రోడ్లపై తిరుగుతూ చిన్న పిల్లలు, మహిళలు, వృద్ధులు, సైకిల్, ద్విచక్రవాహనదారులను వెంబడించి పరుగుపెట్టిస్తున్నాయి. వీధికుక్కల స్వైర విహారంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రతి గ్రామాల్లో డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళ్లే మహిళలపై రాత్రివేళల్లో రోడ్లపైకి గుంపుగుంపులుగా వచ్చి రోడ్లపై నుంచి వెళ్ళే వారిపై దాడులు చేస్తుండడంతో కుక్కలు కనబడితే చాలు తీవ్రభయాందోళనకు గురవుతున్నారు. అధికారులు గ్రామాల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వీధి కుక్కల నుండి ప్రజలను కాపాడాలని ఆయా గ్రామస్తులు కోరుచున్నారు.

# విద్యుత్ అమరుల స్ఫూర్తితో మోదీ, అదానీల తీరుపై పోరాడుదాం

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు చిన్నయ్య పడాల్**

**చింతపల్లి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** విద్యుత్ అమర వీరుల స్ఫూర్తితో ఆదాని విద్యుత్ స్మార్ట్ మీటర్లు, ట్రూ అప్ చార్జీలకు వ్యతిరేకంగా పోరాటం చేద్దామని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు. బోనంగి చిన్నయ్య పడాల్ ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ ఎదురుగా గురువారం ఆనాడు విద్యుత్ సమస్యలపై పోరాటం చేసి తుపాకి కాల్పుల్లో మరణించిన విద్యుత్ పోరాటంలో అమరులైన రామకృష్ణ, విష్ణువర్ధన్ రెడ్డి, బాలస్వామి అనే ముగ్గురిని ఆనాటి ప్రభుత్వం కాల్చి చంపింది. వారు అమరులై 25 ఏళ్ళ నిండిన సందర్భంగా వారి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ 25 ఏళ్ల క్రితం అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్ చార్జీలకు వ్యతి రేకంగా పోరాడిన యోధులను ప్రభుత్వం కాల్చి చంపిందని గుర్తు చేశారు. వారి 25వ వర్ధంతిని పురస్కరించుకొని ఆ విద్యుత్ పోరాట యోధుల స్ఫూర్తితో ఆదాని స్మార్ట్ మీటర్లకు, ట్రూ అప్ చార్జీలకు వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్య వంతులుగా చేసి మళ్లీ పోరా టం చేయనున్నట్లు చెప్పారు. విద్యుత్తు అధికారుల ప్రమేయంతో దుకాణాల యజమానులకు, విద్యుత్ గృహ వినియోగదారులకు తమ దగ్గర ఉన్న విద్యుత్ మీటర్లు తీసి ఆదాని స్మార్ట్ మీటర్లు బలవంతంగా, దౌర్జన్యంగా బిగిస్తున్నారని ఆరోపించారు. ప్రజల యొక్క వ్యతిరేకత ఏమాత్రం పట్టిం చుకోవడం లేదని మండిప డ్డారు. విద్యుత్ గృహ, దుకాణ యజమానులను వ్యతిరేకించా లని కోరారు.



అనంతరం పార్టీ మండల కార్యదర్శి. పాంగి ధనుంజయ్ విద్యుత్తు అమర వీరుల పోరాటాల స్ఫూర్తితో రక్తంతో తడిసిన నేల ఎప్పుడు మీ పోరాటాలకి రుణపడి ఉంటుందని మీ వారసత్వాన్ని కొనసాగిస్తామని అమరులకు జోహార్లు అర్పిస్తూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల నాయకు లు సాగిన చిరంజీవి, మజ్జి రాంబాబు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్‌కు భూమి పూజ..



**నరసన్నపేట, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో అన్న క్యాంటీన్ భవన నిర్మాణానికి భూమి పూజ చేసి, శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన అన్న క్యాంటిన్ భవనం నిర్మాణం త్వరలో పూర్తి అవుతుందని ,నిత్యం వేలాది మంది పేదలు, కూలీలు లబ్ధి పొందుతారని పేర్కొన్నారు.పేదల ఆకలి తీర్చే లక్ష్యంతో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, డైరెక్టర్లు, పిఏసిఎస్ చైర్మన్, డైరెక్టర్లు, వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్, నీటి సంఘాల అధ్యక్షులు,సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు,ఇతర ప్రజాప్రతినిధులు, తహశీల్దార్ , ఎంపీడీవో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలు అమలుపై కూటమి నేతలను నిలదీయండి

**మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి**



**కొత్తూరు, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికల్లో కూటమి నేతలు ప్రజలకిచ్చిన హామీలు అమలుకు గ్రామాల్లో పర్యటించిన కూటమి నేతలను ప్రజలు నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే , వైసీపీ పార్టీ క్రమశిక్షణ సభ్యురాలు రెడ్డిశాంతి పిలుపు నిచ్చారు. పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం ఒండ్రుజోల పంచాయతీ కేంద్రంలోనిర్వహించిన బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం లో ఆమె పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వంలో రాక్షస పాలన తప్ప ప్రజాపాలన కరువైయ్యిందని అన్నారు. యాభై సంవత్సరాలు వయస్సు కలిగిన వారికి సామాజిక పెన్షన్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ముఖ్య మంత్రి ప్రజలను మోసం చేశారని అన్నారు. కార్యక్రమం అనంతరం ఆమె గ్రామంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.కార్యక్రమం లో కోపరేటివ్ సొసైటి మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ,మండల అధ్యక్షులు గండివలస ఆనందరావు,నిమ్మగడ్డ కృష్ణమూర్తి గంధవరపు నాగేంద్ర, ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు



**మెళియాపుట్టి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** అర్హులైన వారందరికీ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తుందని ఏఎంసీ డైరెక్టర్ పడాల శ్రీను అన్నారు. గురువారం మెళియాపుట్టి మండలంలోని చాపర గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్మార్ట్ రేషన్ కార్డులలో క్యూఆర్ కోడ్ పొందుపరిచారాని, కార్డు దారుడు రేషన్ తీసుకోగా నే మండల, జిల్లా కేంద్ర కార్యాలయాలకు సమాచారం అందుతుందని దీని వల్ల ఏ రోజు ఎంతమంది రేషన్ అందించారనే విషయం కూడా తెలుస్తుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మజ్జి పోలి నాయుడు, గేదెల నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ జ్ఞాన జ్యోతిలో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు





**నరసన్నపేట, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** గిడుగు రామ్మూర్తి జన్మదిన వేడుకలు పురస్కరించుకొని నేడు శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ యందు నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ వేడుకలలో వేషధారణ మరియు తెలుగు భాషా దినోత్సవ రూపంలో విద్యార్థులను ఉంచి తెలుగు భాష యొక్క ఔన్నత్యాన్ని తెలుపుతూ చిత్రలేఖనం పోటీలు కూడా నిర్వహించారు . విద్యార్థులకు తెలుగు భాష యొక్క గొప్పదనాన్ని గుర్తు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ మేనేజ్మెంట్ అయిన వెలమల భాస్కరరావు, బోర రామారావు, తర్ర సత్యనారాయణ, పాగోటి లక్ష్మీ, తెలుగు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డ్ ప్రజా పంపిణీలో విప్లవాత్మకమైన మార్పు..

**నరసన్నపేట, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** నరసన్నపేట గాంధీనగర్ ఒకటవ వీధిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణ బాబు, ప్రభుత్వం అవినీతి లేని రేషన్ అందించేందుకు వినూత్నంగా క్యూఆర్ కోడ్ తో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ నిర్వహించడం ప్రజా పంపిణీ వ్యవస్థలో ప్రభుత్వం తీసుకొచ్చిన అతి పెద్ద మార్పు అని ఉప సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డీలర్ పున్న భాస్కరరావు, అనిల్, నేతింటి విశ్వేశ్వరరావు పాల్గొన్నారు..



## ఐతంలో హ్యాక్ థాన్ ప్రోగ్రామ్



**టెక్కలి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** ఆదిత్య ఇంజనీరింగ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ,కళాశాల లో ఇంజనీరింగ్ విద్యార్థుల కు గురువారం ఇంటర్నల్ హ్యాకథాన్ ను నిర్వహించింది. ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆధునిక సాంకేతికతలలో వినూత్న పరిష్కారాలను ప్రదర్శించడానికి ఒక వేదికను అందించింది. ఈ హ్యాకథాన్ని ఇందులో డిజైన్ థింకింగ్, ఐడియేషన్, ప్రోటోటైపింగ్ ఆలోచనలను మెరుగుపరుచుకునేలా చేయబడింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథి గా డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు , కన్వీనర్ ప్రొఫెసర్ సతీష్, ప్రొఫెసర్ బి.కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. వీరంతా విద్యార్థుల్లో నూతన ఆవిష్కరణలు మరియు వ్యాపారోన్ముఖ దృక్పథాన్ని పెంపొందించడంలో, బహుళశాఖల బృందాలు ఎ 1 క్వాంటమ్ కంప్యూటింగ్, ఐ ఒ టి, సైబర్ సెక్యూరిటీ మరియు సస్టైనబిలిటీ వంటి విభాగాలలో ఉత్తమ బృందాలను ఎంపిక చేసింది.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

**సారవకోట, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** అంగూరు పంచాయతీ సవర అద్ద పనస గ్రామంలో గురువారం కూటమి ప్రభుత్వం నూతనంగా ముద్రించిన స్మార్ట్ రేషన్ కార్డులు రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ చేతుల మీదుగా లబ్దిదారులకు పంపిణీ చేశారు



వైఎస్ఆర్సిపి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి హయాంలో పిచ్చి ఆలోచనలతో తన ఫోటోతో ముద్రించిన కార్డులు గతంలో పంపిణీ చేశారు నీ విమర్శించారు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం లబ్దిదారులు ఫోటోతో ముద్రించిన రేషన్ కార్డులనుపంపిణీ చేయిస్తున్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చీటి వెంకటరమణ ఉప సర్పంచ్ పట్ట అప్పారావు కూటమి ప్రభుత్వ పార్టీ కార్యకర్తలు సడగాన ఇంద్రసేన మేన కాంతారావుపంచాయతీ కార్యదర్శి వీఆర్వో పాల్గొన్నారు.

# మెట్టూరు బిట్ 3లో సంత ఏర్పాటు నాబార్డ్ సహాయం

## సంత ప్రారంభించిన నబార్డ్ డి జి యం మురారీ

**కొత్తూరు, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలం మెట్టూరు బిట్ 3లో ఏర్పాటు చేసిన సంతను నాబార్డు డిజియం మురారీ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి స్వప్నిల్ జగన్నాద్ హాజరయ్యారు.ఈ సందర్భంగా పి ఓ స్వప్నిల్ జగన్నాద్ మాట్లాడు తూ గిరిజన ప్రాంతాల్లో గిరిజనులు పండిస్తున్న అటవీ ఉత్పత్తులకు మద్దత్తు ధర లభించడమే కాకుండా, విక్రయించేందుకు తగిన సదుపాయం కలుగు తుందన్నారు. గిరిజనులు అభివృద్ధికి ఇటువంటి బృహత్తర కార్యక్రమం చేపట్టిన సర్పంచ్ శ్రీనివాసరావు పీఓ అభినందిస్తూ ఐటీడిఏ నుండి ఏ సహకారం కావాలన్న చేయడానికి సిద్ధం గా ఉన్నామని అన్నారు. సంత ఏర్పాటు వలన గిరిజనులకు ఎంతో మేలు జరుగుతుందని, ఈ అవకాశన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని పీఓ అన్నారు. నాబార్డు డిజియం మురారీ మాట్లాడుతూ సంత అభివృద్ది కి నాబార్డుఆర్థిక సహాయంతో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. సంత ఏర్పాటు కు సర్పంచ్ శ్రీనివాసరావు కృషికి డిజియం అభినందించారు.ఈ సౌకర్యం ప్రతీ గిరిజనుడు ఉపయోగించు కోవాలని నాభార్డ్ డిజియం విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ శివ్వాల సూర్యం మాట్లాడుతూ తమ బ్యాంక్ నుండి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామన్నారు.గ్రామాల అభివృద్ధికి ఇటువంటి సర్పంచ్ అవసరమని, శ్రీనివాసరావు సేవలను ఆయన కొనియాడారు. ప్రారంభోత్సవ



కార్యక్రమంలో పాల్గొన్న మండల పరిషత్ నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం వలన గ్రామాలు ఎంతో అభివృద్ది చెందుతాయని అన్నారు. శ్రీనివాసరావు సర్పంచ్ బాధ్యత లు చేపట్టిన తర్వాత సంత ఏర్పాటు, మంచినీటి కొళాయిలు,రచ్చబండలు ఏర్పాటు , మురికి కాలువల్లో పూడికలు తొలగింపు,నిరంతరం వీధి దీపాల కు విద్యుత్ సరఫరా, వంటి కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. గ్రామం లో వీధి మధ్యలో ఉన్న స్మశానం ప్రజలు తరపున నాయకత్వం వహించి దానిని తొలగించి అదే స్థలంలో సచివాలయం నిర్మించారని అన్నారు. సర్పంచ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశరక్షణ కోసం సైనికుడి గా పనిచేశానని అదే విధంగా పుట్టిన గ్రామానికి ఏదైనా సేవ చేయాలని సంకల్పం తో ఇటువంటి కార్యక్రమాలు చేపట్టానని అన్నారు.కార్యక్రమంలో మండల అధికారులు కోయిలాపు సంజీవరావు, తొత్తడి పోలినాయుడు పడాల వెంకట కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లను సమర్థవంతంగా నిర్వహించండి

## - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ పరిధిలో గల గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్లను సమర్థవంతంగా నిర్వహించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధాన ఇంజనీరు పలమరాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ ఎన్ వి .నరేష్ కుమార్ , మెకానికల్ విభాగం ఇంజనీరింగ్ అధికారులతో తన చాంబర్లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో కమిషనర్ మాట్లాడుతూ ప్రతి CLAP వెహికల్, గార్బేజ్ టాన్స్ఫర్ స్టేషన్ వద్ద 45 నిమిషాలువేచి ఉండి CCS హాపర్ యూనిట్ తో చెత్తను –వేయాలి. ఒకవేళ CCS హాపర్లో కాకుండ క్రింద ప్లాట్ఫాం మీద చెత్త వేసినట్లయితే సదరు డ్రైవరు యొక్క జీతంని కోత విధించవలసిందిగా కమీషనర్ ఆదేశించారు. ప్రతిరోజూ గార్బేజ్ ట్రాన్సఫర్ స్టేషన్ వద్దకు వాహనాల ద్వారా వచ్చే చెత్త యొక్క సామర్థ్యానికి తగ్గట్టుగా క్లోజ్డ్ కాంట్రాక్ట్ సిస్టం ప్రాజెక్ట్ యొక్క సామర్థ్యం పెంచుకొనే కోణం లో మెకానికల్ పర్యవేక్షక ఇంజనీర్, ప్రధాన వైద్యాధికారి మరియు సదరు కాంట్రాక్టర్లను ఉమ్మడిగా పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కమీషనరు ఆదేశించారు.

గాజువాక వద్ద ఉన్న పోర్టబుల్ కాంపాక్టర్లను తక్షణమే వాడుకలోకి తీసుకురావలసిందిగా మరియు 15% ఫైనాన్స్ కమిషన్ నిధులతో కొనుగోలు చేయనున్న పోర్టబుల్ కాంపాక్టర్లను అవసరమున్న లలో అమర్చి చెత్తను క్రింద ప్లాట్ఫామ్ పై వేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే వాహణాలకు తక్షణమే ఫ్లీట్ కార్డును అందజేయవలసినదిగా ,ప్రస్తుతంలలో ఉన్న అన్ని సీసీ కెమెరాలను మరమ్మత్తులు చేసి వాడుకలోనికి తీసుకురావలసిందింగా MECHANICAL విభాగానికి కమిషనర్ ఆదేశించారు. ప్రతి లలో ల్యాండ్‌స్కేపింగ్ కు నిమిత్తం 20 నుండి 30 లక్షలకు అంచనా తయారు చేయమ ని ఆదేశించడం జరిగింది. ముందే ఆమోదం పొందిన మెటీరియల్ షార్టింగ్ సిస్టం యొక్క పనులను పూర్తి చేసి వెంటనే వాడుకలోకి తీసుకరావలసిందిగా ఆదేశించారు. ఎం ట్రో ల్యాబ్స్ వారు తయారు చేసిన వెహికల్ మెయింటనెన్స్' యాప్ ద్వారా మాత్రమే వాహనాల మరమ్మత్తులు నమోదు చేయవలసిందింగా ఆదేశించడం జరిగింది. GTS లకు సంబంధించి సెక్యూరిటీ నియామకం యొక్క పూర్తి, బాధ్యత, సంబంధిత GTS O&M ఏజెన్సీ వారే తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు కమీషనర్ ఆదేశించారు.



# డీఎస్సీలో మొదటి ర్యాంకు వచ్చిన ఆనంద్‌కు కాల్ లెటర్



**రావికమతం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** ఇటీవల విడుదలైన డిఎస్సి ఫలితాల్లో జిల్లాలో మొదటి ర్యాంకు సాధించిన విరోతి ఆనంద్ కు వ్యాయామ ఉపాధ్యాయునిగా జాయిన్ అవ్వాలని కాల్ లెటర్ ను జిల్లా సెలక్షన్ కమిటీ పంపింది. మండలంలో కొత్తకోట గ్రామానికి చెందిన ఆనంద్ వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. తల్లిదండ్రులు కాయ కష్టం చూస్తూ పెరిగిన ఆనంద్ కు వ్యాయమ ఉపాధ్యాయ వృత్తి చేపట్టాలని లక్ష్యంగా తీసుకున్నారు. ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు కొత్తకోట లో ప్రభుత్వ పాఠశాల కళాశాలలో చదివారు. ఆపై విశాఖపట్నం కృష్ణ కాలేజీలో డిగ్రీ పూర్తి చేశారు. 2018లో డీఎస్సీ ప్రవేశ పరీక్ష రాసినప్పటికీ క్వాలిఫై కాలేకపోయారు. స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనర్, ఫిజికల్ డైరెక్టర్ పోస్టులకు 2025లో నిర్వహించిన డీఎస్సీ ప్రవేశ పరీక్షల్లో మూడు విభాగాలలో పాల్గొన్నారు. వీటిలో ఉత్తమ ఫలితాలు సాధించారు. స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్లో మొదటి ర్యాంకు సాధించారు. ఈ పోస్ట్ ను ఆయన ఎన్నుకున్నారు దింతో .గురువారం నిర్వహించనున్న సర్టిఫికెట్ ల తనిఖీ కి రావాలని ఉత్తర్వులు అందెయి.

# ఇంటి పన్ను వసూలుకు మాత్రమే కనబడే పంచాయతీ అధికారులు



**రావికమతం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** మండలంలో మరుపాక పంచాయతీ దుర్గా నగర్ కాలనికి ఇంటి పన్ను వసూలుకు ఏడాది కి ఒకేసారి మాత్రమే పంచాయతీ అధికారులు కనిపిస్తున్నారని కాలనీ వసూలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పంచాయతీ కి దూరంగా రావికమతం నకు కలిపి ఉన్న ఈ కాలనీ వాసులు కు పారిశుధ్య పనులు ఎలాగూ ఉంటాయో తెలియదు. డ్రైనేజీ లు లేవు వీధి దీపాలు మొక్కుబడిగా అప్పుడప్పుడు అమర్చుతారు. త్రాగు నీరు సరఫరా అంత అంత మాత్రమే. ఈ కారణంగా ఈ కాలనిని రావికమతం లో కలపాలని కోరుతున్నారు.

# ప్రాణాలతో పోరాడి... ఆగిన తల్లి గుండె

## కోణం పాలెంలో పండగ పూట విషాదఛాయలు

## మృతురాలు అంగన్వాడి టీచర్గా విధులు నిర్వహించేది

**అచ్యుతాపురం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** "ప్రాణాంతక పరిస్థితిలో ఉన్నా, కడుపులో జిని బిడ్డ కోసం ఆరాటపడిన తల్లి రాజాన మాధురి ప్రాణాలు కోల్పోయింది.



ఈ సంఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని సృష్టించింది.జూన్ 26న మాధురి, గ్రామం నుంచి అచ్యుతా పురంలోని కంప్యూటర్ సెంటర్‌కి బైక్ మీద వెళ్తుండగా, విద్యుత్తు ఉపకేంద్రం దగ్గర లారీ చక్రాల కింద పడిపోయింది.

ఈ ప్రమాదంలో ఆమె రెండు కాళ్ళు గాయపడ్డాయి. అప్పటికే గర్భవతి అయిన ఆమెకు కడుపులో ఉన్న బిడ్డకు ఎటువంటి ఇబ్బంది రాకుండా వైద్యులు చికిత్స అందించారు. ఆర్థిక సమస్యల కారణంగా, విశాఖలోని వైద్యుల పర్యవేక్షణ తర్వాత, మాధురిని రాయపూర్‌లోని ఎయిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఏడు నెలల తర్వాత మాధురి మగ బిడ్డకు జన్మనిచ్చింది. కాగా, చికిత్సలో ఒక కాలు తీసేయాల్సి రావడం, పుట్టిన బిడ్డ రెండురోజుల్లో మృతి చెందడం కారణంగా మాధురి ఆరోగ్యం క్షీణించింది. కుటుంబాన్ని తిరిగి చూడకముందే ఆమె మంగళవారం ప్రాణాలు కోల్పోయింది.సీఐ నమ్మి గణేష్, అదనపు ఎస్సై వెంకటరావు కథనం ప్రకారం, మాధురి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు కొనసాగిస్తోంది తెలిపారు.

# సైబర్ క్రైమ్‌పై అవగాహన - ఎస్ఐ పి ప్రసాద్ రావు



**మునగపాక, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** మండలంలో తిమ్మరాజుపేట గ్రామంలో గురువారం ఎస్ఐ పి ప్రసాదరావు ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్ ఐ ప్రసాదరావు మాట్లాడుతూ సైబర్ నేరగాలపై , వారు చేస్తున్న మోసాలపై ప్రజలకు యువకులకు అవగాహన కల్పించారు, అపరిచిత వ్యక్తులు ఫోన్ చేసి ఓటీపీ నెంబర్లు అడిగితే చెప్పకూడదని, అలాగే యువత బెట్టింగులు, జూదం, మద్యానికి బానిస, గంజాయి వంటి, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అన్నారు, రాత్రి సమయాల్లో పని లేకుండా యువకులు ఖాళీగా తిరగ కూడదని , గ్రామాల్లో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులపై మాకు సమాచారం ఇవ్వాలని, అన్నారు, గణేష్ దసరా ఉత్సవాల్లో ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఐక్యమత్యంగా అందరూ కలిపి చేసుకోవాలని ఎస్ ఐ పి.ప్రసాదరావు అన్నారు.

# జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌ను కలిసిన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



**నర్సీపట్నం, ఆగస్టు 28, మేజర్ న్యూస్:** జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీర సూర్యచంద్ర గురువారం విశాఖలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. అల్లూరి విగ్రహమును బహుకరించారు. అనంతరం నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులను పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లినట్టు సూర్యచంద్ర తెలిపారు.

# దివ్యాంగులకు భోజనాలు అందజేసిన లలితా జ్యువెలర్స్ సిబ్బంది



**అచ్యుతాపురం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం, స్థానిక ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న దివ్యాంగుల విద్యార్థులకు ఒకరోజు భోజన సదుపాయం కల్పించడం అభినందనీయమని పాఠశాల వ్యవస్థాపకులు పిఎస్ఎ పట్నాయక్ అన్నారు. గురువారం లలితా జ్యువెలరీ మార్ట్ లిమిటెడ్ అనకాపల్లి బ్రాంచ్ పనిచేస్తున్న షోరూం మేనేజర్ డి ఎస్ ఎన్ పట్నాయక్, పి శశి భూషణ్ రావు మరియు జ్యువెలరీ సిబ్బంది ఆధ్వర్యంలో అచ్యుతాపురంలో దివ్యాంగుల ఆశ్రమ పాఠశాలల్లో సుమారు 60 మంది విద్యార్థులకు మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా షోరూం మేనేజర్ డిఎస్ఎన్ పట్నాయక్ మాట్లాడుతూ ఏ ఆసరా లేని దివ్యాంగులకు ఒక పూట భోజన సదుపాయం కల్పించడంలో ఆత్మసంతృప్తి కలిగిందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపిక బృందం మరియు విద్యార్థులు లలిత షోరూం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### పలాస బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్.




**పలాస, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని పలాస బార్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ఫయాజ్ అహ్మద్ (ఘని)అన్నారు.గురువారం విద్యా వాహిని జూనియర్ కళాశాల లో మండల న్యాయ సేవ సంఘం,పలాస వారి ఆధ్వర్యంలో పలాస జూనియర్ సివిల్ జడ్జ్ సూచనలపై ప్రత్యేక న్యాయవిజ్ఞాన సదస్సును కళాశాల ప్రిన్సిపల్ పి.తిరుమల రావు అధ్యక్షత నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ ఫయాజ్ అహ్మద్, సీనియర్ న్యాయవాదులు కె.దేవరాజు,డాక్టర్ కే.లోకేశ్వరరావు,అంది రామకృష్ణ పాల్గొని వివిధ చట్టాలపై, గిరిజనులకు గల హక్కులు,గిరిజనుల యొక్క సంక్షేమ పథకాల అమలు అంశాలపై, బాల్యవివాహాల నిషేధం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగం ద్వారా గిరిజనులకు కేటాయించిన భూములలో వారు మాత్రమే సేద్యం చేయాలని,వాటిపై హక్కులను కలిగి ఉంటారని ఆ భూములను ఇతరులు ఎవరు కూడా ఆక్రమించరాదని, గిరిజన ప్రాంతాల భూముల్లో గిరిజనులు మాత్రమే హక్కులను కలిగి ఉంటారని సెక్షన్ 5 తెలియజేస్తుందని తెలిపారు.అదేవిధంగా గిరిజనులకు షెడ్యూల్ తరగతుల వారికి కూడా కల్పిస్తున్న రిజర్వేషన్లను యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా మూఢాచారాలు కు లోబడి బాల్య వివాహాలు చేయరాదని 18 సంవత్సరాలు పూర్తికానిదే బాలిక ఒక బిడ్డకు జన్మనివ్వడం సరికాదని జన్మనివ్వడానికి దేహదారుఢ్యం కూడా సహకరించదని, అంతేకాకుండా ముఖ్యంగా యువత బాగా చదువుకుని అభివృద్ధిలోకి వచ్చి ఆర్థిక స్వావలంబన పొంది సమాజాభివృద్ధికి సహకరించాలని కోరారు.బాల్యవివాహం చేసుకున్న ఎడల అటువంటి వ్యక్తికి ఆ వివాహం జరిపించిన వారికి కూడా జైలు శిక్ష జరిమానాలు ఉన్నాయని తెలియజేశారు. చట్టం ప్రకారం మైనర్ బాల బాలికలపై ఏ విధమైనటువంటి అత్యాచారం లేదా అటువంటి ప్రయత్నం చేసిన కూడా కఠినంగా జైలు శిక్షలు ఉన్నాయని అంతేకాకుండా చరవాణి ద్వారా ఎన్ని ఉపయోగాలు ఉన్నాయో అన్ని అనర్థాలు కూడా ఉన్నాయని కాబట్టి మొబైల్ ని జాగ్రత్తగా వినియోగించాలని తెలిపారు. బాల బాలికల కు ఏదైనా ఇబ్బంది కలిగినప్పుడు ఉచిత న్యాయ సేవల టోల్ ఫ్రీ నెంబర్15100, బాలల రక్షణ ఫోన్ నెంబర్1098, కి ఫోన్ చేసి రక్షణ పొందవచ్చని తెలిపారు.ఈ సదస్సులో కళాశాల అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పిలిగ్రామ్‌కు శ్రీ సత్య సాయి విద్యా విహార్ విద్యార్థులు



**పలాస, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** ప్రశాంతి నిలయము (పుట్టపర్తి) లో ఈ నెల 30,31 తేదీలలో రెండురోజులు పాటు జరిగే జాతీయ ప్రశాంతి పిలిగ్రామ్ కు పలాస మండలం రామకృష్ణాపురం శ్రీ సత్యసాయి విద్యావిహార్ విద్యార్థులు పాల్గొననున్నారు.గురువారం రామకృష్ణ పురం పాఠశాల నుండి బయలుదేరిన 27 మంది విద్యార్థిని విద్యార్థులు ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వర రావు, ప్రిన్సిపాల్ ప్రీతి చౌదరి తోపాటు ప్రైమరీ ఇంఛార్జి, ఉపాధ్యాయులు,అసిస్టెంట్ మేనేజర్ తదితరులు స్వామివారిని దర్శించుకో నున్నారు.

# కంబిరిగాం భూములు నా ద్వారా కొనుగోలు చేయడం వాస్తవమే

### ప్రముఖ వ్యాపారవేత్త పెంట.ఉదయ్ శంకర్

### కోరాడ శ్రీనివాస్ ది నెంబర్ టు వ్యాపారమే..



**పలాస, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** పలాస మండలం కంబిరిగాం భూములు నా ద్వారా కొనుగోలు చేయడం వాస్తవమే కాని, చౌదరి కుటుంబీకుల నుంచి ఐదు ఎకరాలు భూమిని కోరాడ శ్రీనివాస్ కొనుగోలులో మధ్యవర్తిత్వం వహించానని, అనంతరం ఆ భూములు కొనుగోలులో తనకు ఎటువంటి సంబంధం లేదని, కోరాడ శ్రీనివాస్ ది అంతా దొంగ వ్యాపారమేనని కాశీబుగ్గ కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త పెంట ఉదయ్ శంకర్ అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కంబిరిగాం శ్మశాన వాటిక భూములపై తాను వివాదాలు సష్టిస్తున్నాననే ఆరోపణలో నిజం లేదని అన్నారు. వాస్తవానికి అక్కడ కోరాడ శ్రీనివాస్ 12.73 ఎకరాలు భూములు చౌదరి కుటుంబీకుల వద్ద నుంచి కొనుగోలు చేశారని,అందులో నా ద్వారా ఐదున్నర ఎకరాలు,రైతులు వద్ద నుంచి ఐదు ఎకరాలు కొనుగోలు చేశారన్నారు. కంబిరిగాం చౌదరి కుటుంబీకులు శ్మశాన వాటికకు 23 సెంట్లు వాటిలో విడిచిపెట్టి విక్రయాలు జరిపారని, అయితే కోరాడ శ్రీనివాస్ ఆ స్థలం కూడా కలిపి చదును చేయడంలో సమాధులు కూలగొట్టారని కాశీబుగ్గ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని,ఈ కొనుగోలు వ్యవహారంలో చౌదరి వద్ద కోరాడ శ్రీనివాస్ ఎకరా 1.11 కోట్ల రూపాయలు చొప్పున కొనుగోలు చేయగా,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎకరా 7.50 లక్షల చెప్పున్న కొనుగోలు చేసినట్లు స్టాంప్ డ్యూటీ చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారన్నారు.ఇలా ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతూ కోరాడ శ్రీనివాస్ కు తప్పుడు వ్యాపారాలు సాగించడం అలవాటేనని ఆరోపించారు. ఆ స్థలం పక్కనే మరో రియల్ ఎస్టేట్ వారు ఎకరా 40 లక్షల చొప్పున విక్రయిస్తున్నారని, కోరాడ శ్రీను ఆ ధరకు విక్రయించినట్లయితే ఎన్ని ఎకరాలు అయినా నేను కొనుగోలు చేయగలనని,ఆయన విక్రయానికి సిద్ధమేనా అని ప్రశ్నించారు.గతంలో మల్లా భద్రయ్య దుఖాణంలో గుమస్తాగా పనిచేసిన కోరాడ శ్రీను నేడు వెయ్యి కోట్లు ఆస్తి గడించానని చెప్పుకుంటున్నాడని, ఖైనీ, గుట్కా, గంజాయి, నల్లమందు, దొంగనోట్లు వంటి ఆక్రమ వ్యాపారాలు చేయడం వల్లే శ్రీను పదేళ్లలో వెయ్యి కోట్లు గడించారని,సాధారణ వ్యాపారాలు చేసిన వారు అంతగా గడించలేరని అన్నారు.చౌదరి భూములు విక్రయాలలో 23 శ్మశాన స్థలం మినహాయించి విక్రయించగా గత రెండు రోజులు క్రితం కోరాడ శ్రీను శ్మశాన స్థలం కూడా కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకొని, రిజిస్ట్రేషన్ కు సిద్ధపడినట్లు తెలిసిందన్నారు.అదే విధంగా తప్పుడు పత్రాలతో బ్యాంకుల నుంచి కూడా రుణాలు పొందుతున్నారని,ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన దొంగ వ్యాపారం చిట్టా చేటంత ఉందన్నారు.తన భాగోతం బయటపెడతానని, కోరాడ శ్రీను హెచ్చరించారని, నా భాగోతాలు, అక్రమాలు ఎమైనా ఉంటే బయటపెడితే దానికి సమాధానం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని,కోరాడ శ్రీను దొంగ వ్యాపారాలు కూడా తొందరలోనే మరి కొన్ని బయటపెడతానని హెచ్చరించారు.కంబిరిగాం శ్మశాన వాటిక స్థలం క్రయ,విక్రయాలు సరైన పద్ధతి కాదని దానికి నేను ఖండిస్తున్నానని ఉదయ్ శంకర్ స్పష్టం చేశారు.

## దేశవ్యాప్తంగా సరఫరా చైన్ కార్యకలాపాలను మరింతగా విస్తరించిన ఫ్లిప్‌కార్ట్



**విశాఖపట్నం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** భారతదేశపు స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, ఈరోజు దాని ప్రధాన పండుగ కార్యక్రమం ది బిగ్ బిలియన్ డేస్‌కు ముందు భారతదేశ వ్యాప్తంగా సరఫరా చైన్ మౌలిక సదుపాయాల యొక్క ప్రధాన విస్తరణ కార్యక్రమంను గురించి వెల్లడించింది. ఉత్తరప్రదేశ్ (వారణాసి, ఆగ్రా, ఘజియాబాద్), బీహార్ (పాట్నా), హర్యానా (మనేసర్), మరియు త్రిపుర (అగర్తల) వంటి కీలక రాష్ట్రాలలో కొత్త ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లు (ఎఫ్ సి లు) , తుది మైలు హబ్‌లను జోడించడంతో, ఫ్లిప్‌కార్ట్ తమ ప్రాంతీయ కార్యకలాపాలను మరింతగా విస్తరిస్తున్నట్టు ఫ్లిప్కార్ట్ సరఫరా చైన్ విభాగ హెడ్ హేమంత్ బద్రి తెలిపారు. వేగవంతమైన పండుగ డెలివరీలను అనుమతిస్తుంది మరియు వేలాది ఉద్యోగాలను సృష్టిస్తోంది, అదే సమయంలో భారతదేశంలో త్వరిత వాణిజ్యం యొక్క వేగవంతమైన వృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈ సంవత్సరం విస్తరణ 35 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది, దేశవ్యాప్తంగా 21,000 కి పైగా పిన్‌కోడ్‌లను కవర్ చేస్తుంది. పెద్ద, మధ్య తరహా %డ% కిరాణాతో సహ అందరికీ సౌకర్యాలు ఫ్లిప్కార్ట్ అందజేస్తుందన్నారు. కొత్తగా ఏర్పాటు చేసిన వారణాసి కేంద్రం 2.0 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి వుంది, 3600 ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తుందన్నారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన పాట్నా ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్, 4.5 లక్షల చదరపు అడుగుల సౌకర్యం, 1,000 కంటే ఎక్కువ పిన్‌కోడ్‌లకు సేవలు అందిస్తుందని 1,100 కంటే ఎక్కువ ప్రత్యక్ష మరియు పరోక్ష ఉద్యోగాలను సృష్టించనుందన్నారు. ఫ్లిప్‌కార్ట్ ఇప్పుడు మనేసర్‌లోని ప్రాంతీయ పంపిణీ కేంద్రం (ఆర్ డి సి)లో పనిచేస్తోందని, ఇది భారతదేశంలోని అతిపెద్ద అత్యాధునిక సౌకర్యాలలో ఒకటి. 140 ఎకరాలలో విస్తరించి ఉన్న ఈ ఆర్ డీ సీ 10,000 కంటే ఎక్కువ ప్రత్యక్ష , పరోక్ష ఉద్యోగాలను సృష్టిస్తుంది, ఇది స్థానిక ఉపాధికి గణనీయంగా దోహదపడుతుంది. ఈ కేంద్రం పార్శిల్ వస్తువులు, వైట్ గూడ్స్ మరియు ఫర్నిచర్ వంటి విస్తృత శ్రేణి ఉత్పత్తులను అందిస్తుందని చెప్పారు.

# గణేష్ ఉత్సవాలు నిర్వాహణలో జాగ్రత్తలు పాటించాలి

### మండపాలు వద్ద భద్రత ఏర్పాటు పరిశీలించిన పోలీసు అధికారులు



**శ్రీకాకుళం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఆదేశాలతో జిల్లాలోని వినాయక విగ్రహాలు ప్రతిష్టించిన మండపాలను సంబంధించిన జిల్లా పోలీసు అధికారులు సిబ్బంది సందర్శించి భద్రత ఏర్పాట్లు పరిశీలించారు.ఈ క్రమంలో వినాయక మండపాల వద్ద కమిటీ సభ్యులు తో పోలీసు అధికారులు మాట్లాడుతూ నిబంధనల మేరకు జాగ్రత్తలు పాటించాలని,ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు జరగకుండా భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు జరుపుకోవాలని, ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని, సీసీ కెమెరాలు అవకాశం మేరకు ఏర్పాటు చేసుకోవాలని పోలీసు అధికారులు కమిటీ సభ్యులకు సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100, 112 నెంబరకు సమచారం అందివ్వాలని, పోలీసు శాఖ తరపున అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని , నిమజ్జనం సమయంలో పోలీసు శాఖ జారీ చేసిన నిబంధనలు తప్పకుండా పాటించాలని కోరారు.గణేష్ ఉత్సవాలు ప్రజా భద్రత, శాంతి భద్రత కోసం పోలీసుల పర్యవేక్షణ చేశారు.కొన్ని చోట్ల కమిటీ సభ్యులతో సమావేశమై.. మండపాలు వద్ద ట్రాఫిక్ నియంత్రణ, విద్యుత్, అగ్ని ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టి, నిమజ్జన తేదీ,సమయం ముందుగా తెలపాలని, నిమజ్జన రోజున అనుసరించవలసిన జాగ్రత్తలు పై సూచనలు చేశారు. ప్రజల సహకారంతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు.

## ప్రభుత్వ ప్రాధన్యత సర్వేలు పూర్తి చేయాలి

### ఎండిఓ సీతారామస్వామి



**రావికమతం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ప్రాధాన్యత సర్వేలు నిర్ణీత సమయంలో గా పూర్తి చేయాలని ఎండిఓ ఎన్ సీతారామస్వామి ఆదేశించారు. గురువారం సచివాలయ సిబ్బందితో మండల పరిషత్ కార్యాలయంలో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్క్ ఫ్రం హెూం దరఖాస్తుదారుల సర్టిఫికెట్లు అప్లోడ్ చేయడం, ఈకేవైసీ, చిన్నపిల్లలకు ఆధార్ కార్డు నమోదు, నూరు శాతం బయోమెట్రిక్ లతో పాటు పీఎం సూర్యఘర్ పథకంలో సోలార్ రూఫ్ టాప్ కు రిజిస్ట్రేషన్లు చేయంచాలని సూచించారు. రక్షిత మంచినీటి పథకాల్లో ప్రతిరోజు క్లోరినేషన్ చేయించాలని పంచాయతీ కార్యదర్శులకు తెలిపారు. ముఖ్యంగా సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని వివరించారు.

## గాలి వెలుతురు తగిలే విధంగా వరినాట్లు వేయాలి

### వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు



**రావికమతం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** వరి పనల వేళ్ళకు గాలి వెలుతురు తగిలే విధంగా వరి నాట్లు వేయాలని మండల వ్యవసాయ శాఖ అధికారి రమేష్ బాబు తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన చీమలపాడు జెడ్. కొత్తపట్నం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వరి నాట్లు వేస్తున్న పంట పొలాలను ఆయన పరిశీలించారు. వరి పనలు లోతుగా నాటడం వలన ఎదుగుదల ఉండదని రైతులకు సూచించారు. చిగుర్లు తుంచి నాటడం వలన పైరు ఆరోగ్యంగా పెరుగుతుందని తెలిపారు. కాలిబాటలు వదులుకోవాలని, ప్రతి 30 రోజులకు కలుపు నివారణ చర్యలు చేపట్టాలని వివరించారు. ఆఖరి దమ్ములో యూరియా, పోటాష్ ఎరువులు వేయాలని చెప్పారు.

## వైభవంగా గణనాథునికి ప్రత్యేక పూజలు

**దేవరాపల్లి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దేవరాపల్లిలో గణనాథుడి ఉత్సవాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మొండి వీధిలో హనుమాన్ యూత్, యాతపేటలో లవ్లీబాయ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విగ్రహాలు భక్తులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. మొండి వీధిలో వినాయకుడు శ్రీకృష్ణుడి చేతులలో పిల్లనగ్రోవి మధ్యలో ఉయ్యాలలో నిలిచిన రూపంలో, రామాలయం ఎదురుగా బాల వినాయకుడిగా భక్తులు దర్శనం పొందుతూ ఆధ్యాత్మిక ఆనందం పొందుతున్నారు. మండపాలను వెంకటేశ్వర స్వామి సెట్, ఆది శివుని సెట్లతో ఏర్పాటు చేసారు.



# మట్టి వినాయక ప్రతిమల వల్లే పర్యావరణం పరిరక్షించబడుతుంది

**- ప్రతిమల తయారీలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకాలు**

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ విజయభారతి**



**చింతపల్లి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** మట్టి వినాయక ప్రతిమల వల్లే పర్యావరణం పరిరక్షించ బడుతుందని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయభారతి అన్నారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కళాశాలలో మట్టి వినాయక విగ్రహాల తయారీ కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్ర మంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు మట్టి విగ్రహాల తయారీలో పోటీపడి ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎకో ఫ్రెండ్లీ సిస్టం మట్టి గణపతి విగ్రహాల తయా రీ విధానంపై విద్యార్థులకు వివరించారు ఈ వినాయక విగ్రహాల తయారీలో రసాయ నాలు, రంగులు వినియోగించ కుండా కేవలం బంకమట్టిని మాత్రమే ఉపయోగించడం ద్వారా పర్యావరణానికి ఎంతో మేలు చేకూరుతుందని అవగాహన కల్పించారు. అదే క్రమంలో వినాయక విగ్రహాల తయారీలో ప్రోత్సాహకాలు ప్రకటించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విగ్రహా తయారీ దారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను ప్రకటించారు. ప్రథమ బహుమ తికి 500 రూపాయలు, ద్వితీ య బహుమతికి 300 రూపాయలు, తృతీయ బహుమతికి 200 రూపాయ లను ప్రోత్సహకంగా ఆమె ప్రకటించారు. ఈ సందర్భంగా ప్రథమ విజేతలుగా సురేష్ మరియు విజయ్ లు, ద్వితీయ విజేతగా పిడి శివకుమార్ టీం, తృతీయ విజేతగా మహేష్ టీం లు ప్రోత్సాహకాలు అందుకున్నా రు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపక ఇతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## రోలర్ ఛాంపియన్‌షిప్‌లో రాష్ట్ర స్థాయిలో విజయం సాధించిన రైడ్ అండ్ రైజ్ స్కూల్ విద్యార్థిని ప్రతిభ

**నక్కపల్లి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** మండలంలోని రేబాక గ్రామానికి చెందిన రైడ్ అండ్ రైజ్ స్కూల్ 6వ తరగతి విద్యార్థిని వి. నయన్ అనన్య రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచింది. కాకినాడలో ఆగస్టు 22 నుంచి 25వ తేదీ వరకు రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 2వ రాష్ట్రస్థాయి రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్లో పాల్గొని, రాష్ట్ర స్థాయిలో కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ అవినాష్ మాట్లాడుతూ – "రైడ్ అండ్ రైజ్ విద్యార్థులు కేవలం చదువులోనే కాకుండా ఆటలలోనూ ప్రతిభ కనబరుస్తుండటం ఆనందంగా ఉంది. భవిష్యత్తులో విద్యతో పాటు ఆట, పాటలలో శిక్షణ కల్పిస్తూ, వారి ప్రతిభను వెలికితీయడానికి పాఠశాల కృషి చేస్తుంది. రాష్ట్ర స్థాయి పోటీలలో మా విద్యార్థి విజయం సాధించడం పాఠశాలకు గర్వకారణం" అని అభినందించారు. ఈ విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ విజయినిని అభినందించారు.



### నివా బుపా 'రీఅష్యూర్ 3.0'తో

## అపరిమిత బీమా కవర్

**విశాఖపట్నం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ తన తాజా ఫ్లాగ్‌షిప్ ప్రొడక్ట్ రిఅష్యూర్ 3.0 ను ప్రారంభించింది. ఇప్పటి వరకు ఆరోగ్య బీమా ఉత్పత్తులను రూపొందించిన విధానాన్ని మార్చిపెట్టే ఈ విప్లవాత్మక ఆవిష్కరణలో మొదటిసారిగా అన్ లిమిటెడ్ బేస్ సమ్ ఇన్స్యూర్డ్ అందిస్తోంది. ఇప్పటివరకు ఉన్న నో క్లెయిమ్ బోనస్, ఫ్యామిలీ ఫ్లోటర్ ప్లాన్లు, రిస్టోరేషన్/రీ-ఇన్‌స్టేట్‌మెంట్, అనుపయోగమైన సమ్ ఇన్స్యూర్డ్‌ను క్యారీ ఫార్వర్డ్ చేసుకోవడం, టాప్-అప్ ప్లాన్లు వంటి అన్ని పద్ధతులను ఇవి అమాన్యంగా మార్చేస్తున్నాయి. ఇదే సమయంలో, కేవలం రక్షణ మాత్రమే కాకుండా వెల్‌నెస్ ఆఫరింగ్‌లతో కూడిన ఆరోగ్య బీమా ఉత్పత్తుల కొత్త యుగానికి నాంది పలుకుతోంది.

## ఏడాది కాలంలోనే వైఫల్యం దిశగా కూటమి ప్రభుత్వం

**- వికలాంగులు, దివ్యాంగుల పెన్షన్‌లు తొలగించడం అన్యాయం**

**- 2029లో వైకాపా అధికారంలోకి రావడం ఖాయం**

**- జగన్మోహన్ రెడ్డి, భారతి దంపతుల జీవితం ఆదర్శవంతం**

**- జడ్పీటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య**



**చింతపల్లి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ నిరంకుశ పరిపాలనతో ఏడాది కాలంలోనే ప్రజలు విసుగెత్తి పోయారనీ చింతపల్లి జడ్పీటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. తన కార్యాలయంలో గురువారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాంగి గణ బాబు, పెదబరడ సర్పంచ్ సమిడి గోపాల్ లతో కలిసి ఆయన మాట్లా డుతూ కూటమి ప్రభుత్వ నిరంకుశ పరిపాలనతో ఏడాది కాలం లోనే ప్రజలు విసుగెత్తి పోయా రన్నారు. పెన్షన్ల పెంపు, సూపర్ సిక్స్ పథ కాలతో ప్రజలను మభ్యపెట్టిన కూటమి సర్కారు కుతంత్రాలను ప్రజలు ఏడాది కాలంలోనే అర్థం చేసుకున్నారన్నారు. ఒకవైపు పెన్షన్లు పెంచినట్లు ప్రచారం చేసుకున్న కూటమి ప్రభుత్వం మరోపక్క భారీగా పెన్షన్ల ను తొలగించి, లబ్ధిదారులను నిలువునా మోస గించారన్నారు. ఎన్నో ఏళ్లుగా పెన్షన్ పొందుతున్న వికలాంగులు, దివ్యాం గులను టార్గెట్ చేసి సుమారు లక్ష మంది లబ్ధిదారులకు పెన్షన్ లేకుండా చేసిన ఏకైక ప్రభు త్వం కూటమి ప్రభుత్వమని విమర్శించారు. అధికారమే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అంటూ అమలు సాధ్యం కానీ హామీలు గుప్పించి, నేడు వికలాంగులు దివ్యాంగులకు పెన్షన్లు తొలగించడం కూటమి ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శ నమని ఆయన ఆరోపించారు. ఇటువంటి వన్నీ ప్రజలు గమనిస్తున్నారని, 2029లో మరల వైకాపా ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు.

**వివాహ వార్షికోత్సవంను వైకాపా శ్రేణులు పండగలా జరుపుకోవాలి:**

వైకాపా అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, భారతి ల వివాహ వార్షికోత్స వం ఆ కుటుంబానికే గాక వైకాపా శ్రేణులకు పర్వదినమని ఆ పార్టీ చింతపల్లి జడ్పీటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. జగన్మోహన్ రెడ్డి, భారతి దంపతుల జీవితం ఆదర్శవంతం అన్నారు. ఈ సందర్భంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి, భారతి దంపతులు 29 వ వివాహ వార్షికోత్సవం జరుపు కోవడం సంతోషకరమన్నారు. వారిద్దరి జీవితం అందరికీ ఆదర్శ వంతం అని అన్నారు. ఇటువంటి వివాహ వార్షికోత్సవాలు మరెన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఆదర్శవంత మైన జీవనం కొనసాగించాలని ఈ సందర్భం గా ఆ దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## శారదకు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇన్స్పిరేషనల్ అవార్డు



మెళియాపుట్టి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్: మెళియాపుట్టి మండలం జాడుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో, స్కూల్ అసిస్టెంట్ తెలుగుపండిట్ గా పనిచేస్తున్న డా.పాం(డంగి శారద కు జాతీయస్థాయిలో సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇన్స్పిరేషనల్ అవార్డు కు సెలెక్ట్ అయ్యారు. ఆమె తెలుగు భాష అభివృద్ధి కొరకు సాహిత్య సభలు, వివిధరకాల ప్రక్రియలో పాటలతో పాఠాలు,బుర్రకథలు, జానపదాలతో అభినయ నృత్యాలతో, పప్పెట్ తో వెనుకబడిన పిల్లలకు తెలుగు భాషాభివృద్ధికి విశేషకృషి చేసి సేవలు అందించినందుకుగాను డా.సర్వేపల్లి రాధాకృష్ణఇన్స్పిరేషనల్ అవార్డు కు ఎంపిక అయ్యారు. ఆమెకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు ,తదితరులు ఆమెకు అవార్డు రావటం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియచేశారు..

## స్త్రీ శక్తి పథకం వలన రోడ్డును పడ్డ ఆటో కార్మికులు..



ఆనందపురం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు స్త్రీ శక్తి పథకం ద్వారా ఉచిత బస్సును ప్రవేశపెట్టడం వలన ఆటో కార్మికులు రోడ్డున పడ్డారంటూ గురువారం నాడు వేములవలస కూడలిలో శ్రీలక్ష్మి పైడితల్లమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల ఆటో యూనియన్ అధ్యక్షులు పతివాడ నర్సింగ్ రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆటో కార్మికులపై కక్ష పూర్తి రాజకీయాల వలన వేల కుటుంబాలు రాష్ట్రంలో రోడ్డును పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఆటో కార్మికులకు సంవత్సరానికి 15000 రూపాయలు ఇస్తానన్నామీను నెరవేర్చాలని. నెలకు 25 వేల రూపాయలు జీతాలు కింద ఆటో కార్మికులకు ఇచ్చి ఆటోలను ఉచిత సర్వీస్ ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని ట్రాఫిక్ పోలీసులు అధిక చలానాలతో ఆటో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని నియంత్రణ చేయాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల ఆటో కార్మికులు వేముల స్తూడలలో శాంతియుత ర్యాలీ నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు.

## కామాక్షి నగర్‌లో మంచినీటి బోరు ప్రారంభం



ఆరిలోవ, ఆగస్టు 28, మేజర్‌న్యూస్: జీవీఎంసీ,13వ వార్డు పరిధి కామాక్షి నగర్ లో మంచినీటి సమస్యపై స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సంఘ సభ్యులు వార్డు కమిటీకి తెలియజేసిన వెంటనే తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు దృష్టికి తీసుకు వెళ్లడంతో జీవీఎంసీ బోరును వేయించడం జరిగిందని టిడిపి వార్డు కమిటీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు అధ్యక్షులు పొత్రకాండ ధర్మారావు , ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేష్, క్లస్టర్ ఇంచార్జి తురకపూడి బాలస్వామి, మహిళా విభాగం అధ్యక్షురాలు మజ్జి రమణి, వాటర్ వర్క్స్ ఇన్స్పెక్టర్ శేఖర్, సంఘం సభ్యులు బ్రహ్మాజీ , గోపి , రాజారావు పాల్గొన్నారు.

# డ్రోన్ సాంకేతికత సహాయంతో రైతులకు బహుళ ప్రయోజనాలు

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్: వ్యవసాయంలో డ్రోన్ సాంకేతికత సహాయంతో పంటల సాగు రైతులకు బహుళ ప్రయోజనకరంగా ఉంటుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు.కోటబొమ్మాళి మండలం నిమ్మాడ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన డ్రోన్ సాయంతో నానో యూరియా, నానో డి ఏ పి పి మందులతో వరి పంట పొలంలో చేసుకు పిచికారి ప్రక్రియను మంత్రి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నానో యూరియా, నానో డి ఏ పి దేశంలోనే ఇఫ్కో కంపెనీ ప్రవేశపెట్టిందన్నారు. డ్రోన్ సాంకేతికతతో వ్యవసాయం సులభతరం కానుందని, అదేవిధంగా సమయం ఆదా, శ్రమతో పాటు పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చని వెల్లడించారు. జిల్లాలో 20 డ్రోన్లు మంజూరు కాగా 18 రైతు సంఘాల గ్రూపులకు పంపిణీ చేసినట్లు స్పష్టం చేశారు.కోరమాండల్, ఇఫ్కో డ్రోన్లు వినియోగిస్తున్నారు చెప్పారు. నమో దీదీ పథకం కింద సుమారు 11 డ్రోన్లు అందుబాటులో ఉన్నట్లు వెల్లడించారు.రాబోయే రోజుల్లో మరిన్ని డ్రోన్ల సాంకేతికతను రైతులకు అందుబాటులోకి తెచ్చి వినియోగం పెంచనున్నామని అన్నారు. వ్యవసాయం సులభతరం, తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించే దిశగా రైతులు అడుగులు వేయాలని మంత్రి కోరారు. రైతులు సాంకేతికను అందిపుచ్చుకొని వ్యవసాయం లాభసాటిగా మారాలని సూచించారు.డ్రోన్ వినియోగం, నానో యూరియా, డి ఏ పి పిచికారి విధానాన్ని, రైతులకు ఎంతమేర ప్రయోజనంగా ఉంటుంది అన్న విషయాలను అవగాహన కల్పించాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అనంతరం నానో యూరియా, డి ఏ పి పిచికారి మందులను మంత్రి చేతులమీదుగా రైతులకు పంపిణీ చేశారు. ఒక యూరియా బస్తా (45కేజీలు)బదులు , ఎకరానికి నానో యూరియా ప్లస్ సూక్ష్మ కణాల రూపంలో వాడకం జరుగుతుందని అర లీటర్ ధర రూ. 225 లు ఉంటుందన్నారు.నానో యూరియా పిచికారి వలన నేలపై నేరుగా పడకుండ వరి వంగడం పైన పడి పెరుగుదలకు పనిచేస్తుందని అన్నారు. డ్రోన్ సాయం విధానం మొక్క జొన్న, వరి పంట సాగు చాలా అనుకూలంగా ఉన్నట్లు రైతులు సంతోషాన్ని వ్యక్తపరిచారని జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు త్రినాధ స్వామి మంత్రికి వివరించారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని రైతులతో నిర్వహించారు. ఈ సందర్భంగా కోరమండల్, ఇఫ్కో ఎరువుల కంపెనీలు డ్రోన్ సహాయంతో పొలంలో పిచికారి విధానాన్ని రైతులకు అవగాహన కల్పించారు. ఎంత మేర వరకు యూరియా, ఎంత శాతం నీరు మిశ్రమాన్ని కలిపే విధానాన్ని వ్యవసాయ అధికారులు రైతులకు స్థాయిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ పి ఏ సి ఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జగన్మోహన్, కోటబొమ్మాళి, టెక్కలి వ్యవసాయ అధికారులు గోవింద రావు, శ్రీనివాస రావు, ఇఫ్కో, కోరమాండల్ ఫెర్టిలైజర్ కంపెనీ ప్రతినిధులు లోకేష్, శ్రీరామ్, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మకంగా కొత్తమ్మతల్లి జాతర నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలి

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



శ్రీకాకుళం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్: కోటబొమ్మాళిలో కొలువైన కొత్తమ్మ తల్లి జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దేవాదయ శాఖ అధికారులను ఆదేశించారు. వచ్చే నెల 23 నుంచి 25 వరకు జరుగనున్న పండగ మహోత్సవం నేపథ్యంలో గురువారం నిమ్మాడ కార్యాలయంలో కొత్తమ్మతల్లి జాతర ఏర్పాట్లపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రముఖ ఆలయాల తరహాలో క్యూలైన్లు అవసరం, ఉచిత దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రతి వంద మీటర్లకు తాగునీరు, పాలు వంటి సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కొత్తపేట నుంచి విద్యుత్తు అలంకరణ చేయాలని సూచించారు. క్రీడా పోటీలు, వివిధ సాంస్కృతిక, శోభాయాత్ర, వంటి కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, బోయిన రమేష్, అజయ్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త షూస్ కలెక్షన్ విడుదల చేసిన ఎంఎస్ ధోనీ

### - విశాఖపట్నం చెందిన మారెళ్ల శ్రీనాథ్‌కు డిస్ట్రిబ్యూటర్ ఎక్సలెన్స్ అవార్డు

విశాఖపట్నం, ఆగస్టు 28, మేజర్‌న్యూస్: భారత్‌లో వేగంగా ఎదుగుతున్న ఫుట్‌వేర్ బ్రాండ్లలో ఒకటైన ఏషియన్ ఫుట్‌వేర్స్ తన బ్రాండ్ అంబాసడర్ క్రికెటర్ ఎంఎస్ ధోనీ చేతుల మీదుగా సిగ్నేచర్ రేంజ్ 'క్వాంటమ్ 2.0' పేరుతో కొత్త ప్రీమియం షూస్ కలెక్షన్‌ను విడుదల చేసింది. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో భారీ విస్తరణ ప్రణాళికలను కూడా ప్రకటించింది. ప్రస్తుతం 3,000 రిటైల్ ఔట్‌లెట్ల నుంచి 8,000 దుకాణాలకు విస్తరించనుంది. ప్రత్యేక బ్రాండ్ ఔట్‌లెట్ల సంఖ్యను కూడా పెంచాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ విస్తరణ 2025-26 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి పూర్తి చేయనుంది. ఈ కొత్త ప్రీమియం షూస్ కలెక్షన్‌లో హైపర్ కుషన్, పవర్ కిక్, మోజో మోడల్స్ ఉన్నాయి. ఇవి అత్యాధునిక, బిఐఎస్ సర్టిఫైడ్ డిజైన్, టెస్టింగ్ ల్యాబ్‌లో ఇన్-హౌస్ డిజైన్ చేయబడ్డాయి. స్టైల్, పని తీరును సమపాళ్లలో ప్రతిబింబించే ఈ మోడల్స్ గ్లోబల్ లుక్ కోరుకునే వినియోగదారులకు అందుబాటు ధరలో ఉండనున్నాయి. ఈ కార్యక్రమంలో ఏషియన్ ఫుట్‌వేర్స్ ప్రధాన డిస్ట్రిబ్యూటర్లలో ఒకరైన విశాఖపట్నం పరిటీం ప్యారగాన్‌కి చెందిన మారెళ్ల శ్రీనాథ్‌కు, ఎం.ఎస్.ధోనీ, ఏషియన్ ఫుట్‌వేర్స్ చైర్మన్ రాజేందర్ జిందాల్ చేతుల మీదుగా డిస్ట్రిబ్యూటర్ ఎక్సలెన్స్ అవార్డు ప్రదానం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఏషియన్ ఫుట్‌వేర్స్ వ్యాపారాన్ని బలోపేతం చేయడంలో, వినియోగదారుల అనుబంధాన్ని మరింతగా పెంచడంలో సంస్థ అభివృద్ధి ప్రయాణాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో వీరి పాత్ర ఎంతో విశేషమైంది.

## ఘనంగా వినాయక చవితి వేడుకలు

**- వేడుకల సందర్భంగా గణనాథుని లడ్డును దక్కించుకున్న గ్రంథాలయ అధికారి జగత్ రాయి**

**- గణనాథుని నిమజ్జన కార్యక్రమాన్ని ఉత్సాహ వాతావరణంలో నిర్వహించిన కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ విజయభారతి**




**చింతపల్లి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించు కొని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం కొలువు తీర్చిన విఘ్నేశ్వరున్ని ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పూజించి గురువారం ఘనంగా నిమజ్జన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భం గా కళాశాల వద్ద నిర్వహించిన లడ్డు వేలం పాటలో ఆ కళా శాల గ్రంథాలయ అధికారి తాంగుల జగత్ రాయి 3116/- రూపాయలకు దక్కించు కున్నారు. అనంతరం గణనాథుని ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భం గా కళాశాల నుండి ప్రారంభమైన గణనాథుని ఊరేగింపు స్థానిక పాత బస్టాండ్ కూడలి వరకు, అక్కడనుండి చౌడుపల్లి వరకు ధూప దీప నైవేద్యాలతో, విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృ తిక నృత్యాల నడుమ ఘనం గా నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రధానాచార్యురాలు డాక్టర్ ఎం విజయ భారతి సూచనలతో డిగ్రీ కళాశాల గ్రంథాలయ అధికారి జగత్ రాయ్ ఆధ్వర్యంలో వినాయక చవితి(ఊరేగింపు) ముగింపు వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో కళాశాల అధ్యాప కులు లీలా పావని, జగదీష్, శివకుమార్, ఇతర అధ్యాప కులు, సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి ప్రాజెక్ట్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవం

**అధ్యక్ష, కార్యదర్శులుగా రాములమ్మ, ఇందుమతి**



**చింతపల్లి, ఆగస్టు 28 , మేజర్‌న్యూస్:** స్థానిక అంగన్వాడి ప్రాజెక్ట్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక ఏకగ్రీవం అయింది. ఈ మేరకు గురు వారం జరిగిన ఎన్నికలలో అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలిగా కంకిపాటి రాములమ్మ, ప్రధాన కార్య దర్శిగా గెమ్మెల ఇందుమతి లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ క్రమంలో కోశాధికారిగా సత్యవతి తో పాటు ఉపాధ్యక్షులుగా ఐదు గురు సభ్యులు ఉండనున్నా రు. ఐదుగురు సహాయ కార్య దర్శులతో పాటు 23 మంది కమిటీ సభ్యులు ఈ ఎన్నికల లో పాల్గొన్నారు. అంగన్వాడి యూనియన్ సంఘ గౌరవ అధ్యక్షురాలిగా పెంటమ్మ, సలహాదారులుగా. బోనంగి చిన్నయ్య పడాల్ ఉండను న్నారని ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ అంగన్వాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో అధిక సంఖ్యలో అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బెర్రీబోర వ్యాధిపై కాఫీ రైతులు బెంగపడవొద్దు

**:కాఫీ ఏడి బొంజుబాబు**



**అరకులోయ, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** కాఫీ పంటకు సోకిన బెర్రీబోర వ్యాధిపై గిరిజన కాఫీ రైతులు బెంగపడవొద్దని పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు కాఫీ ఏడి లకే. బొంజుబాబు పేర్కొన్నారు. అరకులోయ మండలం, చినలబుడు పంచాయతీ,పకనకుడి గ్రామంలో కాఫీ పంటకు సోకిన సరికొత్త వ్యాధి బెర్రీబోర‌పై గిరిజన రైతులకు కాఫీ అధికారులు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అవగాహన సదస్సులో పాడేరు ఐటిడీఏ ప్రాజెక్టు కాఫీ ఏడి లకే.బొంజు బాబు మాట్లాడుతూ కాఫీ పంట సాగు చేస్తున్న గిరిజన రైతులకు ఆర్థికంగా నష్టపరిచే ఈవ్యాధి నివారణకు చర్యలు చేపట్టామన్నారు. భవిష్యత్తులో కాఫీకు ఈ సరికొత్త బెర్రీబోర వ్యాధి సోకకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.కాఫీ బోర్డు, పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు కాఫీ అధికారులు కలిసికట్టుగా ఈ వ్యాధిని నియంత్రించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్న దృష్ట్యా రైతాంగం ఆందోళన చెందాల్సిన పని లేదని ఆయన చెప్పారు.కొత్తగా వెలుగులోకి వచ్చిన ఈ వ్యాధి చినలబుడు పంచాయతీకి చెందిన పకనకుడి, మాలివలస,తురాయిగుడ, మాలిసింగారం గ్రామాల గిరిజన రైతులు సాగు చేసిన కాఫీ పంటకు మాత్రమే సోకిందని ఆయన వివరించారు.సుమారు 15 ఎకరాల్లోని కాఫీ పంటకు ఈ వ్యాధి సోకినట్టు సైంటిస్టులు సర్వే చేసి గుర్తించారని ఆయన చెప్పారు.నాలుగు గ్రామాల్లోని కాఫీ పంటకు తప్ప మరే ప్రాంతంలోని కాఫీకి ఈ వ్యాధి సోక లేదని ఆయన తెలిపారు. అయినప్పటికీ ఇతరాత్ర ప్రాంతాల్లో గిరిజన రైతాంగం సాగు చేస్తున్న కాఫీ పంటకు ఈ వ్యాధి విస్తరించకుండా చర్యలు ఆయన చెప్పారు. నాణ్యమైన కాఫీ విత్తనాలను గిరిజన రైతులు వినియోగించకపోవడం వల్లే ఈ తరహా వ్యాధి కాఫీకి సోకినట్లు సర్వేలో వెల్లడైందన్నారు.రాబోయే రోజుల్లో ఇటువంటి నాసిరకం కాఫీ విత్తనాలను వినియోగించవద్దని గిరిజన రైతులకు సూచించినట్లు పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు కాఫీ ఏడి లకే.బొంజుబాబు తెలిపారు.ఈ అవగాహన సదస్సులో కాఫీ బోర్డు ఎస్ ఎల్ ఓ ఎస్ రమేష్,జె ఎల్ ఓ లక్ష్మి, ఈ ఎల్ లు రమేష్,సుధీర్,11 మండలాల ఏఈవోలు, హెచ్చీలు,ఎఫ్పీలు,సీఎల్ లు పాల్గొన్నారు.

## అటవీ సంపదను కొల్లగొట్టి వ్యాపారం చేస్తున్న గిరిజనేతరులు



**అనంతగిరి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారారాజు జిల్లా అనంతగిరి మండలం శివలింగపురం గ్రామంలో విజయనగరం శ్రీకాకుళం నుండి వలస వచ్చి కర్రలు బొగ్గులు వ్యాపారం లైసెన్స్ ఉన్న వ్యాపారం లాగ పబ్లిక్ గా రోడ్డు మీద ఇంటి బయట పెట్టి వ్యాపారం చేస్తున్నారు గ్రామ ప్రజలు పలు మార్లు చెప్పిన కుడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికి అయినా స్పందించి ఈ గిరిజనేతరుల చేస్తున్న వ్యాపారాన్ని అరికట్టాలని వారిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు పై అధికారులను కోరుకొను చున్నారు.

## అమరుల ఆశయాలు కొనసాగిస్తాం




**అరకులోయ, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** విద్యుత్ పోరాటంలో అమరులైన నేతల ఆశయాలను కొనసాగిస్తామని సిపిఎం అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వి. ఉమామహేశ్వర రావు చెప్పారు.స్థానిక గిరిజన సంఘం భవనంలో అమరులు విష్ణువర్ధన్,రామకృష్ణ, బాలస్వామి చిత్రపటాలకు కామ్రేడ్లు పూలమాలలు వేసి గురువారం నివాళులర్పించారు.అమరుల 25 వ వర్ధంతి సందర్భంగా శ్రద్ధాంజలి ఘటించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.ఈ సందర్భంగా అల్లూరి జిల్లా సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యుడు వి. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ అమరుల స్ఫూర్తితో పోరాటాలు చేస్తామన్నారు. అనంతరం సిపిఎం నాయకులు,కార్యనిర్వాహక సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల శాఖ నాయకులు కిండంగి. రామారావు,కొర్రా.మగన్న, కిల్లో.జగన్నాథం,పాంగి. రామన్న, పాంగి. బాలకృష్ణ, ఓ డి. రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల అవసరాలు తీర్చడమే చంద్రబాబు సర్కార్ ధ్యేయం...!

**టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**



**భీమిలి, ఆగస్టు 28, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో వినాయక చవితి, దుర్గా నవరాత్రులు సందర్భంగా భక్తులు ఏర్పాటు చేసుకొనే మండపాలకు అనుమతులు సులువుతరం చేయడం, మండపాల కోసం ఉపయోగించే విద్యుత్ కూడా ఉచితంగా ఇవ్వడం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనాదక్షతకు నిదర్శనమని తెలుగుదేశం పార్టీరాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు.భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కూటమి సర్కార్ అద్భుతమైన నిర్ణయం తీసుకుందని అన్నారు. గతంలో మండపాలకు అనుమతులు కోసం దరఖాస్తులు పట్టుకొని ఆయా కార్యాలయాలకు తిరిగేవారని, విద్యుత్ సప్లయ్ కోసం వేల రూపాయలు డిడిలు కట్టేవారని అన్నారు. కానీ నేడు మన ప్రియతమ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చొరవతో విద్యుత్ ఉచితంగా ఇవ్వడం శు భపరిణామమని అన్నారు. రాష్ట్రంలో ఎంత ఆర్థిక లోటు ఉన్నా ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకొని వారికి అనుగుణంగా అనుమతులు జారీ చేయడం చాలా గొప్ప విషయమని అన్నారు. ముఖ్యంగా ఇలాంటి ఉత్సవాలు యువత ముందుకు వచ్చి చేస్తుంటారని అన్నారు. ఎంతో భక్తి శ్రద్ధలతో చేసే ఉత్సవాలకు ప్రభుత్వం ఉత్సవ కమిటీకి ఇచ్చిన బహుమతిగా అనుకోవచ్చని అన్నారు. ఈ సందర్భంగా ఇంతమంచి నిర్ణయం తీసుకొని యువత, భక్తుల కళ్ళల్లో ఆనందానికి కారణమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి నా హృదయపూర్వక ధన్యవాదములు అని గంటా నూకరాజు అన్నారు.